జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 25, జూన్ 2024




మొదటి రోజు పార్లమెంట్‌లో

అడుగు పెడుతున్న వేళ

## సైకిల్‌పై పార్లమెంట్‌కు..

ఎంపీ కలిశెట్టి అప్పల నాయుడు

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 25, జూన్ 2024|| ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం



## బాబు ఐదు సంతకాలకు క్యాబినెట్ ఓకే

- ఆగస్టు నెలలో ఒకే రోజున 183 అన్న క్యాంటీన్లు ప్రారంభం

అమరావతి,మహానాడు:
ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు చంద్రబాబు నాయుడు చేసిన ఐదు సంతకాలకు కేబినెట్ ఆమోదించింది. మెగా డీఎస్సీ నిర్వహణకు కేబినెట్ ఆమోదం తెలిపింది.మెగా డీఎస్సీలో 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ చేపట్టనున్నారు. ఆమోదం పొందిన మిగతా నిర్ణయాల్లో.. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, అన్న క్యాంటీన్లు పునరుద్ధరణ, ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పెంపు, స్కిల్ సెన్సెస్ ఉన్నాయి. 183 అన్న క్యాంటీన్లను ఆగస్టు నెలలో ఒకే రోజున ఒకేసారి ప్రారంభించాలని కేబినెట్ నిర్ణయించింది.



## బీజేపీలోకి వైసీపీ రాజ్యసభ ఎంపీలు?

- జగన్‌కు ఝలక్ ఇవ్వనున్న ఐదుగురు రాజ్యసభ ఎంపీలు?
- విజయసాయిరెడ్డి, బీద మస్తాన్‌రావు, కృష్ణయ్య, మోపిదేవి, అయోధ్య జంప్?
- బీజేపీతో మంతనాలు పూర్తి?
- బాబును వ్యతిరేకించే ఓ మాజీమంత్రి తనయుడైన యువ ఎంపీతో ఒక మీడియా అధిపతి మంతనాలు?
- ఆ మీడియా అధిపతి ఎంపీ లిక్కర్-శాండ్ వ్యాపారాలు స్వాధీనం చేసుకుంటున్నారా?
- చిత్తూరు జిల్లాలో బాబుపై హత్యాయత్నం కేసు పెట్టించిన ఆ మాజీ మంత్రి
- కుప్పంలో బాబుకు సమస్యలు సృష్టించి జగన్‌ను మెప్పించిన వైనం
- ఇప్పుడు ఆయన వ్యాపారాలకు మీడియా అధిపతి దన్నుగా నిలిచారన్న చర్చ
- ఐదేళ్ల పాటు ఆ ఎంపీ వ్యాపారాలు మీడియా అధిపతి చేసుకునే ఒప్పందం?
- టీడీపీ వర్గాల్లో హాట్‌టాపిక్

(మార్తి సుబ్రహ్మణ్యం)
వైసీపీ అధినేత జగన్‌కు సొంతపార్టీకి చెందిన ఐదుగురు రాజ్యసభ సభ్యులు ఝలక్ ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నారా? బీజేపీతో ఆ మేరకు మాటాముచ్చట పూర్తయిందా? జగన్ మేలుకోరే విజయసాయి సహా.. మొత్తం ఐదుగురు రాజ్యసభ సభ్యులు గంపగుత్తగా కమలవనంలో సేదతీరేందుకు రంగం సిద్ధం చేసుకున్నారా? అటు చిత్తూరు జిల్లాను శాసించి, ఐదేళ్లు చంద్రబాబును రాజకీయంగా-మానసికంగా ఇబ్బందిపెట్టిన ఒక మాజీ మంత్రి, తన వ్యాపారరక్షణ కోసం ఒక పత్రిక-చానెల్ అధిపతితో సెటిల్‌మెంట్ చేసుకున్నారా? ఇసుక-మద్యం వ్యాపారాలను సదరు మీడియా అధిపతికి అప్పగించేందుకు ఒప్పందం చేసుకున్నారా?.. ఇదీ ఇప్పుడు బీజేపీ-టీడీపీ వర్గాల్లో హాట్‌టాపిక్.
వైసీపీ అధినేత జగన్‌కు మరికొద్దిరోజుల్లో భారీ షాక్ తగల నుందట. మిగతా.. 2లో

## కష్టపడ్డ వారికి త్వరలోనే నామినేటెడ్ పోస్టులు

మొన్నటి ఎన్నికలను సవాల్‌గా తీసుకుని కార్యకర్తలు, నేతలు పార్టీని విజయతీరానికి చేర్చారు

కార్యకర్తలు బలంగా ఉంటేనే...పార్టీ బలంగా ఉంటుంది...వారిని గౌరవిస్తాం

కార్యకర్తలను వేధించిన వారికి, అక్రమార్కులకు టీడీపీలోకి నో ఎంట్రీ

బీసీ నేతలనే పార్టీ అధ్యక్షులుగా, స్పీకర్‌గా ఎన్నుకున్నాం

పార్టీ నేతలతో టెలీకాన్ఫరెన్స్‌లో టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబు నాయుడు




అమరావతి,మహానాడు:
సార్వత్రిక ఎన్నికల్లో అహర్నిశలు కష్టపడి కూటమి విజయానికి కృషి చేసిన నాయకులు, కార్యకర్తలకు సముచిత స్థానం ఉంటుందని టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఇటీవల జరిగిన ఎన్నికలను ప్రతి ఒక్కరూ సవాల్ గా తీసుకుని పోరాడటం వల్లే ఘన విజయం సాధ్యమైందన్నారు.
పార్టీ పిలుపునిచ్చిన కార్యక్రమాల్లో పాల్గొని పోరాడిన వారికి తప్పకుండా నామినేటెడ్ పోస్టుల్లో ప్రాధాన్యం ఉంటుందని హామీ ఇచ్చారు...కష్టపడ్డ వారి వివరాలను సేకరిస్తున్నామని అన్నారు. పార్టీ నేతలు ఇచ్చే రిపోర్టులతో పాటు...ఇతర మార్గాల్లో కూడా రిపోర్టులు తెప్పించుకుని కష్టపడిన వారికే పదవులు వచ్చేలా చేస్తామని అన్నారు. పార్టీ కోసం శ్రమించిన వారిని ఆదుకుంటేనే పార్టీ కూడా బలంగా ఉంటుందన్నారు.
ఎమ్మెల్యేలు, ఇంఛార్జ్ లు, పార్లమెంట్ అధ్యక్షులతో చంద్రబాబు సోమవారం టెలీకాన్ఫ రెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...."ప్రతిపక్షంలో ఉన్న ఐదేళ్ల పాటు బాదుడే బాదుడు, ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి, యువగళం,రా...కదలిరా, ప్రజాగళం వంటి వివిధ కార్యక్రమాలతో ప్రజలతోనే ఉన్నాం. సాగునీటి ప్రాజెక్టులను కూడా సందర్శించి గత ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాం. గత ఐదేళ్ల పాటు కార్యకర్తలు, నాయకులపై వైసీపీ ప్రభుత్వం ఎన్నో అక్రమ కేసులు పెట్టింది. వీటన్నింటిని తట్టుకుని నిలబడ్డారు. ఎన్నికల్లో మూడు పార్టీల నేతలు, కార్యకర్తలు కలిసి పని చేయడం వల్ల 57 శాతం ఓట్లు సాధించి, 93 శాతం స్ట్రైక్ రేట్ తో గెలిచాం" అని సీఎం చంద్రబాబు అన్నారు.
పార్టీకి నష్టం చేసిన వారికి పార్టీలోకి ప్రవేశం లేదు
"అధికారాన్ని అడ్డం పెట్టుకుని పార్టీకి, కార్యకర్తలకు నష్టం చేసి, వేధించిన వైసీపీ నేతలకు తెలుగుదేశం పార్టీలోకి ఎంట్రీ లేదు. పార్టీకి అన్యాయం చేసిన వారిని ఉపేక్షించేది లేదు. అధికారం వచ్చిందని స్వలాభం కోసం వచ్చే వారి పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలి. ప్రజలు నమ్మకం పెట్టుకుని కూటమిని గెలిపించారు..వారి నమ్మకాన్ని నిలబెడదాం.
పొత్తులో భాగంగా 31 మంది పార్టీ ఇంఛార్జ్ లకు సీట్లు రాలేదు...అయినా వెనకడుగు వేయకుండా కూటమి గెలుపే లక్ష్యంగా పని చేశారు. అందువల్లే చరిత్రలో లేని విధంగా ఫలితాలు వచ్చాయి. నేను కూడా ప్రతి శనివారం పార్టీ కార్యాలయానికి వెళ్లి కార్యకర్తలు, ప్రజల నుండి వినతులు స్వీకరిస్తున్నా. రైట్ మ్యాన్...రైట్ పొజిషన్ అనే విధంగా మిగతా.. 2లో

## కీలక ఖనిజాల రంగంలో విస్తృత అవకాశాలు

- ఈ రంగంలో సంస్కరణలతో ముందుకెళ్తున్నామన్న కేంద్రమంత్రి కిషన్ రెడ్డి
- గనుల తవ్వకం, పర్యావరణ పరిరక్షణ మాకు రెండు కళ్లవంటివి రెండింటికీ సమాన ప్రాధాన్యత ఇస్తాం
- ఖనిజ రంగంలో ఆత్మనిర్భరత సాధిస్తాం దేశ ఆర్థిక వ్యవస్థలో కీలకంగా మారతాం
- 4వ విడత క్రిటికల్ మినరల్ బ్లాకుల వేలం సందర్భంగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి
- భాగస్వాములందరి సహకారంతో మరింత ముందుకెళ్దామన్న కేంద్ర సహాయ మంత్రి సతీశ్ చంద్ర దూబే
- డివిడెండ్లు కల్పించడంలో మెటల్, మైనింగ్ రంగం టాప్ అన్న సెక్రటరీ వీఎల్ కాంతారావ్




ఢిల్లీ,మహానాడు:
కీలకమైన, తక్కువగా లభించే ఖనిజాల వెలికితీతలో అద్భు తమైన ఫలితాలు సాధించేందుకు విస్తృతమైన అవకాశాలు న్నాయని, అందుకే ఈ రంగంలో విడతలవారిగా సంస్కరణలు తీసుకొస్తూ దేశ ఆర్థికాభివృద్ధికి బాటలు వేస్తున్నామని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి అన్నారు. 2015లో కొత్తగా తీసుకొచ్చిన చట్టం ద్వారా సానుకూల మార్పులు కనబడుతున్నాయని ఆయన వెల్లడించారు.
ఢిల్లీలో జరిగిన,నాలుగో విడత కీలకమైన, తక్కువగా లభించే ఖనిజాల (క్రిటికల్ మినరల్) గనుల నాలుగో విడత వేలాన్ని కేంద్రమంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 'కొత్త గనుల చట్టం వచ్చిన తర్వాత గనుల వేలానికి తీసుకున్న నిర్ణయంలో భాగంగా,ఇప్పటివరకు 3 విడతల వేలం పూర్తయింది. మిగతా.. 2లో




మానవవనరులు, ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఆర్టీజీ శాఖల మంత్రిగా బాధ్యతలు స్వీకరిస్తున్న నారా లోకేష్



## జగన్ సర్కారు అవినీతిపై శ్వేతపత్రాలు

- 8 శాఖల అవినీతిపై శ్వేతపత్రాలు విడుదల
- విడుదల తేదీలు ఖరారు చేసిన చంద్రబాబునాయుడు
- ఆయా శాఖల అధికారులతో మంత్రుల భేటీలు
- అవినీతి అంశాల గుర్తింపుపై మంత్రుల కమిటీల కసరత్తు
- గత సర్కారు అవినీతిని జనంలోకి తీసుకువెళ్లనున్న బాబు సర్కారు

విజయవాడ,మహానాడు:
జగన్‌రెడ్డి ప్రభుత్వంలోని 8 కీలక శాఖలలో జరిగిన అవినీతి అక్రమాలపై శ్వేతపత్రం తయారుచేసి, మిగతా.. 2లో

28 నుండి జులై 18 వరకు శ్వేత పత్రాలు విడుదల



4 లో

గనులు, ఎక్సైజ్ శాఖలు పూర్తి స్థాయిలో ప్రక్షాళన



3 లో

యువకుడు డయేరియా వల్ల చనిపోతే ఏం సమాధానం చెబుతారు?



3 లో

వైసీపీ తొత్తులకు ఉద్యోగాల కోసం కార్పొరేషన్ పెట్టి దోచిపెట్టారు



7 లో

## 2,450 ఎకరాల రక్షణ శాఖ భూములు బదలాయించండి

- వరంగల్ సైనిక స్కూల్ అనుమతులు పునరుద్ధరించండి
- రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వినతి



ఢిల్లీ,మహానాడు:
హైదరాబాద్‌లో రహదారుల విస్తరణ, ఇతర అవసరాలకు రక్షణ శాఖ భూములు 2,500 ఎకరాలను తెలంగాణ ప్రభుత్వానికి బదలాయించాలని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలో రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం కలిశారు.
రావిరాల గ్రామంలో తెలంగాణ ప్రభుత్వానికి చెందిన 2,462 ఎకరాల భూములను ఇమారత్ పరిశోధన కేంద్రం (ఆర్‌సీఐ) ఉపయోగించుకుంటున్న విషయాన్ని ముఖ్యమంత్రి రక్షణ శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. హైదరాబాద్ నగరంతో పాటు నగరం చుట్టు పక్కల ప్రాంతాల్లో రహదారుల విస్తరణ, ఫ్లైఓవర్లు, ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు రక్షణ శాఖ భూములు తమకు అవసరమని, ఆర్‌సీఐ రాష్ట్ర ప్రభుత్వ భూములు వినియోగించుకుంటున్నందున రక్షణ శాఖ భూములు 2,450 ఎకరాలు తమకు అప్పగించాలని కేంద్ర మంత్రిని ముఖ్యమంత్రి కోరారు. మిగతా.. 2లో

## పంపుడ్ స్టోరేజ్, సోలార్ పవర్ ప్రాజెక్టులను పున సమీక్షించాలి



- రాష్ట్ర ప్రభుత్వానికి సముచిత స్థాయిలో లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకోవాలి
- ఇతర రాష్ట్రాలను ఏ విధానాన్ని అమలు చేస్తున్నారో తెలుసుకొని రాష్ట్రంలోనూ అమలు చేయాలి
- పంపుడ్ స్టోరేజ్ ప్రాజెక్ట్ కోసం వేల ఎకరాలు నిజమే కానీ సోలార్ ప్రాజెక్టు కోసం గత ప్రభుత్వ హయాంలో లక్షల ఎకరాలు కేటాయించారు
- ఆంధ్రజ్యోతి రాసిన కథనాన్ని ఒక శాసన సభ్యుడిగా, బాధ్యత కలిగిన పౌరుడిగా అభినందిస్తున్నాను
- ప్రజోపయోగ సంస్థలకు భూముల కేటాయింపు కోసం ఉమ్మడి రాష్ట్రంలో జీవో జారీ... యదేచ్ఛగా ఉల్లంఘించిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం
- ఇష్టా రీతిలో ఎక్కడపడితే అక్కడ భూముల కేటాయింపులు
- ప్రభుత్వ అవసరాల కోసం ప్రజాధనంతో నిర్మించిన ప్రజా వేదికకు అనుమతులు లేవన్న కారణంగా కూల్చివేసిన సంస్కారి జగన్మోహన్ రెడ్డి
- అణా, బేడలకు అక్రమంగా ప్రభుత్వ భూములను లీజు ఇవ్వడం ఏమిటి?
- ఉండి శాసనసభ్యులు రఘురామకృష్ణంరాజు

8 లో

జనం గుండె చప్పుడు

మహానాడు

2

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 25, జూన్ 2024

# జులై నుంచి రాగులు పంపిణీ

- 3 కేజీల బియ్యానికి బదులుగా రాగులు
- సత్యసాయి, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో జొన్నలు పంపిణీ
- రేషన్ కార్డుదారులకు శుభవార్త



**అమరావతి:**

రేషన్ కార్డుదారులకు పౌరసరఫరాల శాఖ శుభవార్త. జులై నుంచి రాగులు పంపిణీ చేస్తామని వెల్లడించింది. ప్రస్తుతం రాయలసీమలోని 8 జిల్లాల్లో వీటిని పంపిణీ చేస్తుండగా, మిగతా జిల్లాలకు విస్తరించనున్నారు. 3 కేజీల బియ్యానికి బదులుగా రాగులు పంపిణీ చేస్తారు. అటు జులై నుంచే సత్యసాయి, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో జొన్నలు పంపిణీ చేయనున్నారు. రాగులు, జొన్నలు వద్దనుకునేవారు పూర్తిగా బియ్యం తీసుకోవచ్చు.

## 2,450 ఎకరాల రక్షణ శాఖ

# భూములు బదలాయించండి

(మొదటిపేజీ తరువాయి..)

రాష్ట్ర ప్రభుత్వం, రక్షణ శాఖ భూముల పరస్పర బదిలీకి



అంగీకరించాలని రక్షణ శాఖ మంత్రికి ముఖ్యమంత్రి విజప్తి చేశారు. వరంగల్ నగరానికి గతంలోనే సైనిక్ స్కూల్ మంజూరు చేసినా గత రాష్ట్ర ప్రభుత్వం నిర్మాణపరంగా ఎటువంటి చర్యలు తీసుకోలేదని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ దృష్టికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకెళ్లారు. వరంగల్ సైనిక్ స్కూల్ అనుమతుల గడువు ముగిసినందున అనుమతులు పునరుద్ధరించాలని లేదా తాజాగా మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని ముఖ్యమంత్రి కోరారు.

ముఖ్యమంత్రి వెంట నాగర్‌కర్నూల్, ఖమ్మం, మహబూబాబాద్, జహీరాబాద్, భువనగిరి, నల్గొండ, వరంగల్, పెద్దపల్లి ఎంపీలు మల్లు రవి, రామసహాయం రఘురాం రెడ్డి, బలరాం నాయక్,సురేష్ షెట్కార్, చామల కిరణ్ కుమార్ రెడ్డి,కుందూరు రఘువీర్ రెడ్డి,కడియం కావ్య, గడ్డం వంశీ, రాజ్యసభ సభ్యుడు అనిల్ కమార్ యాదవ్, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి బి.అజిత్ రెడ్డి ఉన్నారు.

# కష్టపడ్డ వారికి త్వరలోనే నామినేటెడ్ పోస్టులు

(మొదటిపేజీ తరువాయి..)

భవిష్యత్తులో నిర్ణయాలు ఉంటాయి. 2029 ఎన్నికల్లో విజయానికి కూడా ఇప్పటి నుండే ప్రణాళిక ఉండాలి." అని సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

రాష్ట్రంలో పండుగ వాతావరణం రాబోతోంది

"ప్రజలకు మంచి చేస్తే మనకు అనుకూల ఫలితాలే వస్తాయి. ఇచ్చిన మాట ప్రకారం హామీలు నెరవేర్చుతున్నాం. మెగా డీఎస్సీకి కేబినెట్ కూడా ఆమోదం తెలిపింది. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను గత ప్రభుత్వం స్వార్థం కోసం ప్రవేశపెట్టింది. దాని రద్దుకు కూడా నిర్ణయం తీసుకున్నాం. పెన్షన్లు రూ.3 వేల నుండి రూ.4 వేలకు పెంచాం. మూడు నెలల బకాయిలు వెయ్యి చొప్పున కలిపి వచ్చే నెలలో రూ.7 వేలు ఇవ్వబోతున్నాం. బకాయిలతో కలిపి రూ.7 వేలు ఇవ్వడం దేశ చరిత్రలో ఎప్పుడూ లేదు. వికలాంగులకు రూ.3 వేల నుండి రూ.6 వేలకు పెంచాం.

వచ్చే నెల పెన్షన్ల పంపిణీ సచివాలయ సిబ్బందితో ఉంటుంది. గత ప్రభుత్వం సచివాలయ సిబ్బందితో పెన్షన్లు ఇవ్వడం అసాధ్యం అని చెప్పింది...సాధ్యం అవుతుందని చెప్పడానికే సచివాలయ సిబ్బందితో పెన్షన్ల పంపిణీ చేపట్టబోతున్నాం. రాష్ట్రంలో ఒక పండుగ వాతావరణం రాబోతోంది. ప్రజల సాధికారత కోసం కూటమి ప్రభుత్వం పని చేస్తుంది.

ఇచ్చిన మాట ప్రకారం ఫేజ్ -1 లో 183 అన్న క్యాంటీన్లను రాష్ట్రంలో పున:ప్రారంభించబోతున్నాం. ప్రజల భాగస్వామ్యంతో అన్న క్యాంటీన్ల నిర్వహణ ఉంటుంది. సీఎంగా బాధ్యతలు చేపట్టిన నాడు చేసిన 5 సంతకాలకు కేబినెట్ భేటీలో ఆమోదం తెలిపాం." అని సీఎం చంద్రబాబు వివరించారు.

బీసీలకు ఎప్పుడూ ప్రాధాన్యత ఉంటుంది

"పల్లా శ్రీనివాసరావు గాజువాకలో రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీతో గెలిచారు. రాష్ట్ర చరిత్రలో ఇంత మెజారిటీ ఎప్పుడూ రాలేదు. బీసీ వర్గానికి చెందిన పల్లా శ్రీనివాసరావును టీడీపీ రాష్ట్ర అధ్యక్షులుగా నియమించాం. గతంలోనూ బీసీలకే పార్టీ అధ్యక్ష పదవి ఇచ్చాం...ఈ దఫా కూడా బీసీలకే ఇచ్చాం. వెనకబడిన వర్గాలకు టీడీపీ ప్రాధాన్యం ఇచ్చింది...ఇస్తుంది కూడా. స్పీకర్ పదవి కూడా బీసీ వర్గానికి చెందిన అయ్యన్నపాత్రుడుకు ఇచ్చాం.క్యాబినెట్ కూర్పులో కూడా సామాజిక సమతూకం పాటించాం" అని సీఎం చంద్రబాబు అన్నారు.

# బీజేపీలోకి వైసీపీ రాజ్యసభ ఎంపీలు?

(మొదటిపేజీ తరువాయి..)

ఐదుగురు రాజ్యసభ సభ్యులు వైసీపీకి రాంరాం చెప్పి, బీజేపీలో చేరేందుకు సిద్ధమవుతున్నట్లు ఢిల్లీ వార్తలు గుప్పుమంటు న్నాయి. వీరికి జగన్ మేలు కోరే విజయసాయిరెడ్డి సారధ్యం వహిస్తున్నారన్న విభ్రాంతికర వార్తలు మరింత విస్మయానికి గురిచేస్తోంది. ఆయనతోపాటు మోపిదేవి వెంకటరమణ, ఆర్. కృష్ణయ్య, బీద మస్తాన్‌రావు, అయోధ్య రామిరెడ్డి కలసి గంపగుత్తగా కాషాయం కప్పేసుకునేందుకు రంగం సిద్ధం చేసుకున్నారన్న చర్చ బీజేపీ వర్గాల్లో గత కొద్దిరోజుల నుంచి వినిపిస్తోంది. వీరిలో అయోధ్య రామిరెడ్డి-బీదమస్తాన్‌రావు పారిశ్రామికవేత్తలన్న విషయం తెలిసిందే. విజయసాయిరెడ్డి-అయోధ్యరామిరెడ్డి ఇద్దరూ వైసీపీ ప్రాంతీయ కోఆర్డినేటర్లుగా పనిచేశారు. రాజ్యసభలో బలం లేని బీజేపీ, వీరి రాకతో బలపడుతుంది.

ఇదిలా ఉండగా.. వైసీపీ లోక్‌సభ యువ ఎంపి కూడా, బీజేపీలో చేరేందుకు సిద్ధమవుతున్నారు. ఇన్‌ఫ్రా కంపెనీల తోపాటు.. ఏపీలో జే బ్రాండ్లు-ఇసుక-మైనింగ్ వ్యాపారం చేసే ఆయనకు, బీజేపీ అగ్రనేతలతో సన్నిహిత సంబంధాలున్నాయి. అయితే ఆయన రాష్ట్రంలో మారిన రాజకీయ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, చాలా లౌక్యంగా నిర్ణయం తీసుకున్నట్లు చెబుతున్నారు. ఐదేళ్ల పాటు లిక్కర్ తయారు చేసేందుకు డిస్టలరీస్‌ను స్వాధీనం చేసుకుని, జే బ్రాండ్లు తయారుచేసిన ఆయన.. అధికారంలో ఉన్నంతవర కూ ఇసుక వ్యాపారాల్లోనూ కీలకపాత్ర పోషించిన విషయం బహిరంగమే.

వైసీపీ అధికారం కోల్పోయిన తర్వాత.. మారిన రాజకీయ పరిస్థితులను దృష్టిలో ఉంచుకున్న సదరు యువ ఎంపీతో, ఒక మీడియా అధినేత మంతనాలు సాగించినట్లు టీడీపీ-వైసీపీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఆమేరకు జరిగిన ఒప్పందంలో భాగంగా.. సదరు ఎంపి నిర్వహిస్తున్న లిక్కర్-ఇసుక వ్యాపారాలన్నీ ఆ మీడియా అధిపతి ఏలుబడిలోకి వెళ్లేందుకు ఒప్పందం కుదిరినట్లు ప్రచారం జరుగుతోంది. ఇది ఇప్పుడు చిత్తూరు జిల్లా రాజకీయాల్లోనూ చర్చనీయాంశంగా మారిందట.

నిజానికి సదరు మాజీ మంత్రి.. ఐదేళ్లలో టీడీపీ అధినేత చంద్రబాబునాయుడును చిత్తూరు జిల్లాలో రాజకీయంగా నిర్వీర్యం చేసే ప్రయత్నాలు చేశారు.తనకు నచ్చిన ఎస్పీ, కలెక్టరు, డీఎస్పీలను నియమించుకుని, టీడీపీ కార్యకర్తలను వేధించారని, స్వయంగా టీడీపీ నేతలే ఆరోపణలు గుప్పించారు. చివరకు బాబు సొంత కుప్పం నియోజకవర్గంలో సైతం, ఆయనను ఓడించేందుకు జగన్‌తో కలసి ప్రత్యేక వ్యూహం అమలు చేశారు. అంగళ్లుకు వెళ్లిన బాబుపై, హత్యాయత్నం కేసుకూడా పెట్టించిన వైనాన్ని పార్టీ నేతలు గుర్తు చేస్తున్నారు. బాబును జైలుకు పంపించడంలో ఆయనే కీలకపాత్ర పోషించారంటున్నారు.

చంద్రబాబు పట్ల అంత నిర్దయ-క్రూరంగా వ్యవహరించిన ఆ మాజీ మంత్రి కుటుంబంతో, సదరు మీడియా అధిపతి చర్చించడంపైనే టీడీపీ-వైసీపీ వర్గాల్లో విస్మయం వ్యక్తమవుతోంది. "వ్యాపారాల కోసం పార్టీని బలిచేస్తారా? చంద్రబాబుకు గతంలో చేసిన ఆ మంత్రి చేసిన అవమానాలు మర్చిపోయారా? ఇలాగైతే పార్టీ శ్రేణులకు ఏం సంకేతం వెళుతుంది? పైస్థాయిలో ఇలా కుమ్మక్కు సర్దుబాటు రాజకీయాలు చేస్తే, మరి పార్టీ జండా మోసిన వారిన సంగతేమిటి? అన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి.

ఇప్పటికే సదరు మీడియా అధిపతి.. నెల్లూరుకు చెందిన ఒకరికి, విశాఖ జిల్లాకు చెందిన మరొకరికి మంత్రి పదవు లిప్పించడంలో, కీలకపాత్ర పోషించారన్న ప్రచారం పార్టీ వర్గాల్లో లేకపోలేదు. విశాఖ జిల్లా వ్యవహారంపై అయితే, పార్టీ వర్గాల్లో రకరకాల చర్చలు జరుగుతుండటం ప్రస్తావనార్హం. సదరు మీడియా అధిపతి వ్యాపారబంధంలో, ఒక బీజేపీ ఎంపీ దన్ను కూడా ఉందన్నది పార్టీ వర్గాల కథనం. నిజానికి రాష్ట్రంలో ఇసుక తవ్వకాలు పర్యవేక్షించే అంజిరెడ్డి అనే వ్యాపారితో, సదరు బీజేపీ ఎంపీ ఇటీవల ముచ్చటించి ఇసుక తవ్వకాల వ్యాపారం తనకు అప్పగించాలని కోరినట్లు తెలుస్తోంది. సదరు అంజిరెడ్డి దీనికి సంబంధించి.. తనకు పైనుంచి వచ్చిన ఆదేశాలనే పాటి స్తానని స్పష్టం చేసినట్లు సమాచారం.

# జగన్ సర్కారు అవినీతిపై శ్వేతపత్రాలు

(మొదటిపేజీ తరువాయి..)

వాటిని ప్రజల్లో చర్చకు పెట్టేందుకు చంద్రబాబునాయుడు సర్కారు సిద్ధమవుతోంది. ఆమేరకు తాజాగా జరిగిన మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. ఆయా శాఖల అధికారులతో చర్చించేందుకు మంత్రుల కమిటీని ప్రభుత్వం సిద్ధం చేసింది. ఆ మేరకు శ్వేతపత్రం విడుదల చేసేందుకు తేదీలు కూడా నిర్దేశించింది. ఆ ప్రకారంగా..ఈ నెల 25న పోలవరం...28న రాజధాని అమరావతి..జులై 1న విద్యుత్, జులై 4న సహజ వనరుల దోపిడీ, ఇసుక, భూములు, మైనింగ్, జులై 8న మద్యం మాఫియా, 10న శాంతి భద్రతలపై.. జులై 12న ఆర్థిక శాఖపై శ్వేతపత్రాలు విడుదల విడుదల చేసేందుకు సిద్ధమవుతోంది. ఆ మేరకు ఆయా శాఖలు శ్వేతపత్రాలు సిద్ధం చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

ఆ ప్రకారంగా.. జగన్‌రెడ్డి ఐదేళ్ల సర్కారులో తీవ్రస్థాయిలో జరిగిన అవినీతిని వెలికితీసి, వాటిని ప్రజల్లో చర్చకు పెట్టాలన్నది బాబు సర్కారు ఆలోచనగా స్పష్టమవుతోంది. ఈ శ్వేతపత్రాలపై మంత్రులు, ఎమ్మెల్యేలు, టీడీపీ నాయకులు విస్తృతంగా ప్రెస్ కాన్ఫరెన్సులు నిర్వహించడం ద్వారా.. రాజకీయంగా జగన్‌పై మరింత వ్యతిరేకత పెంచడమే ప్రధాన లక్ష్యంగా కనిపిస్తోంది.

## కీలక ఖనిజాల రంగంలో

# విస్తృత అవకాశాలు

(మొదటిపేజీ తరువాయి..)

నాలుగో విడత వేలం మొదలైంది.

ఈ కొత్త చట్టం అమలులో రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి పనిచేస్తాం,ఈ రంగం ఆర్థికంగా రాష్ట్రాలకు లబ్ధిచేయడంతో పాటుగా వేలాది మందికి ఉపాధి కల్పిస్తుంది కాబట్టి.. రాష్ట్ర ప్రభుత్వాలకు సంపూర్ణ సహకారం అందిస్తూ ముందడుగేస్తాం' అని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

ఖనిజాల తవ్వకం భారతదేశానికి చాలా కీలకమని, అందుకే ఈ దిశగా ప్రత్యేకమైన దృష్టి సారించి భవిష్యత్తులో ఎగుమతి చేసే స్థాయికి ఎదుగుతామనే విశ్వాసం ఉందన్నారు. గనుల రంగం యువతకు ఉపాధితోపాటు, సాంకేతికతకు పెద్ద పీట వేస్తోందన్న కిషన్ రెడ్డి, ప్రధాని నరేంద్రమోదీ నేతృత్వంలోని కేంద్రప్రభుత్వం. గనుల రంగంలో భారతదేశ సామర్థ్యాన్ని సద్వినియోగపరచుకుంటూ ఇందుకు ఉన్నటువంటి అన్ని అవకాశాలను సద్వినియోగ పరుచుకుంటామన్నారు.

ఈ కార్యక్రమం సందర్భంగా 'స్కీమ్ ఫర్ పార్షియల్




ఈ రంగాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు కేంద్ర ప్రభుత్వం అన్నిరకాలుగా భాగస్వామ్య పక్షాలకు సంపూర్ణ సహకారం అందిస్తుందన్నారు. రానున్న రోజుల్లో అన్ని ఖనిజాల వెలికితీతలో, మొదటి స్థానంలో ఉండేందుకు కేంద్రం సంపూర్ణ సహకారం అందిస్తుందన్నారు. గనులు తీసుకున్న వారు పనులను వీలైనంత త్వరగా పనులు ప్రారంభించాలని, గనుల మంత్రిత్వ శాఖ 24/7 అండగా నిలబడుతుందన్నారు.

'గనుల తవ్వకంతోపాటు పర్యావరణ పరిరక్షణ రెండూ మాకు కీలకమైన అంశాలు. ఈ రెండింటికీ సమానమైన ప్రాధాన్యతను అందిస్తాం. 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా భారతదేశం ఎదిగేందుకు గనుల రంగంలో సాధించే ప్రగతి అత్యంత కీలకం.

మోదీ వచ్చాకే రాష్ట్రాలకు వారికి అందాల్సిన వాటా సరిగ్గా అందుతోంది. ఉదాహరణకు ఒక్క ఒడిశాలోనే, ఏడాదికి రూ. 40వేల కోట్ల లబ్ధి చేకూరింది. రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఈ దిశగా,సహకరించాలి. అందరు భాగస్వామ్య పక్షాలు సహకరిస్తే,ప్రతి 15 రోజులకో సంస్కరణ తీసుకొస్తాం. అందులో ఎలాంటి సందేహం లేదు' అని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.

కీలకమైన ఖనిజాలను మనం అనుకున్నంతగా వెలికి తీయలేకపోయామని రాగి వంటి ఖనిజాలను మన దేశీయ అవసరాలకోసం దిగుమతి చేసుకుంటున్న విషయాన్ని కేంద్రమంత్రి గుర్తుచేశారు.

రీయింబర్స్‌మెంట్ ఆఫ్ ఎక్స్‌ప్లొరేషన్ ఎక్స్‌పెన్సెస్ ఫర్ హోల్డర్స్ ఆఫ్ ఎక్స్‌ప్లొరేషన్ లైసెన్స్' పుస్తకాన్ని కేంద్రమంత్రి ఆవిష్కరించారు. అనంతరం, 2 కంపెనీలకు మైనింగ్ ఎక్స్ ప్లొరేషన్ లైసెన్స్ లను, ఈ రంగంలో మంచి ఫలితాలు సాధిస్తున్న కంపెనీలు R&D సంస్థలకు ప్రోత్సాహకాలను అందజేశారు.

అంతకుముందు బొగ్గు, గనుల శాఖ సహాయ మంత్రి సతీశ్ దూబే మాట్లాడుతూ,మోదీ ప్రభుత్వం ఈ రంగంలో చేపడుతున్న సంస్కరణలకు అందరూ సహకారం అందించాలన్నారు. గనుల శాఖ కార్యదర్శి వీఎల్ కాంతారావు మాట్లాడుతూ గనుల రంగం గణనీయమైన సంస్కరణలు సాధిస్తోందని తెలిపారు.

గతేడాది దేశవ్యాప్తంగా, మెటల్ అండ్ మైనింగ్ రంగానికి ఎక్కువ డివిడెండ్ దొరికింది. మినరల్ రంగం అభివృద్ధికి ఇదొక సంకేతమని సెక్రటరీ వీఎల్ కాంతారావు పేర్కొన్నారు. విదేశాల్లో లిథియం బ్లాక్స్ తీసుకున్నామని లిథియం వెలికితీతలోనూ ప్రగతి సాధిస్తామని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో కేంద్ర బొగ్గు, గనుల శాఖ సహాయ మంత్రి సతీశ్ చంద్ర దూబే, గనుల శాఖ కార్యదర్శి వీఎల్ కాంతారావు, గనుల శాఖ అదనపు కార్యదర్శి సంజయ్ లోహియా, గనుల రంగ ప్రముఖులు, స్టార్టప్ కంపెనీల ప్రతినిధులు, ఈ రంగంలో పరిశోధనలు చేస్తున్న సంస్థల ప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు

# తొలి రోజు 280 మంది సభ్యుల ప్రమాణం

- కొత్త పార్లమెంటు భవనంలో వేడుకగా కార్యక్రమం
- తొలి రోజు 280 మంది సభ్యుల ప్రమాణం పూర్తి
- విపక్షాల నిరసన సెగ.. నీట్‌పై నినాదాల హోరు
- మోదీ ప్రమాణం వేళ రాజ్యాంగం చూపిన రాహుల్
- ప్రొటెం స్పీకర్ ప్యానల్‌లోని ముగ్గురి వాకౌట్
- భర్తృహరి నియామకాన్ని నిరసిస్తూ నిర్ణయం
- అచ్చ తెలుగులో.. కిషన్‌రెడ్డి, సంజయ్, రామ్మోహన్, పెమ్మసాని సహా మాతృభాషలో 17 మంది ఎంపీల ప్రమాణం
- పంచెకట్టుతో పార్లమెంటుకు హాజరైన కిషన్‌రెడ్డి
- నేడు 15మంది తెలంగాణ ఎంపీల ప్రమాణం

**ఢిల్లీ,మహానాడు:**


పార్లమెంట్ కొత్త భవనంలో 18వ లోక్‌సభ కొలువు దీరింది. ఈ భవనంలో లోక్‌సభ సభ్యుల ప్రమాణ స్వీకారం జరగడం ఇదే తొలిసారి. తొలుత ప్రొటెం స్పీకర్ భర్తృహరి మెహతాబ్‌తో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రమాణ స్వీకారం చేయించారు. సోమవారం ఉదయం 11 గంటలకు లోక్‌సభ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ప్రధాని నరేంద్ర మోదీ లోక్‌సభ లోపలికి వచ్చేటప్పుడు సభ్యులు నిలబడి కరతాళ ధ్వనులతో ఆహ్వానించారు.

ఆ తర్వాత లోక్‌సభ సభ్యులతో ప్రొటెం స్పీకర్ ప్రమాణం చేయించారు. తొలుత లోక్‌సభ ప్యానెల్ ఛైర్‌పర్సన్లుగా రాధామోహన్ సింగ్, ఫగ్గన్ సింగ్ కులస్తే ప్రమాణం చేశారు. ఉదయం 11.07 నిమిషాలకు నరేంద్ర మోదీ ప్రమాణ స్వీకారం జరిగింది.

ఆ తర్వాత వరుసగా రాజ్‌నాథ్ సింగ్, అమిత్‌షా, నితిన్ గడ్కరీ, శివరాజ్ సింగ్ చౌహాన్, మనోహర్ లాల్, హెచ్‌డీ కుమారస్వామి, పీయూష్ గోయల్, ధర్మేంద్రప్రధాన్, జితిన్ రామ్ మాంఝీతోపాటు మిగిలిన కేంద్ర మంత్రులతో ప్రమాణ స్వీకారం చేయించారు. 12.02 నిమిషాల వరకు కేంద్ర మంత్రులు, ఆ తర్వాత సహాయ మంత్రులు ప్రమాణ స్వీకారం చేశారు.


## నేడు 264 మంది ప్రమాణం

లోక్‌సభలో 543 మంది సభ్యులుండగా తొలిరోజు 280 మంది ప్రమాణం చేశారు. మిగతా సభ్యులు మంగళవారం ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన 25




మంది ఎంపీలు మొదటిరోజే ప్రమాణ స్వీకారం చేయగా, తెలంగాణకు చెందిన కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ మినహా.. మిగతా వారు, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్, ఆ పార్టీ కీలక నాయకుల ప్రమాణ స్వీకార కార్యక్రమం మంగళవారం జరగనుంది. అదేవిధంగా.. కేరళలోని వయనాడ్ లోక్‌సభకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ రాజీనామాను ఆమోదిస్తున్నట్లు భర్తృహరి మహతాబ్ ప్రకటించారు. దీంతో లోక్‌సభలో కాంగ్రెస్ పార్టీ బలం 99కి తగ్గింది.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 25, జూన్ 2024





## యువకుడు డయేరియా వల్ల చనిపోతే
# ఏం సమాధానం చెబుతారు?

- ప్రజల్లో అవగాహన కలిగించి ఉంటే ఈ పరిస్థితి ఎందుకొస్తుంది
- ముందస్తుగా గుర్తించగలిగితే ఈ పరిస్థితి వచ్చేది కాదు
- చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందంగా వ్యవహరించొద్దు
- భవిష్యత్తులో జరిగే పరిణామాలకు మీరే బాధ్యత
- ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చేలా ఉండొద్దు
- సీజనల్ వ్యాధుల విస్తరణపై అధికారుల సమీక్షలో వైద్యమంత్రి సత్యకుమార్ ఆగ్రహం

**అమరావతి,మహానాడు**

వైద్య ఆరోగ్య శాఖలో సేవల్ని మరింత మెరుగుపర్చడం ద్వారా ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలనీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు క్యాబినెట్ మీటింగ్ చెప్పారని వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ, వైద్య విద్యా శాఖల మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు.

ముఖ్యమంత్రి ఆశయాలకనుగుణంగా మనమందరం కలిసికట్టుగా, బాధ్యతాయుతంగా పనిచేయాలన్నారు. డయేరియా ప్రబలిన తర్వాత చేపట్టే చర్యల కంటే ముందస్తు చర్యల వల్ల ప్రాణాల్ని కాపాడినవారవుతారని మంత్రి సత్య కుమార్ యాదవ్ అన్నారు. ఏ విధంగా నీరు కలుషితమవుతోందన్న అంశంపై సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని పనిచేయాలన్నారు.

డయేరియాతో పాటు సీజనల్ వ్యాధులు, కీటక జనిత వ్యాధులపై ఏపీ సచివాలయం నుండి ఆయా జిల్లాల డిఎం హెచ్వోలు, డిసిహెచ్ యస్‌లు, జిజిహెచ్‌ల సూపరింటెండెంట్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ డయేరియాపై మీడియాలో పుంఖాను పుంఖాలుగా వార్తలొస్తాయని, చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందంగా వ్యవహరించొద్దని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఇటువంటి పరిస్థితిని చూసి సిగ్గుపడాలన్నారు. ఏదో మమ అనిపించుకుని పైవారికి చెప్పాశాం కదా అనే వైఖరి సరికాదన్నారు. డయారియా ప్రబలి కేసులు పెరిగాక ఆందోళన పడడం కంటే క్షేత్ర స్థాయిలో ముందే అలెర్ట్ అయి ముందస్తుగా గుర్తించగలిగితే ఈ పరిస్థితి వచ్చేది కాదన్నారు. మిగతా శాఖలతో సమన్వయం చేసుకుని పనిచేస్తే చాలా వరకు నివారించగలిగేవారన్నారు. డయారియా ప్రబలుతున్నా కింది స్థాయి సిబ్బంది ఏంచేస్తున్నారని మంత్రి ప్రశ్నించారు.

పైఅధికారుల పర్యవేక్షణ కూడా పటిష్టంగా ఉండాలన్నారు. ఉద్యోగ ధర్మమే కాకుండా సామాజిక బాధ్యతగా వ్యవహించాలని, ప్రజల ప్రాణాలకు జవాబుదారులగా ఉండాలని మంత్రి ఉద్ఘాటించారు. క్లోరినేషన్ సరిగా జరగుతోందా లేదా అనే విషయం వైద్య ఆరోగ్య శాఖ అధికారులు సంబంధిత శాఖ అధికారులతో ఎప్పటికప్పుడు చెక్ చేసుకోవాలన్నారు. పరిసరాల శుభ్రతే కాకుండా వ్యక్తిగత శుభ్రత విషయంలో కూడా ప్రజల్లో అవగాహన కలిగించాలన్నారు.

271 వాటర్ సోర్సెస్‌లను గుర్తించిన వెంటనే ప్రజల్లో అవగాహన కలిగించి ఉంటే ఈ పరిస్థితి ఎందుకొస్తుందని



ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. 27 ఏళ్ల యువకుడు డయేరియా వల్ల చనిపోతే ఏం సమాధానం చెప్తారన్నారు. ఉద్యోగులు ఉదాసీనంగా నిర్లక్ష్యంగా ఉండకూడదన్నారు. బద్ధకాన్ని వీడాలన్నారు. గతంలోలా ఈ ప్రభత్వం హయాంలో వ్యవహరిస్తే భవిష్యత్తులో జరిగే పరిణామాలకు మీరే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చేలా ఉండొద్దన్నారు. వైద్య ఆరోగ్య శాఖను ప్రక్షాళన చేసే దిశగా మును ముందు చర్యలుంటాయన్నారు. త్వరలో జిల్లాల్లో పర్యటించి ఆసుపత్రుల పనితీరును పరిశీలిస్తానన్నారు. ఆసుప్రతుల్ని బలోపేతం చేసేందుకు ఏమేమి చర్యలు తీసుకోవాలో తెలుసు కుంటామని, లోటుపాట్లను సరిదిద్దుతామనీ చెప్పారు. మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా వంటి వ్యాధుల విషయంలో కూడా అత్యంత అప్రమత్తంగా ఉండాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు, ఆరోగ్యశ్రీ సిఇవో లక్ష్మీషా, డిఎంఇ డాక్టర్ నరసింహం, డిహెచ్ డాక్టర్ పద్మావతి తదితరులు వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.

# గనులు, ఎక్సైజ్ శాఖలు పూర్తి స్థాయిలో ప్రక్షాళన

- నూతన ఎక్సైజ్ విధాన రూపకల్పన
- ప్రజావసరాలకు అనుగుణంగా ఇసుక సరఫరా
- గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖలు కేటాయించడం ఒక గురుతర బాధ్యత
- రాష్ట్ర గనులు, భూగర్బ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర



**అమరావతి,మహానాడు:**

గత ఐదేళ్ల కాలంలో పూర్తి స్థాయిలో నిర్లక్ష్యానికి గురైన గనులు, ఎక్సైజ్ శాఖలను పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేస్తామని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు మరియు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. రాష్ట్రంలో ఉన్న అద్భుతమైన ఖనిజ సంపద వనరులను ప్రజా శ్రేయస్సు కోసం సద్వినియోగం చేస్తామన్నారు.

సోమవారం ఉదయం అమరావతిలోని రాష్ట్ర సచివాలయం మూడో బ్లాక్ మొదటి అంతస్తులో ఆయనకు కేటాయించిన ఛాంబరులో వేదపండితుల మంత్రోత్సారణల మధ్య మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే 2022వ సంవత్సరం నుంచి పెండింగ్‌లో ఉన్న ఓఎన్జీసి పెట్రోలియం మైనింగ్ లీజు పునరుద్ధరణ ఫైల్ పై తొలి సంతకం చేశారు. పెట్రోలియం, నేచురల్ గ్యాస్ నిబంధనలు 1959 ప్రకారం కొన్ని షరతులకు లోబడి 2040 సంవత్సరం వరకూ ఈ లైసెన్స్ పునరుద్ధరణ చేయడం జరుగుతుంది.







ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ద్వారా రాష్ట్రంలో ఏర్పడిన నూతన ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర ప్రజలకు స్వచ్ఛమైన పరిపాలన అందజేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో నూతన ఎక్సైజ్ విధానాన్ని రూపకల్పన చేసి, మద్యం లావాదేవీలు, డిస్టిలరీల నుంచి మద్యం పంపిణీ తదితర కార్యక్రమాలను అత్యంత పారదర్శకంగా అమలు చేయడం జరుగుతుందన్నారు. అక్రమ ఇసుక రవాణాను నియంత్రించి, ప్రజావసరాలకనుగుణంగా ఇసుకను సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

అత్యంత కీలకమైన గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖలు తమకు కేటాయించడం ఒక గురుతర బాధ్యతగా భావిస్తూ, సమర్ధవంతంగా పని చేసి, వాటి ద్వారా రాష్ట్ర ఖజానాకు పెద్ద ఎత్తున ఆదాయం చేకూర్చడానికి శాయశక్తులా కృషి చేస్తానని ఆయన తెలిపారు. తమకు ఇటు వంటి కీలకమైన శాఖలు అప్పగించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, మచిలీపట్నం నియోజకవర్గ ప్రజానీకానికి, రాష్ట్ర ప్రజలకు శిరసాభివందనాలు చేస్తున్నట్లు తెలిపారు.


నేడు రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టిన కొల్లు రవీంద్ర ను రాష్ట్ర గృహ నిర్మాణ & సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి, ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు గనుల శాఖ కార్యదర్శి డా.ఎన్.యువరాజ్, డైరక్టర్ మైన్స్ ప్రవీణ్ కుమార్, ఎక్సైజ్ కమిషనర్ వివేక్ యాదవ్, డైరెక్టర్ చేతన్ ఇతర అధికారులు, ఉద్యోగులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలతో అభినందనలు తెలిపారు.








## మెగా డిఎస్సీ విధివిధానాల ఫైలుపై
# లోకేష్ తొలి సంతకం



- సచివాలయంలో మంత్రి నారా లోకేష్ బాధ్యతల స్వీకరణ
- విద్యార్థి, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధుల అభినందనలు

**అమరావతి,మహానాడు:**

రాష్ట్ర మానవవనరులు, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ సచివాలయంలో సోమవారం నిరాడంబరంగా బాధ్యతలు స్వీకరించారు. వేదపండితుల మంత్రోచ్చారణల నడుమ సచివాలయంలోకి అడుగు పెట్టిన లోకేష్.. 4వ బ్లాక్ ఫస్ట్ ఫ్లోర్ రూమ్ నంబర్ - 208 చాంబర్ లో బాధ్యతలు చేపట్టారు. మెగా డీఎస్సీ విధివిధానాలకు సంబంధించిన ఫైలుపై లోకేష్ తొలి సంతకం చేసి, కేబినెట్ కు పంపారు.

పలువురు విద్యార్థి, ఉపాధ్యాయ సంఘ నాయకులు లోకేష్‌ను కలిసి అభినందనలతో ముంచెత్తారు. బాధ్యతల స్వీకరణ సందర్భంగా మంత్రులు గుమ్మడి సంధ్యారాణి, ఎస్.సవిత, టీజీ భరత్, మాజీ ఎంపీ గల్లా జయదేవ్, శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు, బోండా ఉమా మహేశ్వరరావు, భాష్యం ప్రవీణ్, నక్కా ఆనందబాబు, ఎమ్మెల్సీలు పరుచూరి అశోక్ బాబు, వేపాడ చిరంజీవి, కంచర్ల శ్రీకాంత్, భూమిరెడ్డి రాంభూపాల్ రెడ్డి, టీడీపీ ఎన్ఆర్ఐ విభాగం కోఆర్డినేటర్ వేమూరి రవికుమార్, తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు, ప్రధాన కార్యదర్శి రవినాయుడు, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ప్రణవ్ గోపాల్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నాదెండ్ల బ్రహ్మం, మాజీ ఎమ్మెల్సీలు వైవీబీ రాజేంద్రప్రసాద్, ఏఎస్ రామకృష్ణ, బుద్ధా నాగ జగదీష్, అంగర రామ్మోహన్ రావు, పోలీస్ హౌసింగ్ కార్పోరేషన్ మాజీ ఛైర్మన్ నాగుల్ మీరా తదితరులు లోకేష్ ను కలిసి అభినందనలు తెలిపారు.











జనం గుండె చప్పుడు

# మహానాడు

4

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 25, జూన్ 2024




# 28 నుండి జులై 18 వరకు శ్వేత పత్రాలు విడుదల

- పాట్ హెూల్స్‌ను పూడ్చేందుకు అవసరమైన అన్ని చర్యలు
- మత్తు, మాదక ద్రవ్యాల వినిమయ నివారణకు ఐదుగురు మంత్రులతో సబ్ కమిటీ ఏర్పాటు
- మంత్రి మండలి సమావేశం నిర్ణయాలు
- సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి కె.పార్థసారధి

**అమరావతి, మహానాడు:**

అమరావతి రాష్ట్ర సచివాలయం మొదటి బ్లాకు కేబినెట్ సమావేశ మందిరంలో సోమవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన రాష్ట్ర మంత్రి మండలి సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు..

అన్ని వర్గాలకు భరోసా కల్పించే విధంగా మంత్రి మండలి సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను రాష్ట్ర సచివాలయం నాల్గవ భవనం ప్రచార విభాగంలో రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి కె.పార్థసారధి మీడియాకు వివరించారు.

## 1. మెగా డీఎస్సీ :

మెగా డీఎస్సీ 2024 ద్వారా భర్తీ చేయనున్న 16 వేల 347 ఉపాధ్యాయ పోస్టుల నియామకానికి మంత్రి మండలి ఆమోదం తెలిపింది.

ఇందులో భాగంగా ఎస్జీటీలు - 6,371, పీఈటీలు- 132, స్కూల్ అసిస్టెంట్ లు- 7,725, టీజీటీలు - 1781, పీజీటీలు - 286, ప్రిన్సిపాల్ లు - 52 పోస్టులను భర్తీ చేయనున్నారు.

గత ప్రభుత్వం 6,100 టీచర్ పోస్టులను భర్తీ చేయడానికి నోటిఫికేషన్ మాత్రమే ఇవ్వగా మన ప్రభుత్వం ఏకంగా 16 వేల 347 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయనుంది. గౌరవ ముఖ్యమంత్రి వర్యులు పదవీ బాధ్యతలు చేపట్టిన రోజే తన తొలి సంతకాన్ని మెగా డీఎస్సీ పై చేయడం, తదనంతరం మంత్రి మండలిలో ఆమోదింప చేయడం మా ప్రభుత్వ చిత్తశుద్ధికి తార్కాణం.

డీఎస్సీ నిర్వహణ ఇకపై నిరంతర ప్రక్రియగా ఉంటుందని మంత్రి మండలి నిర్ణయించింది. అంటే ప్రతి సంవత్సరం డీఎస్సీ నిర్వహించబడుతుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కేబినెట్ ద్వారా తెలిపారు. గత ప్రభుత్వం టెట్ పరీక్షను ప్రతి ఆరు నెలలకు ఒకసారి నిర్వహించకపోవడం వల్ల లక్షలాది మంది విద్యార్థులు నష్టపోయారు. ఈ నేపథ్యంలో ఇకపై టెట్ (టీచర్ ఎలిజిబులిటీ టెస్ట్) పరీక్షను కూడా నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని కేబినెట్ నిర్ణయించింది.

నాణ్యత గల విద్యను అందించడమే లక్ష్యంగా టీచర్లకు నియామకం కంటే ముందే శిక్షణ ఇవ్వాలి. ఈ శిక్షణ డిసెంబర్ 10వ తేదీ నుంచి ప్రారంభం కావాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంబంధిత శాఖాధికారులకు సూచించారు. ప్రాథమిక స్థాయి నుంచే నాణ్యమైన విద్యాబోధనకు అవసరమైన విధివిధానాలను నిర్ణయించేందుకు ప్రస్తుత విద్యావిధానంతో పాటు జాతీయ విద్యా విధానాన్ని కూడా అధ్యయనం చేయాల్సిన అవసరముందని ఆ దిశగా అధికారులు సమాయత్తం అవ్వాలని ఆదేశించారు.

## 2. ఆంధ్రప్రదేశ్ భూహక్కు చట్టం (ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్) 2022 రద్దు:

ఆంధ్రప్రదేశ్ భూహక్కు చట్టం 2022 (యాక్టు సంఖ్య 27 ఆఫ్ 2023) రద్దు చేసే ప్రతిపాదనలకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది.

గత ప్రభుత్వం అమలుచేయ తలపెట్టిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ప్రజలను భయాందోళనకు గురిచేసిన విషయం మీకందరికి తెలిసిందే.

గత ప్రభుత్వం ఈ చట్టాన్ని తీసుకొచ్చే క్రమంలో ఎవరినీ సంప్రదించకుండా ఏకపక్షంగా తీసుకొచ్చినట్లు గుర్తించాం. సరైన అవగాహన లేని టైటిలింగ్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్స్ అనవసరమైన సమస్యలు సృష్టిస్తారని మేం గ్రహించాం.

నీతి ఆయోగ్ ప్రతిపాదించిన చట్టానికి, గత ప్రభుత్వం ఆమోదించిన చట్టానికి తీవ్ర వైరుధ్యం ఉంది. కొన్ని వివాదాస్పద నిర్ణయాల వల్ల ఈ చట్టాన్ని రద్దు చేయాలని నిర్ణయించాం.

ఈ యాక్ట్ ప్రకారం టైటిల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ తర్వాత మధ్యంతర, జిల్లా, న్యాయ వ్యవస్థతో సంబంధం లేకుండా నేరుగా పరిష్కారానికి కక్షిదారులు హైకోర్టుకు ఆశ్రయించే పరిస్థితిని కల్పించారు. అంటే టైటిలింగ్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ ఏకీకృత నిర్ణయం తీసుకునే భయంకరమైన పరిస్థితి నెలకొన్నందున ఈ చట్టాన్ని రద్దు చేయాలని నిర్ణయించాం.

రిజిస్ట్రేషన్ వ్యవస్థ, రెవెన్యూ వ్యవస్థ, న్యాయ వ్యవస్థలను అస్తవ్యస్థం చేసే ఈ చట్టాన్ని రద్దు చేయాలని మేం భావించాం. అంతేగాక భూయజమాని ఒరిజినల్ డాక్యుమెంట్ ను పొందే అవకాశాన్ని కల్పించాలని నిర్ణయించాం.

ఈ నేపథ్యంలో ప్రజా శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని సదరు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దు చేసేందుకు మంత్రి మండలి తన ఆమోదం తెలియజేసింది.

## 3. సామాజిక పింఛన్లకు సంబంధించి గతంలో ఉన్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకంగా పేరు మార్పు

ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వృద్ధాప్య, వితంతు, చేనేత, కల్లుగీత, మత్స్యకార, ఒంటరి మహిళలు, డప్పు కళాకారులు తదితర పింఛన్ల మొత్తాన్ని రూ.3 వేల నుంచి రూ.4 వేల రూపాయలకు పెంచుతూ మంత్రి మండలి నిర్ణయం తీసుకోవడం జరిగింది. పెంచిన పెన్షన్ పెంపుదల నిర్ణయంతో 28 కేటగిరీలకు చెందిన దాదాపు 66 లక్షల మంది



లబ్ధిదారులకు లబ్ధి చేకూరనుంది. పెన్షన్ల పంపిణీకి ప్రభుత్వం ఏడాదికి రూ. 33వేల కోట్లకు పైగా ఖర్చు చేయనుంది.

ఈ మేరకు రూ. 4 వేలకు పెంచిన పింఛన్ మొత్తాన్ని ఏప్రిల్, మే, జూన్ లకు పెరిగిన రూ. వెయ్యి రూపాయల చొప్పున కలిపి ప్రతి పింఛన్ దారుకు మొత్తంగా రూ.7 వేల పింఛన్‌ల మొత్తాన్ని జూలై 1వ తేదీన సచివాలయ ఉద్యోగులతో ఇంటివద్దనే అందించాలని మంత్రిమండలి నిర్ణయించింది.

దివ్యాంగులు, క్షయ వ్యాధిగ్రస్తులకు ఇస్తున్న పింఛన్ ను రూ. 3 వేల నుంచి రూ.6 వేల రూపాయలకు పెంచడం జరిగింది.

అదేవిధంగా పూర్తి అంగవైకల్యంతో బాధపడుతున్న దివ్యాంగులకు ఇస్తున్న రూ.5 వేల పింఛన్ ను రూ.15 వేల రూపాయలకు పెంచడం జరిగింది.

కిడ్నీ, లివర్, బైలేట్రల్ ఎలిఫెంటాసిస్ వంటి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి ఇస్తున్న ఫించన్ ను రూ.5 వేల నుంచి రూ.10 వేల రూపాయలకు పెంచడం జరిగింది.

కిడ్నీ డయాలసిస్, సికిల్ సెల్ ఎనీమియా, తలసేమియా, హెచ్ఐవీ తదితర వ్యాధిగ్రస్తులకు పెన్షన్ పంపిణీ డీబీటీ ద్వారా జరుగుతుందని మంత్రి మండలి నిర్ణయించింది.

ఈ విధంగా సామాజిక భద్రతా పింఛన్ల పెంపుదల వల్ల ప్రభుత్వంపై నెలకు రూ.819 కోట్ల రూపాయల అదనపు భారం పడుతుంది. ఏరియర్స్ తో కలిపి నెలకు రూ. 4,408 కోట్లు ప్రభుత్వం ఖర్చు చేయాల్సి ఉంది.

## 4. రాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్ నైపుణ్య సెన్సెస్-2024 నిర్వహణకు మంత్రి మండలి ఆమోదం

ఏ దేశమైనా సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే నైపుణ్యం కలిగిన యువత ఎంతో అవసరం. అది గుర్తించిన మన ప్రభుత్వం అందుకనుగుణంగా ఆంధ్రప్రదేశ్ నైపుణ్య సెన్సెస్-2024 నిర్వహణకు తొలి మంత్రి మండలిలోనే ఆమోదం తెలియజేసింది.

ప్రతి సంవత్సరం రాష్ట్రంలో 310 ఇంజినీరింగ్ కాలేజీలు, 1400 డిగ్రీ కాలేజీలు, 267 పాలిటెక్నిక్ కాలేజీలు, 516 ఐటీఐ కాలేజీ ల నుండి దాదాపు 4.4 లక్షల యువత ఆయా కోర్సులను పూర్తి చేసుకొని బయటకు వస్తున్నారు.

అయితే డిమాండ్, సప్లై మరియు అందుబాటులో ఉన్న సదుపాయాల ఆధారంగా స్కిల్ గ్యాప్ ను అంచనా వేయడం, ప్రస్తుత, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని మన యువతను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పోటీ పడేలా చేసి ప్రపంచ యవనిక పై మన ముద్ర ఉండేలా తీర్చిదిద్దాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

యువతకు నైపుణ్య అవసరాలు అలాగే పారిశ్రామిక అనుబంధ సంస్థలు, వ్యవసాయ రంగం, మార్కెటింగ్ సంస్థలు, ప్రొడక్షన్ సంస్థలు వారి అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఆయా సంస్థల అవసరాలకు అనుగుణంగా నైపుణ్య సర్వేని 3 నుంచి 4 నెలల వ్యవధిలో పూర్తి చేయాలని మంత్రి మండలి నిర్ణయించింది.

ఈ సెన్సెస్‌లో అందుబాటులో ఉన్న స్కిల్ ప్రొఫైల్స్, స్కిల్




నీడ్స్, స్కిల్ ఇన్ డిమాండ్, స్కిల్ లభ్యత మధ్య అంతరాన్ని గుర్తించడం, అంచనా వేయడం, తదనుగుణంగా నైపుణ్యాభివృద్ధి శిక్షణలు డిజైన్ చేసేలా ప్రభుత్వానికి సమాచారం అందించడం, మార్కెట్ అవసరాలకు అనుగుణంగా యువత సదరు నైపుణ్యాలను సాధించేలా శిక్షణ అందించడం ఈ సెన్సెస్ ముఖ్య లక్ష్యాలు. అంతిమంగా మన రాష్ట్ర యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించడమే ప్రభుత్వ సంకల్పం.

## 5. అన్నా క్యాంటీన్‌లు పున: ప్రారంభం

రాష్ట్రంలోని పేదవారి ఆకలి దప్పులను తీర్చే లక్ష్యంతో సబ్సిడీ ధరకు నాణ్యమైన ఆహారాన్ని అందించేందుకు గతంలో మంజూరు చేసిన అన్నా క్యాంటీన్‌లను పున: ప్రారంభించేందుకు మంత్రి వర్గం ఆమోదం తెలిపింది.

గత ప్రభుత్వం అన్నా క్యాంటీన్లను కక్షపూరితంగా మూసివేసి నిరుపేదల నోటి దగ్గర ముద్ద తీసేసింది. పేదవాడి ఆకలి దప్పులను తీర్చేందుకు సీఎంగా గౌరవ చంద్రబాబు నాయుడు గారు బాధ్యతలు స్వీకరించిన రోజునే అన్నా క్యాంటీన్ లను పునరుద్ధరిస్తూ సంతకం పెట్టారు.

ఆ మేరకు రాష్ట్రవ్యాప్తంగా 203 అన్నా క్యాంటీన్ లను



పున: ప్రారంభించేందుకు చర్యలు తీసుకోనున్నారు. తొలి దశలో 183 అన్నా క్యాంటీన్లను ఒకేసారి ప్రారంభించాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. మిగిలిన 20 క్యాంటీన్లను కూడా తదుపరి దశలో ప్రారంభించాలని నిర్ణయించింది.

ఈ అన్నా క్యాంటీన్‌ల ద్వారా పేద అన్నార్తులకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం, రాత్రి భోజనం సబ్సిడీ ధరకే అందించడం జరుగుతుంది.

## 6. డా.వైయస్సార్ ఆరోగ్య విశ్వవిద్యాలయం పేరును డా.ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వ విద్యాలయంగా పునర్ నామకరణం

1986లో నాటి రాష్ట్ర ప్రభుత్వం ఒక చట్టం ద్వారా ఆంధ్రప్రదేశ్ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ ను ఏర్పాటు చేసింది.

1998లో ఈ చట్టానికి సవరణ చేసి అప్పటి రాష్ట్ర ప్రభుత్వం ఎన్టీఆర్ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ గా నామకరణం చేసింది.

అనంతరం 2006లో డా.ఎన్టీఆర్ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్‌గా మార్పు చేసింది. 2022లో ఈ యూనివర్సిటీ పేరును గత ప్రభుత్వం డా.వైయస్సార్ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ గా మార్చింది.

ప్రస్తుతం ఈ ప్రభుత్వం ఆ చట్టాన్ని సవరిస్తూ స్వర్గీయ డా. నందమూరి తారక రామారావు గారు ప్రజలకు చేసిన సేవలకు గుర్తింపుగా యూనివర్సిటీకి ఆయన పేరుతో పునర్ నామకరణం చేయాలన్న ప్రతిపాదనకు మండలి ఆమోదం తెలిపింది.

విదేశాలకు వెళ్ళే వైద్య విద్యార్థులకు కళాశాల పేరు మారడం వలన సాంకేతిక పరమైన సమస్యలు ఎదుర్కొంటున్న కారణంగా తిరిగి అదే పేరును పునరుద్ధరించేందుకు నిర్ణయించడం జరిగింది.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అడ్వకేట్ జనరల్‌గా దమ్మాలపాటి శ్రీనివాస్‌ను నియమిస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి మంత్రి మండలి ఆమోదం తెలిపింది.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పూర్వపు అడ్వకేట్ జనరల్ ఎస్.శ్రీరామ్, అదనపు అడ్వకేట్ జనరల్ పొన్నవోలు సుధాకర్ రెడ్డిల రాజీనామాలను ఆమోదిస్తూ మంత్రి మండలి నిర్ణయం తీసుకుంది.

## ఇతర అంశాలు :

ప్రజల్లో గత ప్రభుత్వం అనుసరించిన విధానాలపై అవగాహన కల్పించేందుకు 7 శ్వేతపత్రాలను విడుదల చేయాల్సిందిగా మంత్రి వర్గానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించారు.

పోలవరం, అమరావతి, విద్యుత్, పర్యావరణం( ల్యాండ్, శాండ్, మైన్స్, జియాలజీ మొదలైనవి), లిక్కర్ అండ్ ఎక్సైజ్, లా అండ్ ఆర్డర్ మరియు ఆర్థిక శాఖల పై శ్వేత పత్రాలను విడుదల చేసి ప్రజలకు అవగాహన కల్పించారు.

ఈ నెల 28 నుండి జులై 18 వరకు రెండు మూడు రోజులకొకసారి శ్వేతపత్రాలు విడుదల చేయడం జరుగుతుంది.

గత 5 సంవత్సరాల్లో సంస్థలు ఏ విధంగా కుంటు పడ్డాయన్న విషయాన్ని ప్రజల్లో పూర్తి అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రజా ప్రతినిధులకు ఉందన్నారు.



ఇవేగాక అన్ని పంచాయతీలు, మున్సిపాలిటీల పారిశుద్ధ్య పనులను వెంటనే ప్రారంభించాలి.

చివరి ఆయకట్టుకు నీరు అందించే దిశలో కాల్వలు, చెరువుల్లో పూడిక, డెక్క తొలగించే కార్యక్రమాన్ని సత్వరమే చేపట్టాలి.

వర్షాకాలం ప్రారంభం అయినందున సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉండటంతో ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజల ఆరోగ్య పరిరక్షణకు కావాల్సిన అన్ని ఏర్పాట్లతో సమాయత్తం కావాలని మంత్రి వర్గానికి సూచనలు జారీ

అధ్వాన్నంగా మారిన రోడ్లు, రహదారులు గతుకులమయం అయినందున వెంటనే పాట్ హెూల్స్‌ను పూడ్చేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఆర్ అండ్ బీకి ఆదేశాలు జారీ..

మత్తు, మాదక ద్రవ్యాల వినిమయం రాష్ట్రంలో అధికమైన నేపథ్యంలో వాటి నుండి యువతను కాపాడేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ఒక కార్యాచరణ ప్రణాళికను తయారు చేసేందుకు ఐదుగురు మంత్రులతో సబ్ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో విద్యాశాఖ, ఆరోగ్యశాఖ, హెూం, ఎక్సైజ్, ట్రైబల్ వెల్ఫేర్ వంటి శాఖల మంత్రులు ఉంటారు. భావితరాల భవిష్యత్ కాపాడటం కోసం ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది.







5
జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 25, జూన్ 2024

# బాపట్ల బీచ్‌లు మూసివేత

- పదిరోజుల్లో 9 మరణాలు

**బాపట్ల:**
ఇటీవలి కాలంలో వరస మరణాలు జరుగుతున్న నేపథ్యంలో చీరాల, వేటపాలెం మండల్లాలోని బీచ్‌లను పోలీసులు మూసి వేశారు. సముద్రానికి వెళ్ళే మార్గాలలో బారికేడ్లు ఏర్పాటు చేశారు. పది రోజుల కాలంలో వాడరేవు, రామాపురం తీరాల్లో 9 మంది యువకుల వరుస మరణాల నేపథ్యంలో.. పర్యాటకులు వచ్చేందుకు పోలీసులు అనుమతి నిరాకరించారు. మళ్లీ తిరిగి ఎప్పటినుంచి పర్యాటకులను అనుమతించాలన్న అంశంపై తమ వద్ద స్పష్టమైన సమాచారం లేదని పోలీసులు వెల్లడించారు. పర్యాటకులకు ప్రవేశం లేదని


తెలియచేసేందుకు బారికేడ్లు ఏర్పాటుచేశామన్నారు.



# పంచకట్టు, అచ్చ తెలుగు..

- పార్లమెంట్ సభ్యుల ప్రమాణ స్వీకారంలో ప్రత్యేక ఆకర్షణగా కిషన్ రెడ్డి

**ఢిల్లీ,మహానాడు:**
పార్లమెంట్ సభ్యుడిగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సోమవారం తెలుగులో ప్రమాణం చేశారు. ఈ సందర్భంగా.. పంచకట్టులో వచ్చిన కిషన్ రెడ్డి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అనంతరం అచ్చ తెలుగులో ఆయన ప్రమాణస్వీకారం చేశారు.

రెండోసారి ఎంపీగా గెలిచిన కిషన్ రెడ్డి ఇటీవలే కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రిగా ఇటీవలే పదవి బాధ్యతలు చేపట్టిన సంగతి తెలిసిందే. అంతకుముందు ప్రొటెం స్పీకర్ భర్తృహరి మహతాబ్ గారు.. తొలుత ప్రధాని మోదీ అనంతరం కేంద్రమంత్రులతో ప్రమాణం చేయించారు.


తన మొదటి సినిమా... అక్కడ అమ్మాయి - ఇక్కడ అబ్బాయి హీరోయిన్ సుప్రియ యార్లగడ్డతో... ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



# డీజీపీ ద్వారకాతో బీజేపీ ఎమ్మెల్యే నల్లమిల్లి భేటీ

**విజయవాడ, మహానాడు:**
ఆంధ్రప్రదేశ్ డిజిపి ద్వారకాతిరుమలరావుని మర్యాదపూర్వకంగా కలసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్చాన్ని అందించిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, బిజెపి రాష్ట్ర మీడియా ఇన్చార్జి పాతూరి నాగభూషణం.
ఈ సందర్భంగా నియోజకవర్గంలో ఉన్న కేసుల విషయం కూడా ఎమ్మెల్యే డిజిపి వద్ద ప్రస్తావించారు.

# ఊసరవెల్లి రంగులుగా వైసీపీ మాటలు

- ప్రభుత్వ ఆస్తులు మీ సొంత సొమ్మా?
- బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సాదినేని యామిని శర్మ



**విజయవాడ,మహానాడు:**
గడిచిన 5 సంవత్సరాలలో దోచుకోవడం తప్ప పాలన చేతగాని వైసీపీ జగన్ ప్రభుత్వం మరీ ఇంత దారుణంగా విశాఖలో ప్రభుత్వ కార్యాలయాలను, స్థలాలను తాకట్టు పెట్టి దాదాపు 25000 కోట్లను అప్పుగా పొందింది. ఆ 25000 కోట్లు ఎక్కడ ఎలా ఖర్చు చేశారో లెక్కలు చెప్పాలి.

కేవలం విశాఖలో మాత్రమే కాదు, మొత్తం రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలను, ఆస్తులను తనఖా పెట్టేసాడు. ప్రభుత్వ ఆస్తులు మీ సొంత సొమ్మా? ఈరోజు ఏ శాఖలో చూసినా వేలాది కోట్ల పెండింగ్ బిల్లులున్నాయి. విపరీతమైన అవినీతితో రాష్ట్రాన్ని ఆర్థికంగా చంపేశాడు జగన్.

ప్రజావేదికను కక్షతో కూల్చివేసి, ప్రభుత్వ భూమిలో అక్రమంగా నిర్మిస్తున్న వైసీపీ కేంద్ర కార్యాలయ అక్రమ కట్టడాలను నేడు ప్రభుత్వం తొలగిస్తుంటే ఇప్పుడు ప్రజాస్వామ్యం గుర్తు వచ్చిందా జగన్ గారు?

5 సంవత్సరాలలో రాష్ట్రంలో ప్రజాస్వామ్యమనేదే లేకుండా అప్రజాస్వామ్య పాలన చేసిన మీ అవినీతి పార్టీకి దేశంలోని ప్రజాస్వామ్యవాదులంతా ఎలా మద్దతునిస్తారు? ఎందుకిస్తారు? మీరు చేసిన అక్రమాలన్నీ బయటకు తీస్తాం. తగిన శిక్ష పడేలా చర్యలు తీసుకునేలా ప్రభుత్వాన్ని కోరుతాము.

# సింగరేణి నైనీ ప్రాజెక్టుకు పూర్తి సహకారం

- త్వరలోనే అటవీ భూమి బదలాయింపునకు అన్ని చర్యలు
- సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ విజ్ఞప్తిపై ఒడిశా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి
- ప్రదీప్ కుమార్ జెనా సానుకూల స్పందన
- ఒడిశా రాష్ట్ర పరిశ్రమల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, పీసీసీఎఫ్‌తోనూ సీఎండీ భేటీ
- మూడు నెలల్లో నైనీ నుంచి బొగ్గు ఉత్పత్తి ప్రారంభం : సీఎండీ ఎన్.బలరామ్ వెల్లడి

**సింగరేణి భవన్,మహానాడు:**
సింగరేణి సంస్థ ఒడిశా రాష్ట్రంలో చేపట్టిన నైనీ బొగ్గు గని నుంచి ఈ ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికం చివరి నాటికి ఎట్టి పరిస్థితుల్లోనూ బొగ్గు ఉత్పత్తి ప్రారంభమయ్యే విధంగా, అలాగే నైనీ సమీపంలో నిర్మించతలపెట్టిన థర్మల్ ప్లాంట్ ఏర్పాటుకు అనువైన స్థలం గుర్తింపు కోసం సంస్థ చైర్మన్ , ఎండీ ఎన్.బలరామ్ ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారు.

ఇందుకోసం సోమవారం ఆయన ఒడిశాలో ఆ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ప్రదీప్ కుమార్ జెనాతో ప్రత్యేకంగా సమావేశమై నైనీ బ్లాక్‌కు సంబంధించి అన్ని అనుమతులు లభించిన విషయాన్ని.. అలాగే రెండో దశ అటవీ అనుమతుల్లో పొందుపరిచిన నిబంధనలకు అనుగుణంగా సింగరేణి చర్యలు తీసుకుందని తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వం కోరినట్లుగా వన్య ప్రాణి నిర్వహణ ప్రణాళికలో పొందుపరిచినట్లుగా రూ.39 కోట్లను కూడా డిపాజిట్ చేశామని.. దీంతో ఇప్పటి వరకు రూ.180 కోట్లను పూర్తిగా ప్రభుత్వానికి చెల్లించినట్లు వెల్లడించారు. ఈ నేపథ్యంలో ప్రాజెక్టు ప్రారంభం కోసం కావాల్సిన 783 హెక్టార్ల అటవీ భూమిని సింగరేణికి బదలాయించాలని కోరారు. సింగరేణి ఆధ్వర్యంలో నైనీ ప్రాజెక్టుకు సమీపంలో 1600(2x800) మెగావాట్ల థర్మల్ ప్లాంట్ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నట్లు వివరించారు.

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ప్రదీప్ కుమార్ జెనా మాట్లాడుతూ.. సింగరేణి నైనీ ప్రాజెక్టు నుంచి బొగ్గు ఉత్పత్తి ప్రారంభానికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి అవసరమైన సహాయ సహకారాలను పూర్తిగా అందజేస్తామని



హామీ ఇచ్చారు. అటవీ భూమిని వీలైనంత త్వరగా అప్పగించేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామన్నారు.

అనంతరం ఆయన ఒడిశా రాష్ట్ర పరిశ్రమల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, ఒడిశా ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్టక్షర్ డెవలప్మెంట్ కార్పోరేషన్ (ఇడ్కో ) చైర్మన్ హేమంత్ శర్మ ను కలిశారు. సింగరేణి త్వరలోనే నైనీ నుంచి బొగ్గు ఉత్పత్తి చేపట్టనుందని.. అయితే ఈ బొగ్గును సింగరేణి థర్మల్ విద్యుత్ అవసరాలకు వినియోగించుకోవాల్సి ఉంటుందని తెలిపారు.

ఈ నేపథ్యంలో నైనీ గనికి 50 కిలోమీటర్ల దూరంలోనే 1600 మెగావాట్ల ప్లాంట్ ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు.. ఇందుకోసం సింగరేణి ఉన్నతాధికారుల బృందం గతంలో ఒడిశాలో పర్యటించి నాలుగు ప్రదేశాలను పరిశీలించిందని వివరించారు. 800 ఎకరాల స్థలం అవసరం ఉంటుందన్నారు. సంబంధిత భూములకు సంబంధించిన ప్రభుత్వం నుంచి అవసరమైన సహకారం కావాలని కోరారు. దీనిపై స్పందించిన హేమంత్ శర్మ సింగరేణి పరిశీలించిన స్థలాలపై ఇడ్కో సీజీఎం(ల్యాండ్) సరోజ్ కుమార్ సేథీతో మాట్లాడారు. సింగరేణికి సహకారం అందించాలని సూచించారు.

అనంతరం ఒడిశాలో ప్రిన్సిపల్ చీఫ్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్, చీఫ్ వైల్డ్ లైఫ్ వార్డెన్ సుశాంత్ నందాను సింగరేణి సీఎండీ కలిశారు. అటవీ భూమిని బదలాయించాలని కోరగా.. ఆయన సానుకూలంగా స్పందించారు. అనంతరం సింగరేణి సీఎండీ మాట్లాడుతూ.. అటవీ భూమి బదలాయింపు జరిగితే మూడు నెలల్లో బొగ్గు ఉత్పత్తి మొదలవుతుందని పేర్కొన్నారు. సింగరేణి ఆధ్వర్యంలో థర్మల్ ప్లాంట్ ను ఒడిశాలో ఏర్పాటు చేస్తే సంస్థకు ఆర్థికంగా ఉపయోగకరంగా ఉంటుందన్నారు. నైనీ జీఎం తుమ్మలపల్లి శ్రీనివాసరావు, జీఎం (ఎస్టేట్స్) బండి వెంకటయ్య, చీఫ్ ఆఫ్ పవర్ (ప్రాజెక్ట్స్) విశ్వనాథరాజు, ప్రాజెక్టు ఆఫీసర్ ఎస్.మజుందార్, ఎస్ఈ(మైనింగ్) ప్రవీణ్ కశ్యప్ తదితరులు సీఎండీ వెంట ఉన్నారు.

# డీజీపీని కలిసిన అమరావతి జేఏసీ నేతలు

- అభినందించిన బొప్పరాజు
- మహిళా ఉద్యోగినుల రక్షణపై చర్యలు తీసుకోండి

**మంగళగిరి,మహానాడు:**
డీజీపీ సి.హెచ్.ద్వారకా తిరుమలరావుని ఏపి జేఏసి అమరావతి రాష్ట్ర కమిటి, అనుబంధ సంఘాల ఆద్వర్యంలో మర్యాదపూర్వకంగా కలసి ఏపీ జేఏసీ అమరావతి పక్షాన శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా ఏపిజెఏసి అమరావతి స్టేట్ చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లులు,స్టేట్ సెక్రటరీ జెనరల్ పలిశెట్టి దామోదరరావు, అసోషియేట్ చైర్మన్ టి.వి.ఫణిపేర్రాజు, కోశాధికారి వి.వి.మురళీకృష్ణ నాయుడు మాట్లాడుతూ.. ఉద్యోగులపై ప్రధానంగా మహిళా ఉద్యోగులపట్ల వాళ్ళు పనిచేసే కార్యాలయాల్లో వారిపట్ల జరిగే ఉమెన్ హరాస్మెంట్ తదితర పరిస్థితులపై ఫిర్యాదులు వస్తే, వెంటనే చర్యలు తీసుకొని ఉద్యోగులంతా ఆత్మస్థైర్యంతో విధులు నిర్వహించుకొనే పరిస్థితులు కల్పించేలా చర్యలు తీసుకోవాలని డిజిపి ద్వారకాతిరుమళరావుకి విజ్ఞప్తి చేయగా, డిజిపి సానుకూలంగా స్పందించారు.

ఈ కార్యక్రమంలో ఏపిజేఏసి అమరావతిలో ఉన్న అనుబంధ సంఘాల రాష్ట్రనాయకులు ప్రధానంగా



రాష్ట్ర పోలీసు అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జనకుల శ్రీనివాస రావు, వారి కార్యవర్గ సభ్యులు, రాష్ట్ర హోం గార్డ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు యస్.గోవిందు వారి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,

ఏపి ప్రభుత్వ డ్రైవర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు సంసాని శ్రీనివాసరావు, ఏపీ క్లాస్ -IV ఎంప్లాయీస్ అసోషియేషన్ రాష్ట్ర అధ్యక్షులు యస్.మల్లేశ్వరరావు, ఏపీ జెఏసి అమరా వతి మహిళా విభాగం చైర్ పర్సన్ పారే లక్ష్మి, సెక్రటరీ జెనరల్ పొన్నూరు విజయలక్ష్మి, సిటీ జేఏసీ మహిళా విభాగం చైర్ పర్సన్ శ్రీదేవి,



గ్రామవార్డు సచివాలయ ఉద్యోగుల సంక్షేమ సంస్థ రాష్ట్ర అధ్యక్షులు వేల్పుల అర్లయ్య, మున్సిపల్ ఉద్యోగుల సర్వీసెస్ అసోసి యేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఈశ్వర్ దోప్పలపూడి, ఎన్టీఆర్ జిల్లా జేఏసీ అమరావతి చైర్మన్ బత్తిన రామకృష్ణ, గుంటూరు జిల్లా జేఏసీ అమరావతి చైర్మన్ కే.సంగీతరావు, రెవెన్యూ అసోసియేషన్, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు డి.శ్రీనివాస్ తదితరులు డీజీపీకి శుభాకాంక్షలు తెలియజేశారు.





# నిరుద్యోగ యువతకోసం పోరాడుతున్న నేతల అరెస్టు సిగ్గుచేటు

- మెగా డీఎస్సీ ఏదీ? జాబ్ క్యాలెండర్ ఎప్పుడు?
- బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు సెవెళ్ళ మహేందర్

**హైదరాబాద్,మహానాడు:**
విద్యార్థి నిరుద్యోగ సమస్యలపై టీజీపీఎస్‌సి కార్యాలయం ముందు ధర్నా సందర్భంగా బీజేవైఎం నాయకుల పై ప్రభుత్వ చేసిన దాడులను వ్యతిరేకిస్తూ బీజేవైఎం నాయకులు వంశీ యాదవ్, బుక్క ప్రవీణ్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు సేవెళ్ళ మహేందర్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుద్యోగుల కోసం పోరాటం చేస్తున్న బీజేవైఎం నాయకులు పైన దాడులను ఖండించారు. ఎన్నికల్లో కాంగ్రెస్, రేవంత్ రెడ్డి ఏవైతే హామీలు ఇచ్చారో, ఆ హామీలను తక్షణమే నెరవేర్చాలని లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఇదే స్థాయిలో ఉద్యమాలను నిర్వహిస్తామని పేర్కొన్నారు. గత ప్రభుత్వం నిరుద్యోగ యువతకు చేసిందేమీ లేదు. అదే ధోరణితో కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి కొనసాగిస్తునారు. దీనికి ప్రాయశ్చిత్తంగా తెలంగాణ ప్రజలు త్వరలో బుద్ధి చెప్తారని హెచ్చరించారు.

గ్రూప్ వన్ ప్రిలిమ్స్ లో 1:100 ప్రకారం క్వాలిఫై చేయాలని, గ్రూప్ 2 గ్రూప్ 3 నోటిఫికేషన్లలో అదనంగా పోస్టులను పెంచాలని, 25 వేల టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీని నిర్వహించాలని, జాబ్ క్యాలెండర్ ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు జిల్లా ఉప అధ్యక్షులు శ్రీను యాదవ్, సిద్దు, ప్రదీప్, నర్సింగ్, M నర్సింగ్, సాయి, చుక్క ప్రకాష్, ప్రశాంత్, సురేష్, చిన్న, స్వామి, మహేష్, ఆనంద్, వీరేందర్, శ్రీను నాయక్, రాహుల్, శివ, క్యామా శ్రీకాంత్, హరీష్, వినేయ్ కుమార్, మల్లికార్జున్, ప్రవణ్, పవన్, వరుణ్, తదితరులు పాల్గొన్నారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com



డిజిటల్ న్యూస్ పేపర్ ‖ మంగళవారం 25, జూన్ 2024

# వాలంటీర్లకు సర్కారు ఝలక్

- వాలంటీర్లు లేకుండా పెన్షన్ల పంపిణీ
- సచివాలయ ఉద్యోగులతోనే పెన్షన్లు
- వాలంటీర్లపై ఇంకా నిర్ణయం తీసుకోలేదు
- 'సాక్షి'కి 200 రూపాయల కట్
- మంత్రి పార్ధసారధి

(అన్వేష్)



**విజయవాడ:** ఐదేళ్ల జగన్‌రెడ్డి ప్రభుత్వానికి కళ్లు-చెవులు-ముక్కుగా పనిచేసి.. వైసీపీకి ప్రజా సమాచార వ్యవస్థగా శ్రమదానం చేసిన వాలంటీరు వ్యవస్థకు, చంద్రబాబునాయుడు సర్కారు దాదాపు మంగళం పాడే సూచనలు కనిపిస్తున్నాయి. ఈసారి వాలంటీర్లు లేకుండానే సామాజిక పించన్లు పంపిణీ చేయాలని సర్కారు నిర్ణయించింది. వారికి బదులు, సచివాలయ ఉద్యోగుల ద్వారా పెన్షన్లు పంపిణీచేస్తారని మంత్రి పార్ధసారథి వెల్లడించారు. వాలంటరీ వ్యవస్థపై ప్రభుత్వం ఇంకా నిర్ణయం తీసుకోలేదని చెప్పారు. దీన్నిబట్టి ఏపీలో వాలంటరీ వ్యవస్థకు తెరపడినట్లుగానే భావించాలి.

అదేవిధంగా జగన్ తన సొంత సాక్షి పత్రిక కోసం.. వాలంటీర్లు, గ్రామ-వార్డు సచివాలయాలకు పత్రిక కొనుగోలుకు కేటాయించిన, 200 రూపాయలను రద్దు చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ అంశాన్ని తాజా మంత్రివర్గ సమావేశంలో ఆర్ధికమంత్రి పయ్యావుల కేశవ్ సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకురాగా, వాటిని నిలిపివేయాలని సీఎం ఆదేశించారు. దానితో వెంటనే ప్రభుత్వ ఉత్తర్వు వెలువడింది.

# ఇది రాహుల్ కాంగ్రెస్సా? రేవంత్ కాంగ్రెస్సా?

- సంజయ్ చేసింది నీతి బాహ్యమైన చర్య
- పార్టీ మారిన ఎమ్మెల్యేలకు ప్రజా కోర్టు లో శిక్ష తప్పదు
- ఎమ్మెల్సీ ఎల్.రమణ ,మాజీ మంత్రి రాజేశం గౌడ్, బీఆర్ఎస్ వి అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్

హైదరాబాద్:



జగిత్యాల బీ ఆర్ ఎస్ ఎమ్మెల్యే కాంగ్రెస్‌లో చేరడం అనైతిక చర్య. వైద్య వృత్తిలో ఉన్న డాక్టర్ సంజయ్‌ను రాజకీయాలకు పరిచయం చేసింది బీఆర్ఎస్సే. రాష్ట్రంలో ఉన్నది రాహుల్ కాంగ్రెస్ యా? రేవంత్ కాంగ్రెస్ యా? ఓ పార్టీ నుంచి ఎన్నికైన వారు మరో పార్టీ లోకి వెళితే తక్షణం అనర్హుడిగా ప్రకటించాలని కాంగ్రెస్ మేనిఫెస్టో లో రాహుల్ గాంధి పెడితే ఇక్కడ రేవంత్ కండువాలు కప్పుతున్నారు.

కాంగ్రెస్ ద్వంద్వ ప్రమాణాలతో ముందుకు వెళ్తోంది. డాక్టర్ సంజయ్ చేసింది నీతి బాహ్యమైన చర్య. జగిత్యాలలో ఆయన పై అంతటా నిరసన వ్యక్తం అవుతోంది. రాహుల్ గాంధి బీ ఆర్ ఎస్ ఎమ్మెల్యేలను కాంగ్రెస్ లోకి చేర్చుకోవడం పై స్పందించాలి. తాము మేనిఫెస్టో లో పెట్టిన అంశాన్ని తామే ఉల్లంఘిస్తున్న తీరుపై రాహుల్ స్పందించాలి.

పార్టీ మారిన ఎమ్మెల్యేలకు ప్రజా కోర్టు లో శిక్ష తప్పదు. రాష్ట్రం లో కాంగ్రెస్ అధికారం లోకి వచ్చిన తర్వాత 9 మంది నేత కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. సిరిసిల్ల లో ఆరుగురు ,ఖమ్మంలో ఇద్దరు, కరీంనగర్‌లో ఒక్కరు చొప్పున ఆత్మహత్యలకు పాల్పడ్డారు. కాంగ్రెస్ మాటలకే పరిమితమైంది చేతలు శూన్యం. అసెంబ్లీలో నేత కార్మికుల అంశంపై బీఆర్ఎస్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తుంది. తక్షణమే ఉన్నత స్థాయి సమావేశం ఎర్పాటు చేసి వస్త్ర పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలు చర్చించాలి.

# దేవుడి స్క్రిప్ట్ అంటే ఇది కాదా?!

సిఆర్డీయే చట్టాన్ని రద్దు చేద్దామని వైకాపా ప్రయత్నించింది. ఆ చట్టం రూల్స్‌తోనే నిర్మాణం దశలోని వైకాపా పార్టీ ఆఫీసు కూల్చబడింది.

పొన్నవోలు సుధాకర్‌ను పంపించారు హైకోర్టుకు. నిర్మాణంలో వున్న మా వైకాపా పార్టీ ఆఫీసును కూల్చకండి అంటూ.. ప్రమాణస్వీకారం రోజు, నిన్న.




స్టే ఇవ్వలేదు. చట్టప్రకారం చర్యలు తీసుకోమని కోర్టు సెలవిచ్చింది.

కానీ పొన్నవోలు తాజాగా ప్రెస్మీట్ పెట్టి రాజకీయంగా దీనిని జనాల్లోకి తీసుకువెళ్లాల్సిన బాధ్యత వైకాపా తరపున లాయర్‌గా నాకు వుంది అంటూ.. విమర్శలు మొదలెట్టాడు. కోర్టులో వాదిం చడం కన్నా.. జనం ముందు గొప్పగా వాగించడం కోసం, గతంలో ఆయన ప్రభుత్వ ఎజిగా వున్నప్పుడే.. వైకాపా వాదు కోవడం తెలిసిందే.

ప్రభుత్వ సొమ్ములతో గెలిచిన కేసులు వేళ్లమీద లెక్కబెట్ట వచ్చు. ఈయన వాదించి ఓడిన కేసులకు అంతేలేదు. ఓడినా కానీ.. తిమ్మిని బమ్మిని చేస్తూ.. వైకాపాకు ఓట్లను తేవడానికి, ఢిల్లీలో కూడా ప్రెస్మీట్లను పెట్టాడు, ఎజి హెూదాలో మేస్తూ. రాజీనామా చెయ్యకుండా ప్రభుత్వ ఎజిగా వుంటూ.. ఎన్నికలు అయ్యాక లండన్ వెళ్లి, వైకాపా మత్తులో ఈయన ఏడవడం, ప్రక్కనున్న వారు నవ్వడాన్ని కూడా జనం చూశారు.

సీఆర్డీఏ చట్టంలో సెక్షన్ 114 ప్రకారం, నోటీసులు ఇచ్చినా అక్రమ నిర్మాణం కొనసాగించిన వారిని 3 ఏళ్లు జైల్లో పెట్టాలి. కానీ సెక్షన్ 115 మాత్రమే అమలుచేస్తూ, రెండు గంటల్లో కూల్చేశారు సిఆర్డీయే అధికారులు.

సీఆర్డీఏ పరిధిలో ఏ సంస్థ అయినా, ఎవరైనా, ఎంత తోపు అయినా, అక్రమ నిర్మాణం చేస్తే ఇలాగే అది వ్యవహరిస్తుంది అని గట్టి హెచ్చరిక పంపింది. దాని నగర ప్రణాళిక ప్రకారం, దాని అధికారాన్ని అది వాడుతుంది. అది వైకాపా అని డిస్కౌంట్ ఇస్తే.. రేపు రోడ్లో పోయే రౌడీలు కూడా తోకలు జాడిస్తూ.. రోడ్లల్లోకి కడతారు తమ కొంపలను.

ఇక విషయానికి వస్తే.. మళ్లీ ఇటీవలే పార్టీ మారిన డొక్కా మాణిక్య వర ప్రసాద్ చేత తాడేపల్లిలో గత 2023 జనవరిలో బోటు స్థలమే మా పార్టీ ఆఫీసుకు కావాలని దరఖాస్తు పంపారు. అది సంబంధిత కలెక్టరుకు వెళితే.. ఆయన సిఆర్డీయే సీడ్ యాక్సిస్ రోడ్డుకు మార్కు చేశారు. ఐదు ఎకరాలకు పైగా కాబట్టి, ఇరిగేషన్ డిపార్ట్మెంట్ అప్రూవల్ తీసుకోమని చెప్పారు. ఇరిగేషన్ ఛీఫ్ ఇంజినీరు నారాయణ రెడ్డి, ఆ స్థలం ఇవ్వడం కుదరదు అని కారణాలు పేర్కొంటూ రిజెక్ట్ చేశారు.

ఇరిగేషన్ అనుమతులు గానీ, కనీసం నిర్మాణం కోసం సిఆర్డీయే అనుమతులు గానీ తీసుకోకుండానే.. లెక్కచేయకుండా ఇష్టం వచ్చినట్లు రాంకీ సంస్థ చేత నిర్మాణం మొదలెట్టారు. ఎన్నికల కౌంటింగుకు ముందే పలుమార్లు నోటీసులు పంపినా బేఖాతరు చేసింది వైకాపా & ఆ నిర్మాణ సంస్థ. గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాలను సైతం పట్టించుకోకుండా రిషికొండ మీద జగన్ దంపతులకు సూట్లతో ప్యాలెస్ కట్టినట్లు.. ఎక్కడ పడితే అక్కడ అనుమతులు లేకుండా అధికార అహంకారం చూపింది, వైకాపా.

చట్ట ప్రకారం సిఆర్డీయే కూల దోసింది. కోర్టులకు వెళ్లి వాదించాల్సిన పొన్నవోలుతో.. బులుగు మీడియాలలో వాగిస్తోంది వైకాపా.

టిడిపి పార్టీ లీజుకు తీసుకొన్న స్థలాలకు వీటికి లింకులు పెడుతోంది. జీఓ తెచ్చి, అసెంబ్లీలో పాస్ చేసి కేటాయించుకొన్న స్థలం. అందులో నిర్మాణాలకు సైతం అనుమతులు తీసుకొని చేపట్టింది, చట్టబద్ధంగా. మాకు బిపిలు వస్తే మేము ఇలాగే చేస్తాం అంటూ నాటి ప్రతిపక్ష పార్టీ టిడిపి కార్యాలయంలోకి రౌడీలను పంపి, రాడ్లతో రక్తం కళ్ల జూసి, అక్కడ ఆఫీసు మీద, పార్కింగులోని వాహనాల మీద చేసిన విధ్వంసాన్ని యావత్తు రాష్ట్రం చూసింది.

దాని మీద కేసులు ఇచ్చినా.. తీసుకోలేదు. తరువాత తీసుకొన్నా.. ఒక్క అరెస్టు చెయ్యలేదు. ఈ వైకాపా చట్టాలను గౌరవించినట్లు.. చాలా న్యాయంగా వెళుతున్నట్లు పచ్చి అబద్దాలు వల్లిస్తూ.. ఇప్పుడు చట్టబద్దంగా వెళితే ఏడవడం చూస్తుంటే యావగింపు కలుగుతోంది.

జుగుప్సాకర రాజకీయలను వైకాపా మానుకోవడం లేదు. సిఆర్డీయే చట్టం ప్రకారం అమరావతి రైతులు భూములు ఇస్తే, భూములు అలాగే వుంచుకొని, వారికి ఏమి ఇస్తారో తెలియజేయకుండా.. అధికారం వుంది కదా అని ఏకంగా సిఆర్డీయే చట్టాన్ని రద్దు చేసింది అసెంబ్లీలో మద బలంతో వైకాపా. హైకోర్టు నుండి సుప్రీం కోర్టు వరకు మెట్టుదెబ్బలు తిని, మళ్లీ సిఆర్డీయే రద్దు చట్టాన్ని, అదే అసెంబ్లీ సాక్షిగా వెనక్కి తీసుకొంది. ఇవ్వాళ ఉదయం అదే సిఆర్డీయే చట్టంలో సెక్షన్ల ప్రకారం వైకాపా పునాదులు నేల మట్టం అవ్వడం దేవుడి స్క్రిప్ట్.

బాడుగ ఎందుకు దండగ అని పార్టీ ఆఫీసు మూసేసి, జగన్ లంకంత కొంపను వాడుకొంటున్నారు. పార్టీ ఆఫీసు కోసం సీడ్ ఆక్సిస్ రోడ్డుకు అడ్డుగా వుండే స్థలమే కావాలా దీనికి. భవిష్యత్తు అవసరాల కోసం అనుమతులు ఇవ్వని ఆ భూమి కాకపోతే గతంలో కేటాయించుకొన్న కొరిటపాడులోనే పార్టీ ఆఫీసు కట్టుకొంటే, జనం ఇచ్చిన ఆ 11 సీట్లకు సరిపోదా?

ఇదే దేవుడి స్క్రిప్ట్ అంటే ఇది..

- ఏ.బాబు




## రామోజీరావు సంస్మరణ సభ ఏర్పాట్లు

# వేగవంతంగా పూర్తి చేయండి

- రామోజీ సంస్మరణ సభలో లోపాలు ఉండవద్దు
- సమాచారశాఖ మంత్రి పార్ధసారథి ఆదేశం

మచిలీపట్నం,మహానాడు:

పద్మ విభూషణ్ గ్రహీత, రామోజీ గ్రూప్ సంస్థల చైర్మన్ చెరుకూరి రామోజీరావు సంస్మరణ సభ ఏర్పాట్లు వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అధికారులను ఆదేశించారు.



ఈనెల 27వ తేదీన రామోజీరావు సంస్మరణ కార్యక్రమం నేపథ్యంలో సోమవారం సాయంత్రం పెనమలూరు మండలం తాడిగడప- ఎనికేపాడు నూరడుగుల రహదారి మార్గంలో శ్రీ చైతన్య కళాశాల ఎదురుగా చేపట్టిన సంస్మరణ సభ ఏర్పాట్లను మంత్రివర్యులు పరిశీలించారు.

ఈ సంస్మరణ సభకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విచ్చేయుచున్న సందర్భంగా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని మంత్రివర్యులు అధికారులకు సూచించారు.

సభా ప్రాంగణంలో పందిరి, ప్రధాన వేదిక, గ్యాలరీలు, బారికేడింగులు కట్టుదిట్టంగా ఏర్పాటు చేయాలన్నారు. సభకు విచ్చేయు ముఖ్య అతిథులకు, ప్రజలకు, జర్నలిస్టులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు సజావుగా చేయాలన్నారు పార్కింగ్ ప్రదేశాలు, రహదారి మార్గంలో ఎలాంటి చెత్తాచెదారాలు లేకుండా పారిశుధ్యం నిర్వహించాలన్నారు.

ఈ పర్యటనలో మంత్రి వెంట ఉయ్యూరు ఆర్డీఓ డి రాజు, తాడిగడప మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు, డ్రైనేజీ ఈఈ విజయలక్ష్మి తదితర అధికారులు పాల్గొన్నారు.

# మంత్రి నారాయణ విజనరీ లీడర్

- రాష్టాభివృద్ధిలో భాగస్వామ్యం అయ్యేందుకు సిద్ధం
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వం, మంత్రి నారాయణ ఆధ్వర్యంలో పని చెయ్యడం ఛాలెంజ్‌గా ఉంటుందని వెల్లడి
- ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారాయణతో మర్యాదపూర్వకంగా భేటీ అయిన ఎల్ అండ్ టీ సీఈఓ సుబ్రహ్మణ్యం

విజయవాడ, మహానాడు:



పట్టణ పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ విజనరీ నాయకులు అని ఎల్ అండ్ టీ సీఈఓ సుబ్రహ్మణ్యం వెల్లడించారు. ఆయన సహకారంతో రాష్టంలో ఎన్నో ప్రాజెక్ట్‌లు దిగ్విజయంగా చేపట్టామని వివరించారు. అమరావతిలో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారాయణ ను ఎల్ అండ్ టీ సీఈఓ సుబ్రహ్మణ్యం తో పాటు డైరెక్టర్ సతీష్ మర్యాద పూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా జ్ఞాపికను అందజేసి శుభాకాంక్షలు తెలియ జేశారు. పలు అభివృద్ధి కార్యక్రమాలు గురించి చర్చించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో మంత్రి నారాయణ సారధ్యంలో భవిష్యత్తులో మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ఈ సందర్భంగా వారు వెల్లడించారు. ప్రభుత్వంతో కలిసి పని చేయడం తమకు ఛాలెంజ్‌గా ఉంటుందని ఈ సందర్భంగా ప్రతినిధులు వెల్లడించారు.

# బాలినేని అక్రమాలపై దర్యాప్తు జరపాలి

- జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి

గత ఐదు సంవత్సరాల కాలంలో మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస్ రెడ్డి చేసిన అవినీతి, అక్రమాలపై సమగ్ర దర్యాప్తు జరిపి కఠినంగా శిక్షించాలని కోరారు. ఒంగోలు పట్టణంలోని రంగా భవన్ లో ప్రకాశం జిల్లాలో అక్రమాలు అవకతవకలపై జరిగిన మీడియా సమావేశంలో జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి తోపాటు ఒంగోలు సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షులు కొల్లా మధు, రిటైర్డ్ అడిషనల్ యస్.పి సుంకర సాయిబాబు, ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షులు మారెల్ల సుబ్బారావు, సుపరిపాలన వేదిక ఉపాధ్యక్షులు డాక్టర్ కంచర్ల సుబ్బారావు, ప్రముఖ అడ్వకేట్ ఎన్. దేవ కుమారి తదితరులు ప్రసంగించారు.

వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తూ బాలినేని శ్రీనివాస రెడ్డి అనుచరులు భూకబ్జాలు చేస్తూ దొంగ రిజిస్ట్రేషన్ లతో ఒంగోలు పట్టణాన్ని భయానక వాతావరణాన్ని సృష్టించారన్నారు. వీటి పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన సిట్ దర్యాప్తును వేగవంతం చేసి నిందితులను కఠినంగా శిక్షించాలన్నారు. పోతురాజు కాలువ ఆధునీకరణ కోసం 90 కోట్లు కేటాయించిన టెండర్ దక్కించుకున్న కాంట్రాక్టరు మధ్యలోనే ఆ పని నిలిపి వేశారని, నిర్మించిన సైడ్ వాల్స్ వర్షాలకు కూలిపోయాయని తెలిపారు.

పోతురాజు కాలువ అవకతవకల పై లోకాయుక్త లో కేసు నమోదు అయ్యి విచారణ జరుగుతుందన్నారు. బాలినేని శ్రీనివాస్ రెడ్డి బంధువు నిర్మిస్తున్న విల్లాల లెవలింగ్ కోసం అక్రమంగా కోట్లాది రూపాయల గ్రావెల్ తరలించటం,విల్లాల నిర్మాణ స్థలంలో వాగు పోరంబోకును కలుపుకోవటం పై దర్యాప్తు జరగాలన్నారు. ఇసుక, మట్టి, గ్రానైట్ అక్రమ తవ్వకాలపై భారీ ఎత్తున అవినీతి జరిగిందన్నారు.

గత రెండు దశాబ్దాల కాలంగా ఒక్క భారీ పరిశ్రమ ప్రకాశం జిల్లాకు రాలేదని, బాలినేని శ్రీనివాస్ రెడ్డి అభివృద్ధిపై దృష్టి పెట్టకుండా పేకాట, బెట్టింగ్ లాంటి వ్యసనాలకు లోనై రాజకీయాలను భ్రష్టు పట్టించారన్నారు. ఒంగోలు పట్టణ నీటి సరఫరా కోసం మూడు సంవత్సరాల క్రితం 335 కోట్లు కేటాయించినా నేటికీ వినియోగనికి రాలేదన్నారు. వెలిగొండ ప్రాజెక్ట్ నేటికీ పూర్తి కాలేదని దాదాపు పదివేల మంది నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించలేదన్నారు.

గుండ్లకమ్మ ప్రాజెక్టులో గేట్లు కొట్టుకుపోతే వాటిని సైతం నేటికీ పునరుద్ధరించలేదన్నారు. 80 శాతం పైగా పూర్తి అయిన టిట్కో ఇళ్లను లబ్ధిదారులకు ఇవ్వలేదన్నారు. ఒంగోలు నగరానికి దూరంగా 450 ఎకరాలు మార్కెట్ ధర కన్నా రెట్టింపు ధరలతో కొనుగోలు చేసి హడావుడిగా 25 వేల పట్టాలు ఇచ్చారని ఇందులో 50 కోట్ల రూపాయలు చట్టబద్ధ దోపిడీ జరిగిందన్నారు. సుపరిపాలన ఉపాధ్యక్షులు డాక్టర్ కంచర్ల సుబ్బారావు ప్రసంగిస్తూ కందుకూరు నియోజకవర్గాన్ని ప్రకాశం జిల్లాలో కలుపుతామని ఎన్నికల సందర్భంగా నేటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవా లని కోరారు. తద్వారా రామాయ పట్నంలో




ఓడరేవు ప్రకాశం జిల్లాలోకి రావటం వలన పరిశ్రమలు వచ్చి ఉపాధి లభి స్తుందని, దోనకొండ పారిశ్రామిక నడవ మరియు కనిగిరి పారిశ్రామిక వాడ కేంద్ర ప్రభుత్వం ద్వారా త్వరగా అమలు లోకి తీసుకుని వచ్చి జిల్లా అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఈ జిల్లాలో వెటర్నరీ కాలేజీ, అగ్రికల్చర్ కాలేజి లను ప్రభుత్వం ఏర్పాటు చేయాలని కోరారు.

ఒంగోలు సిటిజన్ అసోసియేషన్ అధ్యక్షులు కొల్లా మధు ప్రసంగిస్తూ 136 సంవత్సరాల చరిత్ర గల ఒంగోలు మున్సిపాలిటీ 25 సంవత్సరాల కార్పొరేషన్ నేడు నీటి సమస్య, రోడ్ల సమస్యలతో సతమతమవుతున్నదని అన్నారు. జిల్లా విభజన సందర్భంగా సంతనూతలపాడును ప్రకాశం జిల్లాలోకి పోరాట ఫలితంగా పొందగలిగినామని అద్దంకిని కూడా చేర్చి మార్కాపురం ను ప్రత్యేక జిల్లాగా ఏర్పాటు చేయాలని కోరారు. ఒంగోలు నగరంలో మాస్టర్ ప్లాన్ ను కచ్చితంగా అమలు చేయాలని కోరారు.

రిటైర్డ్ అడిషనల్ యస్.పి సుంకర సాయిబాబు ప్రసంగిస్తూ ఇటీవల బాలిక అత్యాచారానికి అనంతరం హత్యకు గురైన రెండు రోజుల్లోనే దోషులను పట్టుకోవడం నూతన ప్రభుత్వ నిజాయితీకి నిదర్శనం అన్నారు. ప్రకాశం జిల్లాలో సైనిక్ స్కూల్ ఏర్పాటు చేయాలన్నారు.

ప్రముఖ న్యాయవాది ఎన్. దేవ కుమారి ప్రసంగిస్తూ ఒంగోలు కార్పొరేషన్ నగర ప్రజలకు కనీస సౌకర్యాలు కూడా కల్పించలేకపోతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. అధిక పన్నులు వసూలు చేస్తూ తక్కువ సౌకర్యాన్ని కల్పిస్తుందన్నారు.

ఒంగోలు పట్టణ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు మారెళ్ళ సుబ్బారావు ప్రసంగిస్తూ ప్రకాశం జిల్లా కరువు జిల్లాగా మారి వలసల కేంద్రంగా రూపొందిందని, పారిశ్రామిక అభివృద్ధి ద్వారానే వలసలను నివారించగలుగుతామని అన్నారు. గత పాలకులఅభివృద్ధిని నిర్లక్ష్యం చేశారని నేటి పాలకులు అభివృద్ధి పాలన చేస్తారని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 25, జూన్ 2024




## రఘునందన్.. నీట్‌లో ఈడీ దర్యాప్తు అక్కర్లేదా?

- బండి సంజయ్ ఇపుడు ఎందుకు స్పందించడం లేదు?
- ఎన్డీయే పాలిత రాష్ట్రాల్లోనే నీట్ ప్రశ్నా పత్రాలు లీక్
- సుపరిపాలన అంటే ఇదేనా ?
- జాతీయ స్థాయిలో ఒకే పరీక్ష తో అందరికీ ఎలా న్యాయం జరుగుతుంది ?
- మాజీ ఎంపీ బి.వినోద్ కుమార్

హైదరాబాద్,మహానాడు:

దేశ వ్యాప్తంగా 24 లక్షల మంది నీట్ యూజీ రాశారు. నీట్ పీజీ నిన్న జరగాల్సింది. కేవలం పది గంటల ముందు ఆ పరీక్ష ను వాయిదా వేసింది. దుబాయ్ నుంచి కూడా ఈ పరీక్ష రాసేందుకు వచ్చారు. చివరి నిమిషం లో నీట్ పీజీ పరీక్ష రద్దు చేయడం వల్ల ఎంతో మంది నష్ట పోయారు.

నీట్ యూజీ పరీక్ష లో అవకతవకలు జరిగినప్పుడే నీట్ పీజీ పరీక్ష వాయిదా వేస్తే బాగుండేది. నీటి యూజి లో అనేక అవకతవకలు జరిగాయి. స్వతంత్ర భారత్‌లో ప్రవేశ పరీక్షల్లో జరిగిన అతి పెద్ద అవకతవకలు నీట్ యూజీలోనే జరిగాయి. ఎన్డీయే పాలిత రాష్ట్రాల్లోనే నీట్ ప్రశ్నా పత్రాలు లీక్ అయ్యాయి. కోట్లాది రూపాయలు చేతులు మారాయి.

గొర్రెల కొనుగోలు కుంభ కోణంలో ఈడీ విచారణ జరపాలని బిజెపి ఎంపీ రఘునందన్ అన్నారు. మరి నీట్ లో ఈడీ దర్యాప్తు అక్కర్లేదా ? చిన్న కేసులకు ఈడీని పంపే మోడీ, నీట్ అవకతవకలపై ఎందుకు రంగంలోకి దింపలేదు సుపరిపాలన అంటే ఇదేనా ? నీట్‌లో ఈడీ దర్యాప్తు కోసం సుప్రీం ముందు వేసిన పిటిషన్ ఈ రోజు విచారణకు వస్తోంది.

బండి సంజయ్ గతంలో పదో తరగతి ప్రశ్నాపత్రం లీకేజి జరిగింది అని ఆరోపించారు. ఒక్కో విద్యార్థికి లక్ష రూపాయల నష్ట పరిహారం ఇవ్వాలని అపుడు బండి సంజయ్ డిమాండ్ చేశారు. నీట్ 24 లక్షల మంది రాశారు. వారందరికీ లక్ష రూపాయల పరిహారం ఇవ్వాలని బండి ఎందుకు డిమాండ్ చేయరు ? బండి సంజయ్ ఇపుడు ఎందుకు స్పందించడం లేదు? సీఎం రెవంత్ రెడ్డి ఇపుడు ఢిల్లీ లో ఉన్నారు. నీట్ నుంచి రాష్ట్రం బయటకు రావాలి. ఇందుకోసం రేవంత్ మంచి న్యాయవాదిని సుప్రీం కోర్టులో నియమించి రాష్ట్రం తరపున వాదనలు వినిపించాలి. రాష్టంలో ఎంసెట్ 60 ఏండ్లుగా బాగా జరిగింది. అదే పద్ధతి మళ్ళీ రావాలి.

ఇప్పటి దాకా నీట్ ఎన్నిసార్లు లీక్ అయ్యిందో అనే అనుమానాలు వస్తున్నాయి. మన విద్యార్థులు నీట్‌తో నష్టపడుతున్నారు. రాష్ట్రాలను మునిసిపాలిటీలుగా మార్చాలనేదే బీజేపీ ఎత్తుగడ. అన్ని పరీక్షలనూ కేంద్రం తన గుప్పిట్లో పెట్టుకోవడం ఫెడరలిజంను మంట గలపడమే. పదో తరగతికి ఇంటర్ మీడియట్ కు ఒక్కో రాష్ట్రానికి ఒక్కో సిలబస్ ఉంది. జాతీయ స్థాయిలో ఒకే పరీక్షతో అందరికీ ఎలా న్యాయం జరుగుతుంది? పార్లమెంటు ఈరోజే కొలువు తీరింది.. విద్యార్థులకు న్యాయం చేయాలి.

## పొగాకు రైతులకు కేంద్రం శుభవార్త

- పొగాకు అదనపు పంటపై అపరాధ రుసుము రద్దు?
- సానుకూలంగా స్పందించిన కేంద్రమంత్రి పీయూష్ గోయల్
- ఇది ఏపీ పొగాకు రైతాంగానికి శుభవార్త అని పురందేశ్వరి ట్వీట్

ఢిల్లీ,మహానాడు:

పొగాకు అదనపు పంట అమ్మకం, అదనపు పంటపై వేసే అపరాధ రుసుము రద్దు గురించి బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి వాణిజ్య మరియు పరిశ్రమల శాఖ మంత్రిపీయూష్ గోయల్‌తో చర్చించారు. అందుకు సానుకూలంగా స్పందించిన పీయూష్ స్పందించి అనుమతి మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. 'ఇది ఆంధ్రప్రదేశ్



పొగాకు రైతులకు ఆనందకరమైన వార్త' అని పురందేశ్వరి వ్యాఖ్యానించారు.

ఈ సమావేశంలో పొగాకు బోర్డు చైర్మన్ యశ్వంత్, వైస్ చైర్మన్ వాసు, పొగాకు రైతు నాయకులు పాల్గొన్నారు.

### వైసీపీ తొత్తులకు ఉద్యోగాల కోసం

## కార్పొరేషన్ పెట్టి దోచిపెట్టారు

- డిజిటల్ లైబ్రరీకు కేటాయించిన ర రూ.750 కోట్లు సొమ్ములు ఏమయ్యాయి?
- నాకు నోటీసులు ఇచ్చిన వాసుదేవరెడ్డి అంతా కరెక్ట్ గా చేస్తే ఎందుకు పారిపోయాడు?
- చిన్న వాసుదేవరెడ్డి, దేవేందర్ రెడ్డి, ఇంటూరి రవికిరణ్ లాంటి నేతలను డిజిటల్ కార్పొరేషన్ ద్వారా పోషించారు.
- గూగుల్ లో "పొలిటికల్ యాడ్స్" ఇవ్వొచ్చా?
- యాడ్స్‌ను గూగుల్ ఎందుకు తొలగించింది?
- గడిచిన ఐదేళ్లలో వ్యవస్థలను, కార్పొరేషన్ లను జగన్ రెడ్డి సర్వనాశనం చేశాడు
- కంటెంట్ కార్పొరేషన్ గా ఉన్నదాన్ని ఏపీ డిజిటల్ కార్పొరేషన్ పేరు మార్చి దోచుకున్నారు
- ఒక చిన్న కార్పొరేషన్ లో 129 మంది ఉద్యోగులను తీసుకొని లక్షల్లో జీతాలు చెల్లించారు
- సగంమంది ఆఫీసుకు రాకుండా జీతాలు చెల్లించారు
- చైర్మన్, వైస్ చైర్మన్ల ఇళ్లలో ట్యూషన్ చెబుతున్న టీచర్లకు కార్పొరేషన్ నుండి జీతాలు చెల్లించారు
- ప్రకటనల పేరుతో సాక్షి పేపర్‌కు, ఐ ప్యాక్‌కు కోట్లు కట్టబెట్టారు
- భార్య భర్తల స్కీమ్, ఫ్యామిలీ స్కీమ్‌లను అమలు చేశారు
- ఒక యూట్యూబ్ నడుపుకునే వ్యక్తికి డిజిటల్ కార్పొరేషన్ చైర్మన్ పదవి కట్టబెట్టి ఇదంతా చేశారు
- ఆ బకాసురులపై చర్య తీసుకోవాల్సిందే
- టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నీలాయపాలెం విజయ్ కుమార్ సంచలన ఆరోపణలు



మంగళగిరి,మహానాడు:

అస్మదీయులకు ఉద్యోగాల కోసం ఏకంగా కార్పొరేషన్ పెట్టి కోట్ల రూపాయల ప్రజాధనం కొల్లగొట్టిన ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది జగన్ రెడ్డి ప్రభుత్వమేనని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నీలాయపాలెం విజయ్ కుమార్ విమర్శించారు.

కంటెంట్ కార్పొరేషన్‌గా ఉన్నదాన్ని ఏపీ డిజిటల్ కార్పొరేషన్ గా పేరు మార్చి వైసీపీ సోషల్ మీడియా టీమ్, సాక్షిలో పనిచేసిన వారికి ఉద్యోగాలు కట్టబెట్టి జగన్ కు డబ్బా కొట్టించుకోవడం తప్ప డిజిటల్ కార్పొరేషన్ ద్వారా ప్రజలకు జరిగిన మేలు ఒక్కంటే ఒక్కటి కూడా లేదన్నారు. మంగళగిరి టీడీపీ జాతీయ ప్రధాన కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు.

లనీలాయపాలెం విజయ్ కుమార్ మాట్లాడుతూ.. తమ పార్టీలోని వారికి ఉద్యోగాలు ఇవ్వడానికి కార్పొరేషన్ పెట్టి ఏరకమైన క్వాలిఫికేషన్ లేకుండా.. ఉద్యోగుల్లో మూడోవంతు ఆఫీసుకు రాకుండా లక్షల జీతాలు చెల్లిస్తూ దోచిపెట్టారు. అస్మదీయులకు ఉద్యోగాలు కట్టబెట్టి, అక్రమంగా యాడ్ లు ఇచ్చి కోట్ల ప్రజాధం కొల్లగొట్టారు. వైసీపీ సోషల్ మీడియా కోసం డిజిటల్ కార్పొరేషన్ ను ఉద్యోగ పునరావాస కేంద్రంగా వాడుకున్నారు. తమ వారికోసం ఏకంగా ఒక కార్పొరేషన్ ను పెట్టిన ఘనుడు ఈ జగన్ మోహన్ రెడ్డి.

ఐడ్రీమ్ అనే యూట్యూబ్ ఛానల్ ను నిర్వహించే వ్యక్తికి డిజిటల్ కార్పొరేషన్ చైర్మన్ పదవిని కట్టబెట్టారు. ప్రభుత్వ సొమ్మును యథేచ్ఛగా కొల్లగొట్టారు. ప్రభుత్వం మారిన వెంటనే సగం మంది రిజైన్ చేసి వెళ్లిపోయారు. దోచుకున్నన్ని రోజులు దోచుకుని, ప్రభుత్వం మారగానే పారిపోయారు. సాక్షికి ఇచ్చే యాడ్లకే కాకుండా జగన్ రెడ్డికి మేలు చేసేందుకు గూగుల్ యాడ్లకోసం కోట్లు ఖర్చు పెట్టారు. డిజిటల్ కార్పొరేషన్ ను అస్తవ్యస్తంగా తయారు చేసి దోచుకున్నారు.

డిజిటల్ కార్పొరేషన్ లో చేరిన చాలా మంది ఉద్యోగులకు ఏరకమైన క్వాలిఫికేషన్ లేదు. చైర్మన్, వైస్ చైర్మన్ ఇళ్లలో పిల్లలకు ట్యూషన్ చెప్పే టీచర్లను డిజిటల్ కార్పొరేషన్ లో ఉద్యోగులుగా చూపించి జీతాలు చెల్లించారు. 129 మంది లో 49 మంది ఆఫీసుకే రారు. కార్పొరేషన్ లో కపుల్ పాలసీ ఉంది. భర్త ఉద్యోగానికి వస్తే భార్య ఆఫీసుకు రానక్కరలేదట. అలాగే ఫ్యామిలీ పాలసీని కూడా తీసుకొచ్చారు.. సిస్టమ్స్ మెయింటన్ చేసే వ్యక్తి కుటుంబంలో ముగ్గురికి ఉద్యోగాలు ఇచ్చారు.

ఒకే పనిచేసేవారికి ఒకే రకమైన జీతాలు లేవు.. ఒక వ్యక్తి లక్షరూపాయాలు ఇస్తే మరో వ్యక్తికి 40 వేలు ఇచ్చారు. ఇంకొకడికి 23 వేలు ఇచ్చారు. జగన్ కు భజన చేసేందుకు నాలుగు సంవత్సరాల్లో రూ. 500 కోట్లు ఖర్చుపెట్టి కొల్లగొట్టారు. 500 వెబ్ సైట్ లకు డబ్బులు ఇచ్చి, కార్పొరేషన్ డబ్బులను దోచి పెట్టారు. గూగుల్ తో పాటు, ఐ ప్యాక్ కు కూడా యాడ్స్ రూపంలో కార్పొరేషన్ నుండి డబ్బులు చెల్లించి, జగన్ రెడ్డికి డబ్బాకొట్టి ప్రజల సొమ్మును దుర్వినియోగం చేశారు.

బయట సాక్షి పేపర్ ఎలా ఉందో... ప్రభుత్వం లోపల డిజిటల్ కార్పొరేషన్ ను అలా తయారు చేశారు. అందులో ఉండేవారందూరు సాక్షి సోషల్ మీడియాలో పనిచేసేవారే. ప్రభుత్వ కార్యకలాపాల ప్రచారం కోసం అంటూ జగన్ కోసం పనిచేశారు. ప్రజల సొమ్మును దుర్వినియోగం చేశారు. డిజిటల్ కార్పొరేషన్ లో అంతా ఖర్చే. ఆదాయం లేదు.

డిజిటల్ కార్పొరేషన్ ద్వారా చేసింది జగన్ రెడ్డికి డబ్బా కొట్టడమే. ఇది ఒక కార్పొరేషన్ చేయాల్సిన పనేనా? కార్పొరేషన్ ఎందుకు పెట్టారు? జగన్ రెడ్డికి వ్యక్తిగత పూజ చేయడానికా? ఒక ప్రభుత్వ కార్పొరేషన్ గా ఉండి గూగుల్ లో "పొలిటికల్ యాడ్స్" ఇవ్వొచ్చా అనేది ప్రశ్న. డిజిటల్ కార్పొరేషన్ ద్వారా ఇచ్చిన యాడ్స్ ను గూగుల్ ఎందుకు తొలగించింది? జగన్ రెడ్డికి డబ్బాకొట్టే యాడ్ లు అనే కదా?

డిజిటల్ కార్పొరేషన్ ఏం చేయాలి ? పల్లెల్లో డిజిటల్ లైబ్రరీలను పెట్టాలి, పల్లెల్లో డిజిటల్ క్లాసుల ఏర్పాటు కోసం కృషి చేయాలి. కానీ అది ఎక్కడా కనిపించలేదు. డిజిటల్ లైబ్రరీ కు కేటాయించిన రూ.750 కోట్లు సొమ్ములు ఏమైయ్యాయో తెలియదు. జగన్ కు భజన చేసి అప్పనంగా బొక్కేసిన సొమ్మంతా మాఫీ కావాల్సిందేనా? ప్రశ్నించినందుకు నాకు నోటీసులు ఇచ్చిన చిన్న వాసుదేవరెడ్డి అంతా కరెక్ట్ గా చేస్తే ఎందుకు పారిపోవాల్సి వచ్చింది?

టీడీపీ నేతలపై నోరు పారేసుకున్న చిన్న వాసుదేవరెడ్డి, దేవేందర్ రెడ్డి, ఇంటూరి రవికిరణ్ లాంటి నేతలను జగన్ రెడ్డి డిజిటల్ కార్పొరేషన్‌ల ద్వారా పోషించారు. దీనికి సహకరించిన అధికారులు, దోచుకున్న నేతలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం.





## 2.70 లక్షల ఇళ్లను మంజూరు చేయండి

- కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వినతి

ఢిల్లీ,మహానాడు:

2024-25 ఆర్థిక సంవత్సరంలో బీఎల్‌సీ మోడల్‌లో తెలంగాణకు 2.70 లక్షల ఇళ్లు మంజూరు చేయాలని కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. నిరుపేదలకు వారి సొంత స్థలాల్లో 25 లక్షల ఇళ్లు నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని కేంద్ర మంత్రి దృష్టికి ముఖ్యమంత్రి తీసుకెళ్లారు.

కేంద్ర మంత్రి ఖట్టర్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం ఆయన నివాసంలో కలిశారు. రాష్ట్రంలో తాము నిర్మించదల్చిన 25 లక్షల ఇళ్లలో 15 లక్షలు ఇళ్లు, పట్టణాభివృద్ధి సంస్థల పరిధిలోకి వస్తాయని, వాటిని లబ్ధిదారు ఆధ్వర్యంలోని వ్యక్తిగత ఇళ్ల నిర్మాణం (బీఎల్‌సీ) పద్ధతిలో నిర్మించనున్నట్లు కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి వివరించారు.

ప్రధానమంత్రి ఆవాస యోజనను (పట్టణ)-పీఎంఏవై (యూ) కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకం తీసుకున్నందున, 2024-25 సంవత్సరానికి పీఎంఏవై (యూ) కింద మంజూరు చేసే ఇంటి నిర్మాణ వ్యయం నిధులు పెంచాలని, రాష్ట్రంలో తాము నిర్మించే ఇళ్లను పీఎంఏవై (యు) మార్గదర్శకాల ప్రకారం నిర్మిస్తామని కేంద్ర మంత్రి ఖట్టర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు.

పీఎంఏవై (యూ) కింద ఇప్పటి వరకు తెలంగాణకు 1,59,372 ఇళ్లు మంజూరు చేసి రూ.2,390.58 కోట్లు గ్రాంటు కింద ప్రకటించారని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. అయితే ఇందులో ఇప్పటి వరకు కేవలం రూ.1,605.70 కోట్లు మాత్రమే విడుదల చేశారని, మిగతా నిధులు విడుదల చేయాలని కేంద్ర మంత్రి ఖట్టర్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు.

స్మార్ట్ సిటీ మిషన్ కింద చేపట్టే పనులు పూర్తి కానుందున మిషన్ కాల పరిమితిని 2025, జూన్ వరకు పొడిగించాలని కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. స్మార్ట్ సిటీ మిషన్ కింద తెలంగాణలో వరంగల్, కరీంనగర్ నగరాల్లో పనులు చేపట్టినట్లు ఆయన కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

మిషన్ కింద వరంగల్‌లో 45 పనులు పూర్తయ్యాయని, రూ.518 కోట్ల వ్యయంతో చేపట్టిన మరో 66 పనులు కొనసాగుతున్నాయని, కరీంనగర్‌లో 25 పనులు పూర్తయ్యాయని, రూ.287 కోట్ల వ్యయంతో చేపట్టిన 22 పనులు కొనసాగుతున్నాయని కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి వివరించారు. స్మార్ట్ సిటీ మిషన్ కాల పరిమితి ఈ ఏడాది జూన్ 30తో ముగుస్తోందని, ప్రజా ప్రయోజనార్ధం పనులు ముగిసే వరకు మిషన్ కాలపరిమితిని మరో ఏడాది పొడిగించాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు.





## శ్రీశైలం హైడల్ జెన్కో నాలుగో యూనిట్ పనులకు టెండర్లు

- రెండు కోట్లు ఖర్చు పెట్టే నిర్ణయం కోసం 60 కోట్లు పోగొట్టుకోవడం అర్థం లేని పని
- స్వీపర్ నుంచి సి ఈ వరకు ఒక కుటుంబం.. అందరం కలిసి సంపద సృష్టిద్దాం
- ఏ సమస్య వచ్చినా వినడానికి ప్రజా ప్రభుత్వం సిద్ధంగా ఉంది పరిష్కరించేందుకు ప్రయత్నం చేస్తుంది
- శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ హైడల్ జెన్కో సమీక్ష సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

శ్రీశైలం,మహానాడు:

షార్ట్ సర్క్యూట్ ప్రమాదంలో మరమ్మతుకు గురైన యూనిట్ 4 పనులకు త్వరితగతిన టెండర్లు పిలవాలని డిప్యూటీ సీఎం , విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు జెన్కో అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ హైడెల్



పవర్ జనరేషన్ ప్రాజెక్టులో పర్యటించి మంత్రి జూపల్లి, ఇంధన శాఖ సిఎండి ఎస్ .ఏ. ఎం.రిజ్వీ తో పాటు స్థానిక ఎమ్మెల్యేలతో కలిసి సమావేశం నిర్వహించారు.

ఒక సీజన్లో మూడు నెలల్లో 60 కోట్ల విలువైన విద్యుత్తును ఇక్కడ ఉత్పత్తి చేస్తాం. రెండు కోట్ల రూపాయల ఖర్చు అయ్యే మరమ్మతు పనుల విషయంలో నిర్ణయం తీసుకోవడంలో జాతీయ మూలంగా 60 కోట్ల విలువైన విద్యుత్తును కోల్పోవడం అర్థం లేని పని అని డిప్యూటీ సీఎం తెలిపారు భట్టి విక్రమార్క అన్నారు. శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ హైడెల్ జెన్కో ప్రాజెక్టు తెలంగాణకు గర్వకారణమైంది అన్నారు.

ప్రపంచవ్యాప్తంగా సాంకేతికంగా ప్రసిద్ధిగాంచిన హిటాచి సంస్థ ఈ ప్రాజెక్టును నిర్మించింది అన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభం పొందే అవకాశం ఈ ప్రాజెక్టులో ఉంది అన్నారు. ఈ ప్రాజెక్టులో చోటు చేసుకున్న 20 20 నాటి దుర్ఘటన అందరికీ బాధాకరమైన సంఘటనగా పేర్కొన్నారు. నాటి షార్ట్ సర్క్యూట్ ప్రమాదం నుంచి యూనిట్‌ని కాపాడే క్రమంలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు నా ప్రగాఢ సాను భూతి, అమరుల ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

బాధిత కుటుంబాలకు ఎప్పుడు ఏం కావాలన్నా ఈ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. మారిన కాలమాన పరిస్థితుల్లో ప్రతి పనికి, అభివృద్ధికి విద్యుత్ అనేది ప్రధాన ఆధారంగా ఉంది అని తెలిపారు. జెన్కో ప్రాజెక్టుకు సంబంధించి ఎంత త్వరగా నిర్ణయాలు తీసుకుంటే అంత మంచిదని, తక్కువ ఖర్చుతో ఎక్కువ ఉత్పత్తి ఇక్కడ సాధించవచ్చు అని తెలిపారు. ఫలితంగా తక్కువ ధరలకే తెలంగాణ ప్రజలకు విద్యుత్తును అందుబాటులోకి తీసుకొచ్చే అవకాశం ఉంటుందన్నారు.

గత ప్రమాదం నుంచి పని ప్రాంతాల్లో భద్రతాపరమైన చర్యలకు సంబంధించి ఏం నేర్చుకున్నారని అధికారులను ప్రశ్నించారు. అంగారక గ్రహంపై రాకెట్ పంపిస్తున్న సమయంలో, గుండు సూది కదిలిన కనిపించే సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులో ఉన్నప్పుడు ప్లాంట్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం, వాటిని అధికారులు కనెక్ట్ చేసుకోవడం వంటివి చేపట్టాలన్నారు. ప్లాంట్‌లోకి వచ్చే ప్రతి మనిషికి చిన్న ఆక్సిజన్ సిలిండర్ తప్పనిసరిగా ఇవ్వాలని సూచించారు. భద్రతా చర్యల విష యంలో నిధులు సమస్య కాదు, మనిషి ప్రాణం విలువైనది, స్వీపర్ నుంచి సీఈ వరకు ఇదే సూత్రం వర్తిస్తుందన్నారు. ప్లాంట్లో భద్రతా చర్యలకు సంబంధించి కమిటీ ఏర్పాటు చేసి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

టెయిల్‌పాండ్ తెగిపోయింది మరమ్మతులు చేయలేదని ఎమ్మెల్యేలు సమావేశంలో దృష్టికి తెచ్చారు, దీనికి సంబంధించి ఎమ్మెల్యేలు ప్రతిపాదిస్తూ లేఖలు ఇస్తే వెంటనే ఆ పనులు చేపడదామని డిప్యూటీ సీఎం అన్నారు. ఇది ప్రజా ప్రభుత్వం, విద్యుత్ శాఖలో స్వీపర్ నుంచి సిఇ వరకు ఒక కుటుంబంలా పనిచేయాలని, అందరం కలిసి సంపాదన సృష్టించి ఆస్తులు పెంచాలని సూచించారు. ఏ సమస్య వచ్చినా వినడానికి ఈ ప్రభుత్వం సిద్ధంగా ఉంది, పరిష్కరించేందుకు ప్రయత్నం చేస్తుందని తెలిపారు.. ఆర్టిజన్ల రెగ్యులరైజేషన్, ఉద్యోగులకు డి మోషన్స్ ఒంటి అంశాలు తన దృష్టికి వచ్చాయని ఈ అంశాలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుందని తెలిపారు. సమావేశంలో ఎమ్మె ల్యేలు వంశీకృష్ణ, మెగా రెడ్డి, కసిరెడ్డి నారాయణ రెడ్డి, రాజేష్ రెడ్డి, పరిణికా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

8

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ | మంగళవారం 25, జూన్ 2024

### పంపుడ్ స్టోరేజ్, సోలార్ పవర్ ప్రాజెక్టులను

# పున సమీక్షించాలి

- రాష్ట్ర ప్రభుత్వానికి సముచిత స్థాయిలో లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకోవాలి
- ఇతర రాష్ట్రాలను ఏ విధానాన్ని అమలు చేస్తున్నారో తెలుసుకొని రాష్ట్రంలోనూ అమలు చేయాలి
- పంపుడ్ స్టోరేజ్ ప్రాజెక్ట్ కోసం వేల ఎకరాలు నిజమే కానీ సోలార్ ప్రాజెక్టు కోసం గత ప్రభుత్వ హయాంలో లక్షల ఎకరాలు కేటాయించారు
- ఆంధ్రజ్యోతి రాసిన కథనాన్ని ఒక శాసన సభ్యుడిగా, బాధ్యత కలిగిన పౌరుడిగా అభినందిస్తున్నాను
- ప్రజోపయోగ సంస్థలకు భూముల కేటాయింపు కోసం ఉమ్మడి రాష్ట్రంలో జీవో జారీ... యదేచ్ఛగా ఉల్లంఘించిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం
- ఇష్టా రీతిలో ఎక్కడపడితే అక్కడ భూముల కేటాయింపులు
- ప్రభుత్వ అవసరాల కోసం ప్రజాధనంతో నిర్మించిన ప్రజా వేదికకు అనుమతులు లేవన్న కారణంగా కూల్చివేసిన సంస్కారి జగన్మోహన్ రెడ్డి
- అణా, బేడలకు అక్రమంగా ప్రభుత్వ భూములను లీజు ఇవ్వడం ఏమిటి?
- ఉండి శాసనసభ్యులు రఘురామకృష్ణంరాజు

**అమరావతి,మహానాడు:**

పంపుడ్ స్టోరేజ్, సోలార్ విద్యుత్ ఉత్పత్తి కోసం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో మంజూరు చేసిన ప్రాజెక్టుల అనుమతులను రాష్ట్ర ప్రభుత్వం పునసమీక్షించాలని ఉండి శాసనసభ్యులు రఘురామకృష్ణం రాజు కోరారు. గత ప్రభుత్వ హయాంలో మంజూరు చేసిన విద్యుత్ ప్రాజెక్టులను వారికే ఇచ్చిన సరేనని, ఓపెన్ టెండర్లను ఆహ్వానించి ఇంకా ఎవరికైనా కేటాయించినా రాష్ట్ర ప్రభుత్వానికి సముచిత స్థాయిలో లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకోవాలన్నారు.

ఈ అంశంపై రాష్ట్ర ప్రభుత్వం ఓపెన్ మైండ్‌తో చర్చ చేపట్టి, ఇతర రాష్ట్రాలలో ఏ విధానాన్ని అవలంబిస్తున్నారో అధ్యయనం చేసి, గరిష్టంగా రాష్ట్ర ప్రభుత్వానికి, ప్రజలకు మేలు జరిగేలా చూడాలని కోరారు. సోమవారం నాడు ఉదయం రఘురామ కృష్ణంరాజు ఆంధ్రజ్యోతి దినపత్రిక మొదటి పేజీలో రాసిన 'జగన్ రాసిచ్చారు... బాబు ఏం చేస్తారు?' అనే శీర్షికతో రాసిన కథనాన్ని అభినందించారు. గత ప్రభుత్వ హయాంలో హైడ్రో, సోలార్ పవర్ ప్రాజెక్టుల పేరిట ఎలా భూపందారాన్ని చేశారో ఈ కథనం ద్వారా సమగ్ర సమాచారాన్ని వెల్లడించారని రఘురామకృష్ణంరాజు తెలిపారు.

ఇదే విషయాన్ని గతంలో తాను ఎన్నోసార్లు రచ్చబండ కార్యక్రమంలో చర్చించడం జరిగిందని గుర్తు చేశారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో హైడ్రో పవర్ ప్రాజెక్టు పేరిట నీటి రిజర్వాయర్లు ఉన్న ప్రాంతంలో ఎత్తైన కొండల పైకి నీటిని ఎక్కించి పిక్ అవర్స్ లో విద్యుత్ ను ఉత్పత్తి చేసి రెండు నుంచి నాలుగు రెట్ల ఎక్కువ సొమ్ము కు విక్రయించుకునే వెసులుబాటును కల్పించారు.. ఉదయం 6 గంటల నుంచి 10 గంటలు వరకు, సాయంత్రం 6 గంటల నుంచి 10 గంటల వరకు పిక్ అవర్ గా పేర్కొంటారని, ఈ సమయంలో విద్యుత్ ఉత్పత్తిని చేసి విక్రయించుకునే విధంగా పంపుడ్ స్టోరేజ్ ప్రాజెక్టులను అనుమతించారన్నారు.

రిజర్వాయర్లు ఉన్నచోట సదరు కంపెనీలకు రిజర్వాయర్లను అప్పగించి ఒక నిర్దిష్టమైన విధానం లేకుండా, ఓపెన్ టెండర్లను పిలవకుండానే కేటాయించారన్నారు. సదరు విద్యుత్ కంపెనీలు ఎంత క్యాపిటల్ కాస్టును ఇన్వెస్ట్ చేస్తున్నాయో చెప్పకుండా, ప్రభుత్వానికి ఎంత ఉచిత కరెంటును ఇస్తారన్నది తెలియకుండానే ప్రాజెక్టులను కేటాయించడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోందన్నారు.. ఒరిస్సాలో థర్మల్ పవర్ ప్రాజెక్ట్ నిర్మించిన కూడా, కొంత పర్సెంట్ విద్యుత్‌ను రాష్ట్ర ప్రభుత్వానికి ఉచితంగా ఇచ్చే విధంగా ఒప్పందాన్ని అక్కడి ప్రభుత్వం కుదుర్చుకుందని రఘురామ కృష్ణంరాజు తెలిపారు.



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌరవ శాసనసభ సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడుని మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించిన ఉండి ఎమ్మెల్యే శ్రీ రఘురామకృష్ణ రాజు

ఏ రాష్ట్ర ప్రభుత్వమైనా తమ భూ వనరులను, ఇతర వనరులను ఉపయోగించుకున్నప్పుడు తనకేమిటని ఆలోచిస్తుంది. కానీ గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వానికి ఏమి వస్తుందని కాకుండా, ప్రభుత్వ పెద్దలు నాకెంత అని ఆలోచించారేమోనని అనిపించే విధంగా ఉందన్నారు. ఈరోజు ఆంధ్రజ్యోతి దిన పత్రికలో ఆరు విద్యుత్ ప్రాజెక్టుల గురించి రాశారన్నారు. ఇందులో ఒక జాతీయ స్థాయి కంపెనీతోపాటు, కొన్ని స్థానిక కంపెనీలకు, ఇంకొక రెండు, మూడు ప్రాజెక్టులు వేరే వారికి ఇచ్చారని గతంలో వారి పేర్లు, వివరాలతో సహా నేను వెల్లడించానని రఘురామకృష్ణం రాజు గుర్తు చేశారు.

ఈరోజు ఆంధ్రజ్యోతి దినపత్రికలో వారి పేర్లను కూడా రాశారని తెలిపారు. వేలాది ఎకరాల భూములను కేటాయించారని ఆంధ్రజ్యోతి దినపత్రికలో రాశారు. కానీ వాస్తవంగా వేలాది ఎకరాలు కాదు. లక్షలాది ఎకరాలను సదరు విద్యుత్ సంస్థలకు కేటాయించారు. ఒక్క పంపుడ్ స్టోరేజ్ కోసం మాత్రమే వేలాది ఎకరాలు అన్నది నిజమే. పంపుడ్ స్టోరేజ్ విద్యుత్ ఉత్పత్తికి అనుబంధంగా సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టులకు లక్షలాది ఎకరాల భూమిని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కేటాయించింది.

భూ వసతి అన్నది పెరిగేది కాదు. దాన్ని ప్రాజెక్టులకు ఇచ్చినప్పుడు, మన రాష్ట్ర ప్రభుత్వానికి సముచిత స్థాయిలో లబ్ధి చేకూర్చేలా ఉండాలి. ఈ విషయాన్ని ప్రభుత్వ పెద్దలు చూడాలి. గతంలో పంపుడ్ స్టోరేజ్ విద్యుత్ ఉత్పత్తి, సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టులకు అడ్డగోలుగా భూములను కేటాయించడాన్ని అప్పటి ప్రతిపక్ష నాయకులు, ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూడా ఖండించారు. ఈ విషయాన్ని కూడా ఆంధ్రజ్యోతి దినపత్రిక తన వార్తా కథనంలో రాసింది.

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ఈరోజు (సోమవారం నాడు) జరగబోయే మంత్రివర్గ సమావేశంలో గత ప్రభుత్వ హయాంలో అడ్డగోలుగా కేటాయించిన పంపుడ్ స్టోరేజ్, సోలార్ విద్యుత్ ప్రాజెక్టులను ఏమి చేస్తారన్నదాని గురించి రాశారని రఘురామ కృష్ణంరాజు తెలిపారు. ఇది కదా జర్నలిజం అంటే... మంచిని ప్రజలు ప్రోత్సహించాలి. గత ప్రభుత్వంలో జరిగిన తప్పును సవరించాల్సిన బాధ్యత ఉందని పేపర్లో రాయడం, ప్రజల కోసం ఈ కథనం వల్ల కావచ్చు, ఒకవేళ ఈ కథనం రాయకపోయినా కచ్చితంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకొని ఉండేదన్నారు. రాష్ట్ర ప్రజలకు మంచి జరగాలన్న ఉద్దేశంతో ఆంధ్రజ్యోతి దినపత్రిక ఉన్నత ఆశయంతో రాసిన కథనానికి ఒక శాసనసభ్యుడిగా, బాధ్యత కలిగిన పౌరుడిగా ఆ సంస్థ యాజమాన్యాన్ని, అధినేత వేమూరి రాధాకృష్ణను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని తెలిపారు.

### గగ్గోలు పెడుతున్న వైకాపా నేతలు

వైకాపా పార్టీ కార్యాలయాలను కూల్చి వేస్తున్నారని ఆ పార్టీ నేతలు గగ్గోలు పెడుతున్నారని రఘురామ కృష్ణంరాజు ఎద్దేవా చేశారు. 2012లో ప్రజోపయోగ సంస్థలకు భూ కేటాయింపు పై ఉమ్మడి రాష్ట్రంలో ఒక జీవో ఇచ్చారని ఆయన గుర్తు చేశారు. ఈ జీవోలో ఎలాంటి ప్రజోపయోగ సంస్థలకు భూ కేటాయింపులు చేయాలో స్పష్టంగా పేర్కొనడం జరిగింది. గతంలో జారీ చేసిన జీవోను జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా ఉల్లంఘించి, జీవోలోని నిబంధనలను తుంగలో తొక్కి అడ్డగోలుగా భూ కేటాయింపులకు పాల్పడింది.

ఆర్టీసీ సంస్థ కు చెందిన భూమిని ఒకవేళ ప్రజోపయోగ సంస్థలకు కేటాయించాలనుకున్నట్లయితే ఆర్టీసీ పాలకమండలి తీర్మానం చేసిన తర్వాత మున్సిపల్ అనుమతులను తీసుకొని ఆ స్థలంలో భవనాన్ని నిర్మించాల్సి ఉంటుందన్నారు. నాలాలు, కొన్ని సెన్సిటివ్ ప్రాంతాలలో భూ కేటాయింపులను చేయడానికి ఏమాత్రం వీలు లేదు. ఎన్నో పరిమితులు ఉన్నాయి. భూ కేటాయింపులు చేసిన తర్వాత ఏ పర్పస్ కోసం అయితే ప్రభుత్వం భూమి ఇచ్చిందో , ఆ పర్పస్ కోసమే దాన్ని వినియోగించాలి. భూమిని ఒక పర్పస్ కోసం కేటాయిస్తే వేరొకరు ఆ స్థలంలో భవన నిర్మాణాన్ని చేపట్టడం అన్యాయం, అక్రమం. అన్యాయంగా, అక్రమంగా భవన నిర్మాణాన్ని చేపట్టినప్పుడు కూల్చివేయడం ప్రభుత్వ బాధ్యత.

ఒకవేళ అటువంటి భవనాలను కూల్చివేయకపోతే ప్రభుత్వానిదే బాధ్యతారహిత్యం అవుతుంది. ప్రభుత్వ అవసరం కోసం ప్రజలు చెల్లించిన పన్నులతో నిర్మించిన ప్రజా వేదికను అనుమతులు లేవన్న కారణంగా కూల్చివేసిన సంస్కారం ఉన్న జగన్మోహన్ రెడ్డి, అక్రమంగా అణా, బేడలకు కోట్ల రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూములను ప్రజా సంక్షేమం కోసం కాకుండా, వ్యక్తిగత పార్టీ ఆఫీసుల కోసం కేటాయించడం అన్నది ఎవరి వ్యక్తిగత లబ్ధి కోసమని రఘురామకృష్ణంరాజు ప్రశ్నించారు.

మా పార్టీ వారు ఏదో ఆఫీసులు కట్టుకుంటే కూల్చి వేస్తున్నారని చెడు రాతలు రాసిన విజ్ఞులైన ప్రజలు అటువంటి చెడు రాతలు నమ్మరని ఆయన తెలిపారు. అక్రమంగా అణా, బేడాలకు ఎవరి పేరు మీదనో లీజు తీసుకొని అసెంబ్లీకొక పార్టీ ఆఫీస్ ఇష్టం వచ్చినట్లు కట్టుకుంటామంటే అటువంటి లీజులను రద్దు చేయాలన్నారు.

అటువంటి అక్రమ కట్టడాలను ప్రభుత్వ, ప్రజా సంక్షేమ కార్యకలాపాల కోసం ఉపయోగపడేలా వాడుకోవాలని సూచించారు. ఒకవేళ నాలా వంటి ప్రాంతంలో భూమిని కేటాయించి భవనాలను నిర్మిస్తే వాటిని కూల్చివేయాలన్నారు. మీరు ఎంత గర్జించినా, గీంకరించిన ఉపయోగం లేదని వైకాపా నేతలను ఉద్దేశించి రఘురామకృష్ణంరాజు అన్నారు.

### ఇంత బేలతనం పనికిరాదు

ఐదేళ్లపాటు ముఖ్యమంత్రిగా పనిచేసిన జగన్ మోహన్ రెడ్డి నన్ను భౌతికంగా నిర్మూలించాలని చూశారంటూ బేలతనంతో మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని రఘురామకృష్ణంరాజు విమర్శించారు. వైకాపా వంటి రాజకీయ పార్టీలు ఉండకూడదని, రాజకీయంగా వాటిని చంపేయాలని ఒకప్పుడు శాసన సభ్యులు, ప్రస్తుతం శాసనసభాధిపతి పేర్కొనగా దాన్ని జగన్మోహన్ రెడ్డి వక్రీకరించి, నన్నే చంపేయమని అన్నారనడం విడ్డూరంగా ఉందన్నారు.

ఐదేళ్లపాటు జగన్మోహన్ రెడ్డి ఎన్నో అరాచకాలు చేశారు.. ఇప్పుడేమో ఎంతో బేలతనంగా మాట్లాడడం చూస్తే ఎబ్బెట్టుగా, జుగుప్సాకరంగా ఉంది. జాలి చూపులు వద్దు అలాగని క్రూరంగా ఉండమని చెప్పడం లేదు. నార్మల్ గా ఉండండని రఘురామ కృష్ణంరాజు హితవు పలికారు. ఇదేమీ రచ్చబండ కార్యక్రమం కాదని, ధైర్యంగా వార్తలు రాసిన ఆంధ్రజ్యోతి పత్రిక యాజమాన్యం ప్రజల మన్నులను పొందాలని వారిని అభినందించడానికి మీడియాతో మాట్లాడుతున్నట్లుగా రఘురామ కృష్ణంరాజు తెలిపారు.



# తెలంగాణ ప్రగతి కోసమే కాంగ్రెస్‌లో చేరా

- రైతులు హాయిగా ఉండాలంటే రేవంత్‌తోనే సాధ్యం
- రాహుల్‌ను కలసిన అనంతరం మీడియాతో మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి

**న్యూఢిల్లీ,మహానాడు:**

"కొట్లాడి సాధించుకున్న తెలంగాణ అభివృద్ధి సాధించాలంటే అది కాంగ్రెస్‌తోనే సాధ్యమవుతుందని భావించా. అందుకే రేవంత్ సారథ్యంలో కాంగ్రెస్‌లో చేరా. రైతులు, పేదలు హాయిగా ఉండాలంటే అది సీఎం రేవంత్‌తోనే సాధ్యమని ప్రజలు గ్రహించారు కంటే కాంగ్రెస్‌కు మెజారిటీ ఇచ్చారు. ప్రజాతీర్పు, రాష్ట్రాభివృద్ధి కోసమే నేను కాంగ్రెస్‌లో చేరాన"ని, తెలంగాణ మాజీ స్పీకర్, సీనియర్ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్కికార్జున ఖర్గే, యువనేత రాహుల్‌గాంధీని కలసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.

మీడియాతో పోచారం ఏమన్నారంటే.. తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గత ఆరు నెలలుగా జరుగుతున్న ప్రభుత్వ పనితీరు, పరిపాలన, అంకితభావంను సీనియర్ నాయకునిగా, శాసనసభ్యునిగా గమనించాను. రాష్ట్ర ప్రగతి జరగాలన్నా, పేదల కష్టాలు తీరాలన్నా, రైతులు హాయిగా ఉండాలన్నా రేవంత్ రెడ్డిని బలపరచాలనే ఉద్యేశంతో వారి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీలో చేరాను.

నాతో పాటుగా నా కుమారుడు, మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి, మా బాన్సువాడ నియోజక వర్గంలోని ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులందరం కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరాం. ఈరోజు కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, అగ్రనేత రాహుల్ గాంధీని కూడా కలవడం జరిగింది. రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాలలో మరింతగా అభివృద్ధి చెందుతుందని ఆశిస్తున్నాను. మంచి ఫలితాలు వస్తాయి. రేవంత్ రెడ్డి సమర్థవంతమైన ముఖ్యమంత్రిగా పేరు తెచ్చుకుంటున్నారు. నేను రేవంత్ రెడ్డి ని మనఃస్ఫూర్తిగా అభినందిస్తున్నాను.


అందరం కూడా రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని బలపరచాలి. నేను ఏడు సార్లు శాసనసభ్యునిగా విజయం సాదించాను. 1977లో నా రాజకీయ జీవితం కాంగ్రెస్ పార్టీతోనే మొదలైంది.

తరువాత టిడిపి, టిఆర్ యస్ లలో పనిచేశాను. ఇప్పుడు రేవంత్ రెడ్డి నాయకత్వంలో తిరిగి కాంగ్రెస్ లోకి వచ్చాను. నా రాజకీయ ప్రస్థానం ఎక్కడ మొదలైందో తిరిగి ముగింపు అక్కడికే వచ్చింది.

# సీఎంను కలిసిన పల్నాడు ఎమ్మెల్యేలు

**అమరావతి,మహానాడు:**

సచివాలయంలో సీఎం చంద్రబాబును జిల్లా ఎమ్మెల్యేలు జీవి ఆంజనేయులు, ప్రత్తిపాటి పుల్లారావు, యరపతినేని శ్రీనివాసరావు, డా. చదలవాడ అరవింద్ బాబు, జూలకంటి బ్రహ్మారెడ్డి, భాష్యం ప్రవీణ్ మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లాలో నెలకొన్న పరిస్థితులు, చేయాల్సిన అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా జిల్లా మొత్తాన్ని టిడిపి క్లీన్ స్వీప్ చేసిందని, ఇకపై రాజకీయ కక్షలు హత్యలకు తావులేని జిల్లాను చూపిస్తామన్నారు. ఈ సందర్భంగా అద్భుతమైన విజయాన్ని పార్టీకి అందించినందుకు సీఎం చంద్రబాబు నాయుడు వారిని అభినందించారు. వివాదాలకు



దూరంగా.. ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వ ప్రతిష్టను పెంచాలని సూచించారు.

# మహబూబ్ నగర్, రంగారెడ్డి జిల్లాలకు గత మార్చి నుంచి జీరో విద్యుత్ బిల్లు అమలు

- కరెంట్ షాక్‌తో మరణించిన వారికి సంబంధించి విధాన నిర్ణయం తీసుకుంటాం
- సబ్ స్టేషన్‌ల స్థాయిలో కమిటీలు వేసి విద్యుత్ సమస్యలు పరిష్కరిస్తాం
- నాగర్ కర్నూల్‌లో విద్యుత్ శాఖ అధికారుల సమీక్ష సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

**నాగర్ కర్నూల్,మహానాడు:**

ఎన్నికల కోడ్ మూలంగా ఉమ్మడి మహబూబ్ నగర్, రంగారెడ్డి జిల్లా వాసులు 2500 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగించుకుంటే జీరో బిల్లు సౌకర్యాన్ని పొందలేకపోయారు, ప్రస్తుతం ఎన్నికల కోడ్ ముగిసింది ఆ రెండు ఉమ్మడి జిల్లాల వాసులకు గత మార్చి నుంచే జీరో విద్యుత్ బిల్లు అమలు చేస్తాం అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు.

సోమవారం ఆయన నాగర్ కర్నూల్ జిల్లా మన్ననూరులో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కు చెందిన ఐదు జిల్లాల ట్రాన్స్కో ఎస్సీలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎన్నికల కోడ్ మూలంగా



పొందలేకపోయిన జీరో బిల్లును మార్చి నుంచి అమలు చేస్తాం రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల వారి మాదిరిగానే లబ్ధి చేకూరుస్తామని డిప్యూటీ సీఎం భరోసా ఇచ్చారు. ఇప్పటికే 200 యూనిట్ల లోపు విద్యుత్ సరఫరా వినియోగించుకొని కరెంటు బిల్లు చెల్లించి ఉంటే వారి నగదు మొత్తాన్ని అకౌంట్లో ఉంచుతాం.

ఎప్పుడైనా 200 యూనిట్లకు మించి వాడుకున్న సమయంలో వారి అకౌంట్లో ఉన్న నగదును వినియోగించుకుంటామని తెలిపారు. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం ఎక్కువగా విద్యుత్తు సరఫరా చేసాం, గాలి, వాన అన్నిటినీ ఎదుర్కొని మీరు సేవలందిస్తున్నారు అయినా విద్యుత్ శాఖ పై కొద్ది మంది దుష్ప్రచారం చేస్తున్నారు అని డిప్యూటీ సీఎం తెలిపారు. దీనికి వెనుక గ్రామస్థాయిలో రాజకీయ కారణాలు ఒక అంశం కాగా, విద్యుత్ శాఖలోని కింది స్తాయి సిబ్బంది ఆ ప్రచారాలకు ఊ తమిస్తున్నారని తెలిపారు.

ఈ విషయాలను గమనంలో పెట్టుకొని ఎప్పటికప్పుడు దుష్ప్రచారాలను ఖండించాలని ట్రాన్స్కో ఉన్నతాధికారులకు సూచించారు. ప్రజలకు జవాబుదారీగా పని చేయాలి, నిబద్ధతతో ప్రజలకు ఏం చేస్తున్నామో వివరించాలని తెలిపారు. విద్యుత్ శాఖ అధికారులు సిబ్బంది సమస్యలు సైతం మీరు ఎందుకు మేము సిద్ధంగా ఉన్నామని



తెలిపారు. రాష్ట్ర జిడిపి పెంచడంలో విద్యుత్ శాఖది అత్యంత ప్రాధాన్య పాత్ర అని తెలిపారు.

విద్యుత్ శాఖ సిబ్బంది ఎంత బాగా పనిచేస్తే రాష్ట్రంలో అంత బాగా ఉత్పత్తి పెరుగుతుంది, ఖజానాకు ఆదాయం సమకూరుతుందని వివరించారు. గ్రామస్థాయిలో జరిగే దుష్ప్రచారాలను సిబ్బంది ఖండించాలి, సిబ్బందికి మేము అండగా ఉంటాం సమిష్టి బాధ్యతతో పని చేద్దాం విద్యుత్ శాఖ సేవలు రాష్ట్ర ప్రజలకు అత్యంత అవసరమని తెలిపారు. వ్యవసాయం, పారిశ్రామిక, సేవా రంగం అన్నింటికీ జీవనాధారం విద్యుత్ అని తెలిపారు.

సిబ్బంది నిబద్ధతతో పని చేయాలి, ప్రతి విషయాన్ని లోతుగా పరిశీలన చేస్తాను, చెడును తొలగించేందుకు వెనకాడను అని తెలిపారు. కరెంట్ షాక్‌తో మరణించిన వారికి పరిహారం అందించడంలో విద్యుత్ శాఖ విఫలం అవుతుందని వినిపిస్తోంది, త్వరలో దీనిపై విధానపరమైన నిర్ణయం తీసుకుంటామని డిప్యూటీ సీఎం తెలిపారు. విద్యుత్ వైర్లు, స్తంభాలు వంగిపోయీ ఉన్నట్టు ఫిర్యాదులు వస్తున్నాయి దీనిపై రాష్ట్ర వ్యాప్తంగా త్వరలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించే ఆలోచనలో ఉన్నట్టు తెలిపారు. విద్యుత్ అధికారులకు ఎమ్మెల్యేలు ఫోన్ చేసి సమస్య చెప్పినప్పుడు అధికారులు వెంటనే స్పందించాలి, ఎమ్మెల్యేలు తెలిపిన సమస్య ఎంతవరకు పరిష్కరించారు వారికి తిరిగి సమాధానం ఇవ్వాలని డిప్యూటీ సీఎం విద్యుత్ అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో విద్యుత్ సమస్యకు సంబంధించి ae, de, se స్పందించ లేదని బాధపడవద్దు 108 మాదిరిగా ఎవరికి, ఏ ప్రాంతంలో వారికైనా విద్యుత్ సమస్య వచ్చినప్పుడు 1912 నెంబర్ కు ఫోన్ చేయాలని కోరారు. కాల్ సెంటర్‌కు వచ్చిన సమస్యను విద్యుత్ అధికారులు వెంటనే పరిష్కరిస్తారని తెలిపారు. క్షేత్రస్థాయిలో విద్యుత్ సమస్యలు పరిష్కరించేందుకు సబ్‌స్టేషన్‌ల పరిధిలో కమిటీలు ఏర్పాటు చేసే ఆలోచనలో ఉన్నట్టు తెలిపారు. రాష్ట్ర భవిష్యత్తుకు విద్యుత్ శాఖ జీవనాడి లాంటిదని తెలిపారు.

సమీక్ష సమావేశంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, ఇంధన శాఖ సీఎం డి SMA JÇ, TGSPDCL సిఎండి ముషారాఫ్ అలీ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు శ్రీహరి, వంశీకృష్ణ, కసిరెడ్డి నారాయణ రెడ్డి, కూచుకుల్ల రాజేష్, పర్ణిక రెడ్డి, మెగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ | మంగళవారం 25, జూన్ 2024

# కాశీ విశ్వనాథ ఆలయాన్ని సందర్శించిన నీతా అంబానీ



వారణాసి:
రిలయన్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు, బిలియనీర్ ముఖేష్ అంబానీ భార్య నీతా అంబానీ సోమవారం వారణాసిలోని కాశీ విశ్వనాథ ఆలయాన్ని సందర్శించారు. తన కుమారుడు అనంత్ అంబానీ, రాధిక మర్చంట్‌ల వివాహానికి ఆశీస్సులు పొందేందుకు ఆలయానికి వచ్చినట్లు ఆమె తెలిపారు. బాబా విశ్వనాథ్ ఆశీస్సులు కోరిన తర్వాత.. నీతా అంబానీ గంగా హారతిలో పాల్గొన్నారు. రాధిక మర్చంట్‌తో అనంత్ అంబానీ వివాహం జూలై 12న జరుగనుంది

## సీఎం అంటే కరెక్టింగ్ మాస్టర్

- కటింగ్ మాస్టర్ కాదు
- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



హైదరాబాద్, మహానాడు:
బీఆర్ఎస్ నాయకులు వాఖ్యానించినట్టు సీఎం అంటే కటింగ్ మాస్టర్ కాదు, కరెక్టింగ్ మాస్టర్. మా ప్రభుత్వంలో నిరుపేదలకు మరియు అర్హు లకే సంక్షేమ పథకాలు. దుబారాకు దూరంగా పథకాల అమలు. కష్టాల్లో ఉన్న రైతాంగానికి భరోసా ఇచ్చి వారి పురోగతికి తోడ్పడటమే కాంగ్రెస్ ప్రభుత్వ బాధ్యత. సంక్షేమ పథకాలు అమలు మరియు రాష్ట్ర అభివృద్ధి రెండు ఈ ప్రభుత్వ ప్రాథమిక సూత్రాలు. రైతు భరోసా అలస్యం చేయడానికి కాదు ఆదర్శం చేయడానికే కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు.

## జన్మభూమి ఎక్స్‌ప్రెస్ పునరుద్ధరణ

- ఆధునికీకరణ పనుల కారణంగా జూన్ 23 నుంచి ఆగస్టు 11 వరకు పలు రైళ్లను ఇటీవల రద్దు



విజయవాడ,మహానాడు:
విజయవాడ డివిజన్‌లో ఆధునికీకరణ పనుల కారణంగా రద్దు చేసిన రైళ్లలో కొన్నింటిని దక్షిణ మధ్య రైల్వే పునరుద్ధరించింది. జన్మభూమి, విజయవాడ-కాకినాడ పోర్ట్ రైళ్లను ప్రయాణికులకు మళ్లీ అందుబాటులోకి తీసుకొచ్చింది. నిడదవోలు-కడియం మధ్య ఆధునికీకరణ పనుల కారణంగా జూన్ 23 నుంచి ఆగస్టు 11 వరకు పలు రైళ్లను ఇటీవల రద్దు చేసిన సంగతి తెలిసిందే. ప్రయాణికుల నుంచి ఆందోళన వ్యక్త మైంది. దీంతో జన్మభూమిని యథావిధిగా నడపనున్నట్లు ప్రకటించింది..

## ఇక.. అది కేరళం

- రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం
- కేరళ కాదు కేరళం
- ఆమోదం కోసం త్వరలో కేంద్రానికి
- ఆగస్టులో కూడా ఇదే తరహా తీర్మానం




కేరళ,మహానాడు:
కేరళ రాష్ట్ర పేరును కేరళంగా మార్చాలని కోరుతూ ఇవాళ ఆ రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఆ రాష్ట్ర సీఎం పినరయి విజయన్ ఆ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ప్రతిపక్షాలతో పాటు అందరూ ఏకపక్షంగా ఆ తీర్మానాన్ని ఆమోదించారు. పేరు మార్పునకు చెందిన తీర్మానాన్ని ఆమోదం కోసం త్వరలో కేంద్రానికి పంపనున్నారు. గత ఏడాది ఆగస్టులో కూడా ఇదే తరహా తీర్మానం చేసి కేంద్రానికి పంపినట్లు రాష్ట్ర ప్రభుత్వం గుర్తు చేసింది.

## 26వ తేదీ నుంచి పవన్ కళ్యాణ్ వారాహి అమ్మవారి దీక్ష

అమరావతి,మహానాడు:
రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఈ నెల 26వ తేదీ నుంచి వారాహి అమ్మవారి దీక్ష చేపట్టనున్నారు. 11 రోజులపాటు దీక్ష చేస్తారు. ఇందులో భాగంగా పాలు, పండ్లు, ద్రవాహారం తీసుకుంటారు. గత ఏడాది జూన్ మాసంలో పవన్ కళ్యాణ్ వారాహి విజయ యాత్ర చేపట్టారు. ఆ యాత్ర సందర్భంలోనూ వారాహి అమ్మవారికి పూజలు నిర్వహించి దీక్ష చేపట్టారు.

## రాజ భవనాల నిర్మాణం వెనక క్విడ్ ప్రో కో

- దేవినేని ఉమ



అమరావతి,మహానాడు:
ఐదేళ్ల పాలనలో జగన్ ఆంధ్రప్రదేశ్‌లోని విలువైన భూములను కొట్టేశాడని, వేల కోట్ల విలువైన భూములను కాజేశాడని టీడీపీ నేత దేవినేని ఉమ ఆరోపించారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని రాష్ట్రాన్ని దోచేశాడని మండిపడ్డారు. ఖరీదైన ప్రాంతాలలో వైసీపీ కార్యాలయాలకు, అస్మదీ యులకు భూములు కేటాయించారని విమర్శించారు. చివరకు ప్రజా ప్రయోజన కార్యక్రమాల కోసం కేటాయించిన భూములనూ వదల్లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ స్థలాల్లో భారీ రాజభవనాల నిర్మాణం వెనక క్విడ్ ప్రో కో జరిగిందని ఆరోపించారు.

ఈ కేటాయింపులు కానీ, నిర్మాణాలకు సంబంధించిన వివరాలు కానీ రికార్డుల్లో ఎక్కడా కనిపించవని చెప్పారు. లెక్కల్లో చూపకుండా అందినకాడికి దండుకున్నారని మండిపడ్డారు. ఐదేళ్లలో జగన్ చేసిన ఈ భూ పందేరంపై సమగ్ర విచారణ జరిపి, చర్యలు తీసుకుని రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను కాపాడాలని ప్రభుత్వానికి దేవినేని ఉమ విజ్ఞప్తి చేశారు.

# మానవత్వం ఉన్న ప్రతి ఒక్కరూ తలదించుకునే అంశం

- నిందితులను ఇప్పటికే రిమాండ్ చేశారు.. పూర్తి సమాచారం సేకరించి కఠిన చర్యలు తీసుకుంటాం
- ఈశ్వరమ్మ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల సహకారం అందిస్తుంది, ఆదుకుంటుంది
- మంత్రి జూపల్లితో కలిసి నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న నాగర్ కర్నూల్ జిల్లా కు చెందిన ఈశ్వరమ్మను, కుటుంబ సభ్యులను పరామర్శించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

నాగర్ కర్నూల్,మహానాడు:
నాగర్ కర్నూలు జిల్లా, కొల్లాపూర్ మండలం, మొలచింతలపల్లికి చెందిన చెంచు గిరిజన మహిళ ఈశ్వరమ్మ పై జరిగిన అత్యాచారం ఘటన అమాన వీ యమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు.

సోమవారం ఉదయం నిమ్స్ హాస్పిటల్‌లో బాధితురాలు ఈశ్వరమ్మను కుటుంబ సభ్యులను పరామర్శించిన అనంతరం ఆయన స్థానికంగా మంత్రి జూపల్లి తో కలిసి మీడియాతో మాట్లాడారు. మానవత్వం ఉన్న ప్రతి ఒక్కరు తలదించుకునే ఘటన ఇది అని పేర్కొన్నారు. యావత్ సమాజం తీవ్రంగా ఖండించాల్సిన అంశం ఇది అన్నారు. ఘటన సమాచారం తెలిసిన వెంటనే మంత్రి జూపల్లి కృష్ణారావు బాధితురాలను నాగర్ కర్నూల్ ఆసుపత్రికి




తరలించి చికిత్స చేయించారని, మెరుగైన చికిత్స కోసం నిమ్స్ ఆస్పత్రికి సైతం తరలించారని వివరించారు.

ఘటన విషయాన్ని మంత్రి జూపల్లి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారని తెలిపారు. ఎంత ఖర్చైనా పర్వాలేదు ఈశ్వరమ్మ తిరిగి పూర్తిగా ఆరోగ్యంతో కోలుకునే వరకు ఉచితంగా ప్రభుత్వం వైద్య సహాయం అందిస్తుందని డిప్యూటీ సీఎం తెలిపారు. ఇల్లు లేని పక్షంలో ఇందిరమ్మ ఇల్లు, ఇద్దరు పిల్లలను ఆశ్రమ పాఠశాలలో వారు ఎంత వరకు చదువుకుంటాం అంటే అంతవరకు చదివిస్తాం, సాగుకు వ్యవసాయ భూమి కేటాయించడం వంటి అన్ని చర్యలు ప్రభుత్వపరంగా చేపడతామన్నారు.

ఈశ్వరమ్మ ఘటనలో సమీప బంధువులైన బావ, అక్క తోబాటు బయట ఒకరు ఇద్దరు ఉన్నట్టు సమాచారం ఉందని తెలిపారు. నిందితులను ఇప్పటికే రిమాండ్ కు తరలించారని, ఈ ఘటనలో పూర్తి సమాచారం సేకరించి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు తెలిపారు. రాష్ట్రంలో మరోసారి ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా బాధ్యులపై కఠిన చర్యలకు ఆదేశించినట్లు తెలిపారు.

మీడియా సమావేశానికి ముందు ఆసుపత్రిలో ఈశ్వరమ్మతో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. ప్రస్తుతం అందుతున్న వైద్య సహాయం గురించి డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన చికిత్స అందించాలని, పూర్తి ఆరోగ్యంగా కోలుకున్న తర్వాతే డిశ్చార్జ్ చేయాలని వైద్య అధికారులను కోరారు.





# తెలుగు ప్రజల జీవితాల్లో వెలుగులు నిండాలి

- శ్రీశైల మల్లికార్జున, భ్రమరాంబిక అమ్మవారి ఆశీస్సులు మెండుగా ఆశించాను
- శ్రీశైలం హైడల్ ద్వారా పెద్ద ఎత్తున విద్యుత్ ఉత్పత్తికి సమీక్ష
- తెలంగాణలో రెప్పపాటు కూడా కరెంటు కోతలు లేవు
- శ్రీశైలంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

శ్రీశైలం:
ప్రపంచంలో తెలుగువారు ఎక్కడ ఉన్న వారి అందరి జీవితాల్లో వెలుగులు నిండాలని, శ్రీశైల మల్లికార్జున, భ్రమరాంబిక అమ్మవారి ఆశీస్సులు మెండుగా ఉండాలని ఆశించినట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. సోమవారం ఆయన కుటుంబ సభ్యుల తో పాటు, మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యేలు వంశీకృష్ణ, రాజేష్, మెగా రెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డి, ఎన్నం శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి శ్రీశైల మల్లికార్జున దర్శనం చేసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. ఇరు రాష్ట్రాల ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలి, ఋతు పవనాలు బలంగా వీచాలని, పంటలు సమృద్ధిగా పండాలని ఆ దేవుని ప్రార్థించాను అని తెలిపారు. కరువు కాటకాలు అనేవి లేకుండా అందరి జీవితాల్లో వెలుగులు నిండాలని, ప్రపంచంలో తెలుగువారు ఎక్కడ ఉన్నా ఈ ప్రాంత అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు.

ఋతుపవనాలు రాకముందే శ్రీశైలం హైడల్ ప్రాజెక్టును సమీక్షించి తద్వారా పెద్ద ఎత్తున విద్యుత్ ఉత్పత్తికి కావాల్సిన చర్యలు చేపట్టడమే తన పర్యటన ఉద్దేశం అన్నారు. నాటి కాంగ్రెస్ పెద్దలు ముందుచూపుతో నిర్మించిన బహుళార్థక సార్థక ప్రాజెక్టుతో మన జీవితాల్లో వెలుగులు నిండాయి. అమర జీవులకు నివాళులు అన్నారు.

శ్రీశైలం హైడల్ ప్రాజెక్టు ద్వారా అత్యధిక స్థాయిలో విద్యుత్తు ఉత్పత్తికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రెప్పపాటు కూడా కరెంటు కోతలు లేవు, 2029-30 వరకు కావలసిన విద్యుత్తు తెలంగాణ రాష్ట్రంలో అందుబాటులో ఉందని ఆయన తెలిపారు.

## పార్లమెంట్‌లో ఎంపిగా ప్రమాణ స్వీకారం చేసిన కేశినేని చిన్ని

ఢిల్లీ:
పార్లమెంట్ లోక్ సభలో సోమవారం విజయవాడ పార్లమెంట్ సభ్యుడిగా కేశినేని శివనాథ్ (చిన్ని) ప్రమాణ స్వీకారం చేశారు. విజయవాడ ఎంపిగా కేశినేని శివనాథ్ (చిన్ని)తో ప్రొటెం స్పీకర్ భర్తృహరి మహతాబ్ ప్రమాణం చేయించారు. తన ప్రమాణాన్ని కేశినేని శివనాథ్ అను నేను అంటూ తెలుగులో చేశారు. తన పేరు పిలవగానే కేశినేని శివనాథ్ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, హోం మంత్రి అమిత్ షాతో పాటు సభలోని సభ్యులం దరికీ నమస్కరిస్తూ పోడియం దగ్గరకు వెళ్లారు.




కేశినేని శివనాథ్ విజయవాడ పార్లమెంట్ స్థానానికి 13వ పార్లమెంట్ సభ్యుడిగా 2 లక్షల 82 వేల 85 ఓట్ల భారీ మెజార్టీతో విజయాన్ని సాధించటం జరిగింది. భారీ మెజార్టీ సాధించిన తొలి ఎంపిగా విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గంలో చరిత్ర సృష్టించారు.

కేశినేని శివనాథ్‌కి విజయవాడ తూర్పు నియోజకవర్గంలో 1,20,714 ఓట్లు, విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో 1,29,278 ఓట్లు, విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో 1,08,529 ఓట్లు, మైలవరం నియోజకవర్గంలో 1,35,194 ఓట్లు, నందిగామ నియోజకవర్గంలో 98,372 ఓట్లు, జగ్గయ్య పేటలో 95,232 ఓట్లు, తిరువూరునియోజకవర్గంలో 97, 403 ఓట్లు రాగా, పోస్టల్ బ్యాలెట్ రూపంలో 9, 432 ఓట్లు రావటం జరిగింది. మొత్తంగా 7 లక్షల 94 వేల 154 ఓట్లు పోల్ అయ్యాయి.

ఎన్టీఆర్ జిల్లాలో కేశినేని శివనాథ్ (చిన్ని) ప్రమాణ స్వీకారాన్నిలైవ్ లో చూసి ప్రజలతో పాటు ఎన్డీయే నాయకులు, కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేశారు.





Brahmani Nara
@brahmaninara

అంతా పల్లెల్లో నుండి అమెరికా వెళితే, అక్కడ చదివి పల్లె గడపల వద్దకు వచ్చి, సిమెంట్ రోడ్లతో, ఎల్ఇడి వెలుగులతో వాటి రూపురేఖలు మార్చేశావ్. పనిలో పడి విమర్శలను పట్టించుకోకుండా అవార్డుల పంట పండించావు. నీ వ్యక్తిత్వహననం చేసిన వారు అవాక్కయ్యేలా వాళ్ళకు నువ్వేంటో తెలియజేశావు. సవాళ్లతో కూడిన శాఖలను సాహసంతో తీసుకొన్నావు. నీ సమర్థతతో నేటితరం, భావితరం భాగ్యరేఖలు నువ్వు మార్చగలవనే నమ్మకం నాకుంది. కుటుంబపరంగా ఎల్లవేళలా మీకు మా సహకారం ఉంటుంది. కంగ్రాట్స్ డియర్ @naralokesh

Translate post



## కంగ్రాట్స్ డియర్ నారా లోకేశ్..

- భావితరం భాగ్యరేఖలు నువ్వు మార్చగలవనే నమ్మకం నాకుంది
- ఎల్లవేళలా మీకు మా సహకారం ఉంటుంది
- లోకేశ్‌పై నారా బ్రాహ్మణి ఆసక్తికర ట్వీట్

అమరావతి,మహానాడు:
ఏపీ ఐటీ, విద్య, ఆర్టీజీ శాఖల మంత్రిగా నారా లోకేశ్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన అర్ధాంగి నారా బ్రాహ్మణి ఆసక్తికర ట్వీట్ చేశారు. "అంతా పల్లెల్లో నుండి అమెరికా వెళితే, అక్కడ చదివి పల్లె గడపల వద్దకు వచ్చి, సిమెంట్ రోడ్లతో, ఎల్ఈడీ వెలుగులతో వాటి రూపురేఖలు మార్చేశావ్. పనిలో పడి విమర్శలను పట్టించుకోకుండా అవార్డుల పంట పండించావు. నీ వ్యక్తిత్వహననం చేసిన వారు అవాక్కయ్యేలా వాళ్లకు నువ్వేంటో తెలియజేశావు.సవాళ్లతో కూడిన శాఖలను సాహసంతో తీసుకొన్నావు. నీ సమర్థతతో నేటితరం, భావితరం భాగ్యరేఖలు నువ్వు మార్చగలవనే నమ్మకం నాకుంది. కుటుంబపరంగా ఎల్లవేళలా మీకు మా సహకారం ఉంటుంది. కంగ్రాట్స్ డియర్ నారా లోకేశ్" అంటూ ఆమె ట్వీట్ చేశారు.


జనం గుండె చప్పుడు

# మహానాడు


www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 25, జూన్ 2024

























వెలగపూడి సచివాలయంలోని మొదటి బ్లాక్‌లో సీఎం నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన కేబినెట్ భేటీ



జనం గుండె చప్పుడు

# మహానాడు


www.mahanaadu.com

11

డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 25, జూన్ 2024




ఏపీ సచివాలయంలో రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన నారా లోకేష్‌ని కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన తాడికొండ శాసన సభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్



విశాఖకు చెందిన క్రికెటర్ నితీశ్ కుమార్ రెడ్డికి టీమిండియాలో స్థానం. జింబాబ్వేతో జరగనున్న టోర్నీకి ఎంపిక.



రాజ్యసభలో బి.ఆర్.ఎస్. పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్‌గా తనను ఎంపిక చేసిన నేపథ్యంలో పార్టీ అధినేత కేసీఆర్‌ని సోమవారం ఎర్రవెల్లిలోని వారి నివాసంలో కలిసి ధన్యవాదాలు తెలిపిన ఎంపీ వద్దిరాజు రవిచంద్ర.





ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ని విజయవాడలోని క్యాంపు కార్యాలయంలో కలసి శుభాకాంక్షలు తెలిపిన విజయవాడ పోలీస్ సిటీ కమిషనర్ పి.హెచ్.డి.రామకృష్ణ , డీసీపీ ఆదిరాజ్ రాణా..



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌తో విజయవాడలోని క్యాంపు కార్యాలయంలో భేటీ అయిన రాష్ట్ర హెూమ్ శాఖ మంత్రి వంగలపూడి అనిత



ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో మైన్స్ జియాలజీ & ఎక్సైజ్ శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన కొల్లు రవీంద్రని గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావుతో కలిసి అభినందించి శుభాకాంక్షలు తెలిపిన ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ మంత్రి నెట్టెం రఘురామ్





మన్ననూరు దర్గా వద్ద డిప్యూటీ సీఎం ప్రార్థనలు

## కష్టపడ్డ వారికి తగిన ఫలితం ఉంటుంది : చంద్రబాబు

**విజయవాడ, మహానాడు:**

రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన చంద్రబాబు నాయుడుని గుంటూరు నగర అధ్యక్షులు డేగల ప్రభాకర్ సోమవారం సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. గుంటూరు అర్బన్ జిల్లాలో పార్టీ గెలుపు కోసం కృషి చేసిన డేగల ప్రభాకర్ చంద్రబాబు అభినందించారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పార్టీ గెలుపు కోసం పనిచేసిన వారిని పార్టీ ఎల్లప్పుడూ గుర్తు పెట్టుకుంటుందని చంద్రబాబు పేర్కొన్నారు. రానున్న రోజుల్లో తగిన ప్రతిఫలం ఉంటుందని ప్రభాకర్‌కు చంద్రబాబు తెలిపారు.







## దర్శిలో ఇంటర్నేషనల్ డ్రైవింగ్ స్కూల్ మరియు రీసెర్చ్ సెంటర్ పరిశీలించిన తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి నేత డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

**దర్శి,మహానాడు:**

సోమవారం సాయంత్రం ఇంటర్నేషనల్ డ్రైవింగ్ స్కూల్ పనులు తిరిగి పునర్ ప్రారంభించుటకు ప్రస్తుతం ఉన్న డ్రైవింగ్ స్కూల్‌ని పరిశీలించిన డా. గొట్టిపాటి లక్ష్మీ R&B DE నాగార్జున JE మంజూష, JE స్రవంతి , దర్శి RTO రవి, దర్శి నగరపంచాయితీ చైర్మన్ నారపుశెట్టి. పిచ్చయ్య ఉన్నారు.

డా. లక్ష్మీ గారు మాట్లాడుతూ..

వైసిపి విధ్వంసకాండకు దర్శి డ్రైవింగ్ స్కూల్ ఒక నిదర్శనం తెలుగుదేశం జనసేన బిజెపి కూటమినేత డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి విధ్వంసాన్ని అధికమిస్తూ అభివృద్ధివైపు మన ప్రజా ప్రభుత్వం అడుగులు వేస్తుంది అనడానికి నిదర్శనమే మన దర్శి డ్రైవింగ్ స్కూలుకు ప్రభుత్వం ఏర్పడ్డ వెంటనే నిధుల మంజూరు అని స్పష్టమవుతుంది విజన్ ఉన్న నేత ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం మాట నిలుపుకునే ప్రజానాయకుడు ముఖ్యమంత్రిగా ఎన్నికైతే ప్రజలకు ఇలానే మేలు జరుగుతుందని అర్థం చేసుకోవాలి మన ప్రియతమా ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వంలో తొలి అభివృద్ధి సంతకం దర్శిలో అభివృద్ధికి మార్గదర్శకం కావడం నాకెంతో ఆనందంగా ఉంది ఆనాడు తెలుగుదేశం ప్రభుత్వంలో చంద్రబాబునాయుడు 2016లో 20 ఎకరాల భూమిని శివాజీ నగర్‌లో కేటాయించి దక్షిణ భారతదేశంలో అతిపెద్ద ఇంటర్నేషనల్ డ్రైవింగ్ శిక్షణ కేంద్రం మరియు రీసెర్చ్ సెంటర్‌ను ప్రారంభించారు. కొంత పనులు కూడా జరిగాయి ఆ తరువాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఈ డ్రైవింగ్ స్కూలు పట్ల నిర్లక్ష్యం వహించారు పట్టించుకోలేదు గాలికి వదిలేశారు అంటే దర్శి ప్రజల అభివృద్ధి వారికి పట్టదని ఈ డ్రైవింగ్ స్కూలు శిలాఫలకాల విధ్వంసం చూస్తే అర్థమవుతుంది. అందుకే మన ప్రజా ప్రభుత్వం ఏర్పడగానే ఆనాడు ఎన్నికల ప్రచార సభలో నేను దరిశి ప్రజల పక్షాన బాబుని అనేక సమస్యలను పరిష్కరించాలని కోరడం జరిగింది అందులో దర్శిలో నిరుద్యోగ సమస్యకు పరిష్కారం చూపే అతిపెద్ద ఇంటర్నేషనల్ డ్రైవింగ్ స్కూల్ పనులు తిరిగి పునర్ ప్రారంభించి ఉపాధి కల్పించాలని కోరడం జరిగింది. మన ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబునాయుడు ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం ఏర్పడిన వెంటనే దర్శి ప్రజల సమస్యను తన సమస్యగా భావించి 18.5 కోట్లు విడుదల చేస్తున్నట్లు సంబంధిత రవాణా శాఖ మంత్రివర్యులు మడింపల్లి రాంప్రసాద్ రెడ్డి తొలి ఫైల్‌పై సంతకం చేయడం నాకెంతో ఆనందంగా ఉంది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి, ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్‌కి, ప్రమాణ శాఖామంత్రిలు రాంప్రసాద్ రెడ్డికి, జిల్లా మంత్రివర్యులు బాల వీరాంజనేయ స్వామికి, మా బాబాయి గొట్టిపాటి రవికి, గౌరవ పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాస్ రెడ్డికి దర్శి అభివృద్ధిలో తొలి అడుగుగా డ్రైవింగ్ స్కూలుకు నిధులు కేటాయించడం పట్ల మా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. మన ప్రజా ప్రభుత్వంలో దర్శి సమస్యలను పరిష్కరించేందుకు ముందుండి పనిచేస్తానని మరొక్కసారి హామీ ఇస్తున్నాను. ఈ డ్రైవింగ్ స్కూల్ ద్వారా ప్రత్యక్షంగా దాదాపు 1000 మందికి దర్శి ప్రాంతంలో ఉపాధి లభిస్తుందని అదేవిధంగా పరోక్షంగా వందలాది మందికి ఈ డ్రైవింగ్ స్కూలు పూర్తయితే అవకాశాలు ఉంటాయన్నది అర్థమవుతుంది. ఇలా అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకు వెళ్లేందుకు ప్రభుత్వం ద్వారా నేను ప్రజలకు జవాబుదారీగా పనిచేస్తాను. అధికారులు కూడా ఎంతగానో సహకరిస్తున్నారు. అభివృద్ధిలో ఇది ఒక ఒక ఆరంభం మాత్రమే.. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం లోని టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## పల్నాడు అభివృద్ధికి చేయూతనివ్వాలి అరాచకశక్తుల్ని అణిచివేయాలి: జీవీ ఆంజనేయులు

### సీఎం చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిసిన జీవీ, పల్నాడు ఎమ్మెల్యేలు

**పల్నాడు, మహానాడు:**

పల్నాడు అభివృద్ధికి అన్నివిధాల తోడ్పాటును అందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబును... అక్కడ కొన్ని ప్రాంతాలను అయిదేళ్లు రావణకాష్టంగా మార్చిన అరాచక శక్తులను ఉక్కుపాదంతో అణిచివేయాలని రాష్ట్ర డీజీపీకి విజ్ఞప్తి చేశారు ఆ జిల్లా తెలుగుదేశం పార్టీ సీనియర్ శాసన సభ్యులు జీవీ ఆంజనేయులు. సోమవారం రాష్ట్రమంత్రి మండలి తొలి సమావేశం, పలు కీలక నిర్ణయాలకు ఆమోదం నేపథ్యంలో పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులంతా ముఖ్యమంత్రి చంద్రబాబును సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాట్లాడిన జీవీ ఆంజనేయులు.. అధికారంలోకి రాగానే చేసిన తొలి 5 సంతకాలకు మంత్రివర్గం ఆమోదంతో ముఖ్యమంత్రి ప్రజలందరికీ నిజమైన తీపి కబురు చెప్పారని ఆనందం వ్యక్తం చేశారు. మరీ ముఖ్యంగా పింఛన్లు రూ.4వేలు చేయడం, మూడు నెలల బకాయిలు కలిపి జులై 1వ తేదీన ఇంటికే రూ.7వేల పింఛను అందిస్తామన్న మాటను అదేస్ఫూర్తితో అమలు చేస్తోన్న ప్రభుత్వం, ముఖ్యమంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వాటి తోపాటు మిగిలిన నిర్ణయాలన్నింటికీ క్యాబినెట్ ఆమోదంతో హామీల అమలుకు మార్గం సుగమం అయిందని... ఇదేస్ఫూర్తితో అయిదేళ్లు ముందుకు సాగాలని ఆకాంక్షించారు.



ఈ సందర్భంగానే ముఖ్యమంత్రిని కలసి నప్పుడు పల్నాడు ప్రాంత అభివృద్ధికి చేయూతనివ్వాలని, కీలకమైన వాటర్ గ్రిడ్, వరికెపూడిశెల ప్రాజెక్టులు పూర్తి విషయాన్నీ విన్నవించినట్లు తెలిపారు. అనంతరం డీజీపీని కలిసింది పల్నాడు జిల్లా ఎమ్మెల్యేల బృందం.

అక్కడ నూతన డీజీపీగా బాధ్యతలు చేపట్టిన ద్వారకా తిరుమలరావుకు శుభాకాంక్షలు తెలిపామని, ఎన్నికల అనంతరం హింస, తదనంతరం పరిస్థితి వివరించి తగిన చర్యలు తీసుకోవాలని కోరినట్లు పేర్కొన్నారు ఎమ్మెల్యే జీవీ. మరీముఖ్యంగా మైనింగ్, ఇసుక అక్రమ రవాణ, మద్యం అక్రమాలతో ప్రజల జీవితాల్లో చిచ్చుపెట్టిన ఏ ఒక్కర్ని వదిలిపెట్టొద్దని కోరామన్నారు జీవీ ఆంజనేయులు.

12

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ | మంగళవారం 25, జూన్ 2024



# పవన్‌తో సినీ నిర్మాతల భేటీ

సోమవారం మధ్యాహ్నం విజయవాడలోని క్యాంపు కార్యాలయంలో తెలుగు సినీ నిర్మాతలు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో రాష్ట్ర పర్యాటక సినిమాటోగ్రఫి శాఖ మంత్రి కందుల దుర్గేష్, నిర్మాతలు సి.అశ్వనీదత్, ఎ.ఎం.రత్నం, డి.సురేష్ బాబు, ఎస్.రాధా కృష్ణ (చినబాబు), దిల్‌రాజు, భోగవల్లి ప్రసాద్, డి.వి.వి. దానయ్య, సుప్రియ, ఎన్.వి.ప్రసాద్, బన్నీ వాసు, నవీన్ ఎర్నేని, నాగవంశీ, టి.జి.విశ్వప్రసాద్, వంశీకృష్ణ, వై.రవి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రులను సినీ పరిశ్రమ తరపున అభినందించడానికి అపాయింట్మెంట్ అడిగినట్టు, తమ విజ్ఞాపనకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సానుకూలంగా స్పందించినట్టు ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో మాట్లాడతానని పవన్ కళ్యాణ్ హామీ ఇచ్చారన్నారు. తెలుగు చిత్ర పరిశ్రమలో ఉన్న సమస్యలపై పూర్తి స్థాయిలో చర్చించలేదనీ, త్వరలోనే మరోసారి కలిసి చిత్ర పరిశ్రమ సమస్యలు, రాష్ట్రంలో సినీ రంగ విస్తరణకు ఉన్న అవకాశాలపై చర్చిస్తామని తెలిపారు.

# జూలై 19న 'డార్లింగ్'

ఈ సంవత్సరం ప్రారంభంలో పాన్ ఇండియా సెన్సేషన్ 'హను-మాన్' అందించిన బ్లాక్‌బస్టర్ ప్రొడక్షన్ హౌస్ ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ ఇప్పుడు ప్రియదర్శి, నభా నటేష్ లీడ్ రోల్స్ లో "డార్లింగ్" టైటిల్ తో రోమ్-కామ్ ఎంటర్‌టైనర్‌తో వస్తోంది. నిరంజన్ రెడ్డి, శ్రీమతి చైతన్య నిర్మిస్తున్న ఈ చిత్రానికి అశ్విన్ రామ్ రైటర్, డైరెక్టర్. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్, ఫస్ట్ సింగిల్‌కి ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన వచ్చింది. ఇప్పుడు ఈ మూవీని థియేటర్లలో విడుదల చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. ఈ చిత్రాన్ని జూలై 19న ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేయనున్నట్టు అనౌన్స్ చేశారు. రోమ్-కామ్ ఎంటర్‌టైనర్‌గా రూపొందిన ఈ మూవీతో మరో బ్లాక్‌బస్టర్‌ని స్కోర్ చేయడంపై మేకర్స్ కాన్ఫిడెంట్ గా ఉన్నారు. ప్రస్తుత ట్రెండ్‌లో మోస్ట్ రిలేటేబుల్ కంటెంట్‌తో అన్ని వర్గాల ప్రేక్షకులను అలరించేందుకు ఈ చిత్రం రెడీగా వుంది.

బ్రహ్మానందం, విష్ణు, కృష్ణతేజ్, అనన్య నాగళ్ల కీలక పాత్రలు పోషిస్తున్న ఈ సినిమాలో పలువురు ప్రముఖ నటీనటులు నటిస్తున్నారు. ఈ చిత్రానికి టాప్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు. నరేష్ రామదురై డీవోపీ వ్యవహరిస్తుండగా, హేమంత్ డైలాగ్స్ అందిస్తున్నారు, లవ్ టుడే ఫేమ్ ప్రదీప్ ఇ రాఘవ్ చిత్రానికి ఎడిటర్. గాంధీ ప్రొడక్షన్ డిజైనర్.



# ఐపిఎస్‌గా విజయశాంతి పవర్ ఫుల్ ఫస్ట్ గ్లింప్స్



తన కెరీర్ లో పోషించిన అద్భుతమైన ఇంటెన్స్ క్యారెక్టర్స్ తో లేడీ సూపర్ స్టార్ గా పేరుపొందారు విజయశాంతి. చాలా కాలం తర్వాత ఆమె నందమూరి కళ్యాణ్ రామ్21 చిత్రానికి సైన్ చేశారు. ఇది చాలా అద్భుతమైన స్క్రిప్ట్. ఇందులో కర్తవ్యం తరహాలో నిజాయితీ గల పోలీస్ ఆఫీసర్‌గా కనిపించనున్నారు. విజయశాంతికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ, మేకర్స్ ఫస్ట్ లుక్ పోస్టర్ ద్వారా ఆమె పాత్రను వైజయంతి ఐపిఎస్‌గా పరిచయం చేసారు. ఆమె షేడ్స్‌తో ఖాకీ దుస్తుల్లో డాషింగ్ గా కనిపించారు. ఫస్ట్ లుక్ పోస్టర్ తోనే ఆ పాత్ర ఎంత పవర్ ఫుల్ గా ఉండబోతుందో అర్థమవుతోంది. మేకర్స్ క్యారెక్టర్ ని పరిచయం చేయడానికి ఒక గ్లింప్స్ కూడా రిలీజ్ చేశారు. "వైజయంతి ఐపీఎస్... తను పట్టుకుంటే పోలీస్ తుపాకికే ధైర్యం వస్తుంది... వేసుకుంటే యూనిఫాం కే పౌరుషం వస్తుంది... తానే ఒక యుద్ధం... నేనే తన సైన్యం..." అంటూ కళ్యాణ్ రామ్ వాయిస్ ఓవర్ తో క్యారెక్టర్ ని ప్రజెంట్ చేయడంతో అదిరిపోయింది. కళ్యాణ్ రామ్ కూడా వీడియోలో ఫెరోషియస్ గా కనిపించారు. టాప్ టెక్నిషియన్స్ ఈ సినిమాకి పని చేస్తున్నారు. రామ్ ప్రసాద్ డీవోపీ గా పని చేస్తుండగా, అజనీష్ లోక్‌నాథ్ మ్యూజిక్ అందిస్తున్నారు. శ్రీకాంత్ విస్సా స్క్రీన్ ప్లే అందిస్తున్న ఈ చిత్రానికి తమ్మిరాజు ఎడిటర్. సినిమాకు సంబంధించిన ఇతర వివరాలు మేకర్స్ త్వరలో తెలియజేయనున్నారు.




### 28 నుంచి నెట్ ఫ్లిక్స్‌లో

# "భజే వాయు వేగం"

ప్రతిష్ఠాత్మక నిర్మాణ సంస్థ యూవీ క్రియేషన్స్ సమర్పణలో యూవీ కాన్సెప్ట్స్ బ్యానర్ పై హీరో కార్తికేయ గుమ్మకొండ హీరోగా నటించిన "భజే వాయు వేగం" సినిమా గత నెల 31న థియేటర్స్ లో రిలీజై సూపర్ హిట్ అయ్యింది. ఇప్పుడు ఓటీటీ లవర్స్ ముందుకు వచ్చేందుకు ఈ సినిమా సిద్ధమవుతోంది. ఈ నెల 28వ తేదీ నుంచి నెట్ ఫ్లిక్స్ లో "భజే వాయు వేగం" సినిమా స్ట్రీమింగ్ కు రాబోతోంది. ఈ రోజు నెట్ ఫ్లిక్స్ అఫీషియల్ గా ఈ విషయాన్ని అనౌన్స్ చేసింది. ఈ సందర్భంగా హీరో కార్తికేయ సోషల్ మీడియా ద్వారా స్పందిస్తూ - థియేటర్స్ లో మా "భజే వాయు వేగం" సినిమాకు ప్రేక్షకులంతా తమ ప్రేమను అందించారు. అదే ప్రేమను మేము నెట్ ఫ్లిక్స్ ద్వారా మీ ఇంటికే వచ్చి తిరిగి ఇవ్వబోతున్నాం. అని ట్వీట్ చేశారు."భజే వాయు వేగం" సినిమాలో ఐశ్వర్య మీనన్ హీరోయిన్ గా నటించింది. హ్యాపీ డేస్ ఫేమ్ రాహుల్ టైసన్ కీలక పాత్రను పోషించారు.

### సతీష్ చేసిన ఆరోపణలు నిజమని నిరూపిస్తే

# ఇండస్ట్రీ వదిలేసి వెళ్ళిపోతా - జానీ మాస్టర్

నృత్య దర్శకుడిగా జానీ మాస్టర్ స్థాయి పాన్ ఇండియా లెవల్ సినిమాల వరకు వెళ్ళింది. తెలుగుతో పాటు తమిళ, హిందీ సినిమాల్లో పాటలకు ఆయన కొరియోగ్రఫీ చేస్తున్నారు. మరోవైపు తెలుగు ఫిల్మ్ అండ్ టీవీ డాన్సర్స్ అండ్ డాన్స్ డైరెక్టర్స్ అసోసియేషన్ (TFTDDA) అధ్యక్షుడిగా డ్యాన్సర్స్ అభివృద్ధికి పాటు



పడుతున్నారు. అయితే... ఇటీవల సతీష్ అనే డ్యాన్సర్ జానీ మాస్టర్ మీద పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో పాటు ఒక వీడియో విడుదల చేశారు. అందులో పలు ఆరోపణలు చేశారు. అవి నిజమని నిరూపిస్తే తాను ఇండస్ట్రీ వదిలేసి వెళ్లిపోతానని జానీ మాస్టర్ చెప్పారు.

ఈ వివాదం పూర్వాపరాలు వెల్లడించడానికి అసోసియేషన్ సభ్యులతో కలిసి ప్రెస్ మీట్ నిర్వహించారు.

తెలుగు ఫిల్మ్ అండ్ టీవీ డాన్సర్స్ అండ్ డాన్స్ డైరెక్టర్స్ అసోసియేషన్ (TFTDDA) అధ్యక్షుడు జానీ మాస్టర్ మాట్లాడుతూ... "ఇక్కడ నేను ఓ పార్టీకి, ఓ ప్రాంతానికి సంబంధించిన వ్యక్తిగా కాకుండా ఈ అసోసియేషన్ అధ్యక్షుడిగా మాట్లాడుతున్నాను. మా యూనియన్ కోసం ఒక ప్రాంతంలో ఐదు కోట్లతో ఒక ల్యాండ్ తీసుకున్నాం. అది సమస్యల్లో చిక్కుకున్నది. జానీ మాస్టర్ ఉంటే పెద్దలతో మాట్లాడి అది తీసుకు వస్తారని, హెల్త్ ఇన్సూరెన్స్ చేయిస్తారని నమ్మి నన్ను ఎన్నుకున్నారు. నేను అధ్యక్షుడు అయ్యి ఆరు నెలలు అవుతోంది. ఈ సమయంలో ఏపీ, తెలంగాణలో ఎన్నికల కోడ్ ఉంది. మధ్యలో రంజాన్ వచ్చింది. ఆ సమయంలో నేను పాటలు వినను. కొరియోగ్రఫీ కూడా చేయను. నెల రోజులు దీక్షలో ఉన్నాను. ఈ ఆరు నెలల్లో హెల్త్ ఇన్సూరెన్స్ గురించి రామ్ చరణ్, ఉపాసన గారితో మాట్లాడాను. యూనియన్ అభివృద్ధి కోసం చర్యలు చేపట్టాం. పలు పనులు చేశాం. ఇక, సతీష్ విషయానికి వస్తే... అయేషా గారు చెప్పినవన్నీ నిజాలు. రూల్స్ ప్రకారం కమిటీ, కొరియోగ్రాఫర్లతో మాట్లాడి అతడికి లక్ష రూపాయలు ఫైన్ విధించారు. మా అసోసియేషన్‌లో ఎవరికైనా ఇబ్బంది వస్తే నేను డబ్బులు ఇచ్చాను. ఒకరి పొట్ట కొట్టాలని అనుకోను. సతీష్ గనుక తప్పు అయ్యిందని లెటర్ రాస్తే మొదటి తప్పుగా క్షమించి వదిలేసే వాళ్ళం. ఫైన్ వేసేవాళ్ళం కాదు. నేను ఏంటో చూపిస్తానని కొందరిని బెదిరించారు. ఈ నాలుగు నెలల్లో కొన్ని పాటలు కూడా చేశారు. పైగా నా మీద ఆరోపణలు చేశారు. సతీష్ ఒక వీడియో విడుదల చేశారు.



### 'తిరగబడరసామీ' నుంచి

# రాధాభాయ్ సాంగ్

యంగ్ అండ్ ప్రామెసింగ్ హీరో రాజ్ తరుణ్ హీరోగా, సక్సెస్ ఫుల్ డైరెక్టర్ ఎ ఎస్ రవికుమార్ చౌదరి దర్శకత్వంలో రూపొందుతున్న హోల్సమ్ ఎంటర్‌టైనర్ 'తిరగబడరసామీ'. మాల్వి మల్హోత్రా కథానాయికగా నటిస్తోంది. సురక్ష్ ఎంటర్‌టైన్‌మెంట్ మీడియా బ్యానర్ పై మల్కాపురం శివకుమార్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. యూత్ ఆకట్టుకునే రోమాన్స్ తో పాటు ఫ్యామిలీని ఆకర్షించే సెంటిమెంట్, మాస్ ని అలరించే హై వోల్టేజ్ యాక్షన్, ఎమోషనల్ ఎలిమెంట్స్ తో ఈ చిత్రాన్ని రూపొందించారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ కి మంచి రెస్పాన్స్ వచ్చింది. సెన్సేషనల్ బ్యూటీ మన్నారా చోప్రా ఈ చిత్రంలో ఓ డిఫరెంట్ క్యారెక్టర్ తో పాటు ఒక స్పెషల్ సాంగ్ లో అలరించబోతుంది. తాజాగా మేకర్స్ మన్నారా పై చిత్రీకరించిన రాధాభాయ్ లిరికల్ సాంగ్ ని విడుదల చేశారు. భోలే షావలి ఈ పాటని క్యాచి మాస్ నెంబర్ గా కంపోజ్ చేశారు. భోలే షావలి లిరిక్స్ అందించిన ఈ పాటని శ్రావణ భార్గవి హైలీ ఎనర్జిటిక్ గా ఆలపించారు. ఈ పాటలో మన్నారా చోప్రా మాస్ డ్యాన్స్ మూమెంట్స్ విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ చిత్రంలో మకరంద్ దేశ్‌పాండే, జాన్ విజయ్, రఘు బాబు, అంకిత ఠాకూర్, పృధ్వి, ప్రగతి, రాజా రవీంద్ర, బిత్తిరి సత్తి ఇతర కీలక పాత్రలు పోషించారు. ఈ చిత్రానికి జవహర్ రెడ్డి కెమరామెన్ గా పని చేస్తున్నారు. బస్వా పైడిరెడ్డి ఎడిటర్, రవికుమార్ గుర్రం ఆర్ట్ డైరెక్టర్.

Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144